స్టాక్ మార్కెట్ లో మీరు చేసే తప్పులను
సరిదిద్ది లాభాలు పొందడం తెలిపే

# స్టాక్ మార్కెట్ లో లాభాలు పొందడం ఎలా?



Sriniwaas

స్టాక్ మార్కెట్‌లో పది సంవత్సరముల అనుభవము గల
అనలిస్టుచేత తెలుగులో మొదటి సారిగా స్టాక్ మార్కెట్
గురించి వివరంగా వ్రాయబడిన

**స్టాక్ మార్కెట్‌లో మీరు చేసే తప్పులను**

**సరిదిద్ది లాభాలు పొందడం తెలిపే**

# స్టాక్ మార్కెట్‌లో
# లాభాలు పొందడం ఎలా?


**By**

**Sriniwaas**

***(Stock Market Technical Analyst)***



ప్రచురణ :

**స్వాతి బుక్ హౌస్**

28-22-20, రహిమాన్ వీధి, అరండల్ పేట,

విజయవాడ - 520 002.

సెల్ : 98480 82432

Author
Sriniwaas

ksriniwaas@gmail.com

ముద్రణ :

ఫిబ్రవరి -2012

కవర్‌పేజి డిజైనర్:

వై. కిశోర్ బాబు

టైప్ సెట్టింగ్ :

**ముద్రికా గ్రాఫిక్స్**

ప్రచురణ హక్కులు :

**స్వాతి బుక్ హౌస్**

28-22-20, రహిమాన్ వీధి, అరండల్ పేట,

విజయవాడ - 520 002.

# ముందు మాట

స్టాక్ మార్కెట్ ఈ మాట వినగానే చాలామంది దానిని ఒక భూతంలాగా లేదంటే ఒక జూదశాలగా చూస్తారు తప్ప దానిని ఒక ఇన్వెస్ట్మెంట్ సాధనంగా అసలు చూడరు. ఎందుకంటే చాలా మంది దానిలో ప్రవేఃశించి రాత్రికి రాత్రి డబ్బులు సంపాదించాలి అనే అత్యాశ, అవగాహన లోపం మరియు సరియైన పరిజ్ఞానం లేకుండా ప్రవేశించి నష్టాల పాలు అవుతుంటారు. నిజం చెప్పాలంటే తగు పరిజ్ఞానం, మంచి ప్రణాళిక తో స్టాక్ మార్కెట్ లో ప్రవేశిస్తే దీనిలో పొందిన రాబడి ఇక మీరు ఏ ఇన్వెస్ట్మెంట్ సాధనంలో కూడ పొందలేరు. మార్కెట్ అనలిస్టు గా నా ప్రత్యక్ష అనుభవంలో నేను తెలుసుకున్నది ఏమనగా స్టాక్ మార్కెట్లో ప్రవేశిస్తూన్న వారిలో చాలా మంది కనీస అవగాహన లేకుండానే ప్రవేశిస్తున్నారు. దానితో వారు మార్కెట్లో డబ్బులు పోగొట్టుకొని అప్పుడు దానిని అది ఒక జూదశాల అని నిందిస్తూ అది మనకు అర్థం కాదు అనే ఒక అభిప్రాయానికి వచ్చేస్తారు. మీరు పది రూపాయలు ఖర్చు పెట్టి టమాటాలు కొనేటప్పుడు ఐదు నిమిషాలు దానిలో పుచ్చులు ఉన్నాయా లేవా అని చూడటానికి కేటాయించిన మీరు ఇన్వెస్ట్మెంట్ చేసి డబ్బులు సంపాదించాలి అంటే దానికి కూడా తగిన సమయం కేటాయించి కావలసిన విజ్ఞానం పొందాలి అనే విషయం గుర్తుంచుకోవాలి. మీరు స్టాక్ మార్కెట్లో డబ్బు సంపాదించాలి అంటే ముందుగా మీరు  లెర్నింగ్ స్టార్ట్ చేయాలి. లెర్నింగ్ చేస్తే ఏర్నింగ్ వస్తుంది. లెర్నింగ్ లేకుండా ఏర్నింగ్ ఉండదు.  ఏదో పొద్దున లేచాం కంప్యూటర్ ముందు కూర్చున్నాం ట్రేడింగ్ చేసాం అంటే తప్పకుండా నష్టపోవలసి ఉంటుంది.

“యద్భావం తద్భవతి” అని భగవద్గీత చెప్తుంది.  అనగా ఏది అనుకుంటే అదే జరుగుతుంది అని దాని సారాంశం. మన ఆలోచనలను బట్టే, చేసే పనులు, మన నిర్ణయాలు ఉంటాయి.  మార్కెట్పై మనకు ప్రతికూల ఆలోచనలు, నష్టాలు వస్తాయి అనే భయం ఉంటే ప్రతికూల ఫలితాలే వస్తాయి.  "Attitude is everything" అనగా సమస్త విజయాలకు దృక్పథం మూలకారణం అనగా మీ

ఆలోచనలలో మీరు మార్కెట్‌పై ఎల్లప్పుడు సానుకూల దృక్పథం కలిగి ఉండాలి. అంతే కాని ప్రతికూల దృక్పథం కలిగి ఉండకూడదు. కాబట్టి ముందుగా మార్కెట్‌పై మీకు ఉండే వ్యతిరేక భావనలను వీడండి. మార్కెట్‌పై మంచి అవగాహన పెంపొందించుకొని మంచి నిర్ణయం తీసుకోండి. ఈ నిర్ణయం తీసుకొనే శక్తి రాత్రికి రాత్రి అలవడదు. నిరంతర సాధనతోనే ఇది సాధ్యం. మంచి నిర్ణయం తీసుకోవాలి అంటే ముందు మీకు మార్కెట్‌పై సమగ్రమైన అవగాహన ఉండాలి. అవగాహన రావాలంటే సమాచారం తెలిసి ఉండాలి. సమాచారం తెలియడంతో, అభ్యాసం ద్వారా అవగాహన ఏర్పడుతుంది. ఆపై విషయ విశ్లేషణ చేసేందుకు ఆస్కారం ఏర్పాటు అవుతుంది. అప్పుడే మీరు మంచి నిర్ణయం తీసుకోగలరు. అయితే ఇది సాధన వల్ల మాత్రమే సాధ్యమవుతుంది. మీరు తీసుకొనే నిర్ణయాలను బట్టే మీకు లాభాలు సొంతం అవుతాయి. ఒక పసిపాపకు తల్లిపాలు ఎంత కీలకమో, జీవులు జీవించడానికి శ్వాసించే గాలి ఎంత అవసరమో, మనిషి బ్రతకడానికి శరీరంలో రక్తం ఎంత ముఖ్యమో, డబ్బు కూడా అంతే. అలాంటి డబ్బును సంపాదించాలి అంటే నిబద్ధత కావాలి.

స్టాక్ మార్కెట్‌లో ఎప్పుడు ఒకరిని గుడ్డిగా అనుకరించవద్దు. స్నేహితుడు కొన్నాడు అని ఇంకా ఎవరో ఏదో చెప్పారు అని స్టాక్‌లను కొనడం కాకుండా అందులోని సత్యాసత్యాలు తెలుసుకోవడం చేయాలి. మీరు జీవితంలో ఏదైనా వ్యాపారం చేసి మంచి లాభాలు అందుకోవాలి అనుకుంటే, ఆ వ్యాపారం గురించి ఎన్నో వివరాలు కష్టపడి సేకరిస్తారు. కాని స్టాక్ మార్కెట్ కూడా లాభాలు అందించే సాధనం ఐనప్పటికీ మీరు దాని గురించి కనీసం సమాచార సేకరణ కూడా చేయరు. అటువంటప్పుడు మీరు లాభాలు ఎలా అందుకోగలరు. స్టాక్ మార్కెట్‌ను కూడా వ్యాపారం లాగా భావించి ఇన్వెస్ట్ చేయాలి. మీరు స్టాక్ మార్కెట్‌లో నష్టపోయిన వ్యక్తులను ఎవరినైనా గమనించండి. ఒక స్టాక్‌ను ట్రేడింగ్ కొరకు కాని, ఇన్వెస్ట్‌మెంట్ కొరకు కాని కొంటున్నప్పుడు ఆ స్టాక్‌ను కొనడానికి గల

సరియైన కారణం వివరించగలరో చూడండి. చాలా మంది వివరించలేరు. అలాంటప్పుడు నష్టాలు రాకుండా లాభాలు వస్తాయా?

ఇక రిస్కు అంటారా! రోడ్డు మీద నడవటం రిస్కుతో కూడుకున్నదే. అంతరిక్షంలోకి వెళ్లటమూ రిస్కే. రిస్క్ ఎందుకని కూర్చుంటే సైన్స్ ఇంతగా ఎదిగేది కాదు. మానవ జీవితాలు ఇంత సుఖంగా గడిచేవి కావు. ఆర్థికంగా, సామాజికంగా, వ్యక్తిగతంగా ఎలా ఎదగాలన్నా అందులో రిస్కు ఉంటుంది. అవకాశాలు అంది వచ్చేది రిస్క్ తీసుకొనేవారికే కాని, ఇక్కడ మీరు గమనించవలసిన విషయం రిస్కు తీసుకొనే ముందు మీరు పూర్తిగా మార్కెట్ గురించి అధ్యయనం చేయండి. తగినంత నిద్రపోవాలి అనుకుంటే అర్థరాత్రి టెలివిజన్ వదలాల్సిందే. పరీక్షల్లో మార్కులు కావాలి అంటే పరీక్షలకు కొద్ది రోజుల ముందు నుండే సినిమాలు, షికార్లు, తగ్గించాల్సిందే. అదే విధంగా షేర్ మార్కెట్‌లో లాభాలు పొందాలి అంటే మీరు కష్టపడి మార్కెట్ గురించి తెలుసుకోవలసినదే.

మీరు మార్కెట్‌పై పూర్తి అవగాహన కలిగే వరకు కొన్నాళ్ళు పేపర్ ట్రేడింగ్ చేయండి. అనగా మీరు ఏదైనా స్టాక్ కొనాలి అనుకున్నప్పుడు ఆ స్టాక్ ఎందుకు కొనాలి అనుకుంటున్నారు. దాని టార్గెట్ ప్రైస్‌ని ఎంత కాలంలో చేరుకోగలదు. టార్గెట్‌ను చేరుకున్నది లేనిది మొదలగు వివరాలతో కొంతకాలం పాటు అభ్యాసం చేయండి. మీపై మీకు నమ్మకం ఏర్పాటైన తర్వాత అప్పుడు మీరు మార్కెట్‌లోకి దిగండి. ఈ రకంగా అభ్యాసం చేసే సమయంలో టెక్నికల్ అనాలసిస్ సహాయం తీసుకోండి. మీపై మీకు విశ్వాసం కలిగినప్పుడు మాత్రమే మీకు ఏ రంగంలోనైనా విజయం సాధించగలరు.

ఈ పుస్తకం మీకు షేరు మార్కెట్ లో బేసిక్ నుండి మొదలు పెట్టి షేరు మార్కెట్ మీద పూర్తి అవగాహనను కలుగచేస్తుంది. షేరు మార్కెట్‌లో మీరు ప్రవేశించినది మొదలు మీకు కలిగే అనేక సందేహాలకు సమాధానం చెప్పుతుంది.

షేరు మార్కెట్లు మీరు షేర్లు ఎలా కొనాలి. ఎప్పుడు కొనాలి, ఎప్పుడు అమ్మాలి, IPO గురించి, లాంగ్ టర్మ్ ఇన్వెస్ట్‌మెంట్ చేసేటప్పుడు చూడవలసిన ఫండమెండల్ విషయాలు, డే ట్రేడింగ్ నందు జరిగే పొరపాటులను ఏ విధంగా నివారించవచ్చో తెలుపుతుంది. సిప్ ఇన్వెస్ట్‌మెంట్, మ్యూచవల్ ఫండ్ ఇన్వెస్ట్‌మెంట్ గురించి తెలుపుతుంది. స్టాక్ మార్కెట్‌లో సాధారణంగా చేసే పొరపాట్లు వాటి వలన సంభవించే నష్టాల నుండి ఏ విధంగా బయటపడాలో వివరంగా తెలుపుతుంది. ఈ పుస్తకం లో మీ సౌలభ్యం కొరకు కొంత వరకు సాధారణంగా ట్రేడర్స్ ఉపయోగించే ఇంగ్లీషు పదాలను వాడటం జరిగినది. ఈ పుస్తకం కథల పుస్తకం లేదా నవలా పుస్తకం కాదు ఒక్కసారి చదివి ప్రక్కన పడవేయడానికి ఈ పుస్తకం లో నేర్చుకొనే విషయాలు నిరంతరం మననం చేసుకొంటూ స్టాక్ మార్కెట్‌లో మంచి లాభాలు ఏవిధంగా అందుకోవాలో తెలియచేస్తుంది.

మీకు స్టాక్ మార్కెట్ టెక్నికల్ అనాలసిస్ గురించి కాని, షేర్స్ గురించి కాని ఎలాంటి సందేహాలు ఉన్నా మెయిల్ ద్వారా తప్పక నన్ను సంప్రదించగలరు. ఈ పుస్తకం వ్రాయడానికి ప్రోత్సహించిన సోదరుడు శ్రీ బుచన్నకు పరోక్ష ప్రోత్సాహం అందించిన శ్రీ గంపా నాగేశ్వర్ రావు గారికి సంపూర్ణ సహకారం అందించిన నా శ్రీమతికి, నా కుమారుడికి మరియు స్వాతి బుక్ హౌస్ గారికి ప్రత్యేక ధన్యవాదములు నేను చేసిన ఈ ప్రయత్నం ఎంత వరకు విజయవంతమైనదే మీరే తెలుపగలరు. Sriniwaas.

# విషయ సూచిక :


1. పెట్టుబడి (ఇన్వెస్టింగ్) అనగానేమి? ................................ 11
2. స్టాక్ మార్కెట్‌లోనే ఎందుకు ఇన్వెస్ట్ చేయాలి? .................... 13
3. షేర్ మార్కెట్ లో ప్రవేశిస్తున్నారా? .................................. 15
4. సమయం కేటాయించగలరా ? ............................................ 15
5. మూలధనం (కాపిటల్) అనగా నేమి ? ................................. 16
6. స్టాక్ లేదా షేర్ అనగా నేమి ? ......................................... 17
7. షేర్స్ ఏ విధంగా కొనాలి? .................................................. 18
8. కంపెనీ ఐ.పి.ఓ. లను ఎందుకు జారీ చేస్తుంది ?................ 20
9. ఇష్యూల రకాలు ............................................................. 21
10. IPOకి అప్లై చేసే ముందు తెలుసుకోవలసిన విషయాలు .......... 22
11. స్టాక్ మార్కెట్ లో ఏవిధంగా ప్రవేశించాలి? ........................ 23
12. డిపాజిటరీ, డిపాజిటరీ పార్టిసిపెంట్స్ అంటే ఏమిటి ?............. 24
13. డీమ్యాట్ ఖాతా తెరవడం ఎలా ? ...................................... 25
14. మీ కాగితపు సర్టిఫికేట్లు డిమెటీరియలైజేషన్ ఎలా చేయాలి ? ..... 28
15. డీమ్యాట్ ఖాతా జాగ్రత్తలు ............................................... 29
16. స్టాక్ ఎక్స్ఛేంజ్ అనగా నేమి ? ......................................... 30
17. ఇండెక్స్ అనగా నేమి ? .................................................... 32
18. స్టాక్ మార్కెట్ ఏ విధంగా పనిచేస్తుంది. ................................ 33
19. స్టాక్ మార్కెట్ లో ముఖ్యమైన పదాలు ................................. 33
20. షేర్ ట్రేడింగ్ నందు రకాలు................................................ 35
21. ట్రేడింగ్ మరియు ఇన్వెస్ట్‌మెంట్ రకాలు ................................ 37

22. బ్రోకర్ లేదా సబ్ బ్రోకర్‌ను ఎంపిక చేసుకోవడం.................. 38
23. సెటిల్‌మెంట్ ......................................................... 41
24. ట్రేడింగ్  ఏ పద్ధతిలో చేయాలి? ........................................ 43
25. ఆన్‌లైన్ ట్రేడింగ్ యొక్క లాభాలు? .................................... 44
26. బ్రోకరేజ్ మరియు టాక్సులు లెక్కించే విధానం తెలుసుకోండి. ..... 46
27. మార్జిన్ ట్రేడింగ్ ..................................................... 49
28. బ్రేకింగ్ న్యూస్ నందు ఎలా ట్రేడ్ చేయాలి .......................... 50
29. బోనస్ మరియు స్టాక్ విభజన ......................................... 51
30. రైట్ ఇష్యూ........................................................... 52
31. బై బ్యాకు మరియు డీలిస్టింగ్.......................................... 53
32. బ్లాక్ డీల్ మరియు బల్క్ డీల్......................................... 54
33. ఫేస్ వేల్యూ మరియు మార్కెట్ వాల్యూకి గల తేడా................ 54
34. మార్కెట్లో సర్క్యూట్ అంటే ఏమిటి ? ............................... 55
35. బడ్జెట్ అంటే ఏంటి ? ................................................. 56
36. ద్రవ్యోల్బణం అంటే ఏమిటి ? ........................................ 57
37. స్టాక్ విభజన (Stock split) ........................................... 59
38. స్టాక్ విభజన మరియు బోనస్ మధ్య తేడా .......................... 60
39. రికార్డ్ తేది మరియు  ఎక్స్ తేది ల మధ్య తేడా ఏమిటి ? ......... 61
40. స్టాక్ మార్కెట్ ట్రేడింగ్ లో సెవెన్ మిస్టేక్స్ .......................... 62
41. ట్రేడింగ్ నియమాలు ................................................... 64
42. స్టాక్ మార్కెట్‌లో తప్పనిసరిగా గుర్తుంచుకోదగిన విషయాలు ...... 65
43. స్టాక్ మార్కెట్‌లో చేయకూడని పనులు ............................... 68

44. షేర్లు పెరుగుటకు, పతనం కావడానికి గల కారణాలు ............ 69
45. డే ట్రేడింగ్ కొరకు స్టాక్ ఎంపిక విధానం ......................... 76
46. డే ట్రేడింగ్ కొరకు గోల్డెన్ నియమాలు ............................ 78
47. రిటైల్ ఇన్వెస్టర్లు షేర్ మార్కెట్‌లో ఎందుకు ఎక్కువగా నష్టపోతుంటారు?80
48. డెలివరీ ఇన్వెస్ట్ మెంట్ చిట్కాలు ..................................... 82
49. ఫండమెంటల్ అనాలసిస్ మరియు రేషియో అనాలసిస్ ........... 87
50. షేర్లు అమ్మడం లో మెళుకువలు ....................................... 95
51. షేరు మార్కెట్ గురించి అపోహలు .................................. 97
52. మన దగ్గర ఉన్న షేర్లు బాగా పడిపోయినచో వాటిని ఎప్పుడు ఆవరేజ్ చేయాలి? .......................................................... 98
53. వాటాదారుల హక్కులు ............................................. 100
54. వారెన్ బఫెట్, జాన్ టెంపుల్టన్ చెప్పిన ఇన్వెస్టర్ గుర్తుంచుకోదగిన విషయాలు ..... 101
55. ప్రపంచంలో స్టాక్ ట్రేడింగ్ ఎందుకు అత్యుత్తమ బిజినెస్ ?...... 104
56. ఫండమెంటల్ అనాలసిస్ లేక టెక్నికల్ అనాలసిస్............... 105
57. స్టాక్ మార్కెట్‌లో సంభవించే భూకంపాలు ........................ 106
58. సమర్థవంతమైన ట్రేడింగ్ కొరకు అమూల్యమైన సూత్రాలు....... 108
59. ఏనుగు నుండి నేర్చుకోవలసిన ట్రేడింగ్ పాఠాలు ................ 109
60. ఇన్వెస్టర్లు చేసి పొరపాటు చార్ట్ రూపంలో ....................... 112
61. సిస్టమేటిక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్ (SIP)............................. 113
62. ఫ్యూచర్ అండ్ ఆప్షన్స్ ............................................. 118
63. కరెన్సీ డెరివేటివ్స్ ట్రేడింగ్ గురించి తెలుసుకుందాం............. 121
64. మ్యూచవల్ ఫండ్ అంటే ఏమిటి? ................................ 122

65. మ్యూచవల్ ఫండ్ పథకం లో రకాలు............................ 124

66. మ్యూచవల్ ఫండ్‌లలో పెట్టుబడి ఎందుకు పెట్టాలి? ............. 130

67. NAV (నెట్ అసెట్ వాల్యూ )..................................... 134

68. టెక్నికల్ అనాలసిస్. ................................................ 135

69. ట్రైలింగ్ స్టాప్ లాస్ ఏవిధంగా ఉపయోగించాలి?................. 136

70. స్టాక్ మార్కెట్ స్టేజెస్. ................................................ 143

71. ముఖ్యమైన వెబ్ సైట్లు. ............................................ 146

# 1. పెట్టుబడి (ఇన్వెస్టింగ్ ) అనగానేమి ?

రేపటి జీవనం ఎలాంటి ఒడిదొడుకులు లేకుండా సాగాలంటే భవిష్యత్తు లో వచ్చే ఆదాయం కోసం మనం సంపాదించిన సంపదలో మన ఖర్చులు పోగా మిగిలిన సంపదను పెట్టుబడిగా పెట్టి మరింత సంపదను పొందడమే పెట్టుబడి. ఈ పెట్టుబడి అనునది మనం స్థిరాస్తి, బ్యాంకు డిపాజిట్లు, వడ్డీ ఆదాయం, అద్దె ఆదాయం, షేర్స్, మ్యూచువల్ ఫండ్స్, బాండ్స్, సేవింగ్ సర్టిఫికేట్లు, వివిధ పోస్ట్ ఆఫీసు పథకాలు, బంగారం మొదలగు వాటిలో పెడతాం. మన పెట్టుబడి ఒక్క ముఖ్య ఉద్దేశం సంపద సృష్టించడం దానితో పిల్లల కళాశాల ఫీజులు, పెళ్ళిళ్లు, సెలవులో సరదగా గడపడం, మంచి జీవన ప్రమాణానికి రిటైర్మెంట్ తర్వాత జీవితం సాఫీగా జరుగుటకు మీ అనంతరం ఈ సంపద మీ తరాల వారికి చేర్చటం.

ఈ పెట్టుబడి వల్ల వచ్చే రాబడి పెరుగుతున్న ద్రవ్యోల్బనం కంటే అధికంగా ఉండాలి. ఎప్పుడైనా సరే సంపదను కాపాడటం మరియు దానిని అభివృద్ధి చేయడం అనేది ఒక్క కళ.

స్టాక్ మార్కెట్ లో పెట్టుబడి వల్ల మీరు మిగితా వాటిలో పొందిన రాబడి కంటే అధిక రాబడి పొందగలరు కాని దీనికి మీకు స్టాక్ మార్కెట్‌పై పరిపూర్ణ జ్ఞానం. దీర్ఘాకాలిక పెట్టుబడి వ్యూహం సరియైన స్టాక్‌ను ఎన్నుకోవడం మొదలగు వాటి మీద ఆధారపడి ఉంటుంది. మీరు పెట్టుబడి అనునది మీ సంపాదన మొదలైన తొలినాళ్ల నుండే క్రమ పద్ధతిలో దీర్ఘకాలిక వ్యూహంతో మొదలు పెట్టాలి మీరు తొలినాళ్ళ నుండే మొదలు పెడితే అనుకోకుండా జరిగే ఎలాంటి రిస్కులను ఐనా తట్టుకోగలరు. అంతే కాకుండా ఒక వేళ మీరు మీ రిటైర్మెంట్ నాటికి యాభై లక్షలు సంపాధించడం మీ లక్ష్యం ఐతే మీరు మీ సంపాదన తొలినాళ్ళ నుండి పెట్టుబడి మొదలుపెడితే మీ లక్ష్యం చేరుకోవటం చాలా సులభం అవుతుంది. మార్కెట్లో పెట్టుబడులు అంటే రిస్క్ అంటారు. స్థిరాస్తి, బంగారం,

చివరకు మనకు అన్నం పెట్టె రైతన్న చేసే వ్యవసాయం లో కూడా ఎంతో రిస్కు ఉంది. పండించే పంట చేతికి వచ్చే వరకు అనుక్షణం రిస్కు, వానలు లోకపోవడం, అధిక వానలు, విద్యుత్తు సమస్య , పురుగులు పట్టడం, మద్ధతు ధర మొదలగు రూపాలలో రిస్కు ఉంటుంది. ఇదే విధంగా మీరు  ఏ రంగం తీసుకున్న రిస్కు అనేది తప్పకుండా ఉంటుంది.

స్టాక్ మార్కెట్ లో పెట్టుబడులంటే ఏమిటి? అని సాధారణ పౌరుడిని ప్రశ్నిస్తే జూదం, లాటరీ, పేకాట  గుర్రపు పందెం లాంటి సమాధానాలు రావచ్చు కాని నిజానికి అది అపోహ మాత్రమే.  లాటరీ,  గుర్రపు పందేలు గెలవడానికి అదృష్టం కావలి.  కాని, స్టాక్ మార్కెట్లో డబ్బు సంపాదించడానికి అవగాహన, మార్కెట్ రిస్కులను ముందే పసిగట్టగల కాసింత జ్ఞానం కావాలి.  స్టాక్ మార్కెట్ అనేది మంచి పెట్టుబడి సాధనం. చక్కటి ప్రణాళిక ద్వారా, క్రమ పద్ధతిలో సమర్థవంతంగా పెట్టుబడి పెడితే చట్టబద్ధంగా స్టాక్ మార్కెట్‌లో సంపాదించిన సంపదను ఇంకా దేనిలోను సంపాదించలేము.  స్టాక్ మార్కెట్ అంటే జూదం అన్న భావన విడనాడి పెట్టుబడులకు ఉపయోగమైన వేదికగా భావించాలి.

## 2. స్టాక్ మార్కెట్‌లోనే ఎందుకు ఇన్వెస్ట్ చేయాలి?

దీర్ఘకాలాన్ని దృష్టిలో ఉంచుకొని పెట్టె పెట్టుబడుల్లో వచ్చే లాభాలను చూస్తే స్టాక్ మార్కెట్ ముందు స్థలాలు, బంగారం ఏవైనా దాని తర్వాతనే ఈ క్రింది ఉదాహరణను చూడండి. దీనిని చాలామంది ఇదివరకే చదవి ఉంటారు. ఎందుకంటే ఇది ఒక్కసారి ప్రముఖ తెలుగు దిన పత్రికలో కూడా ప్రచురితమైనది. 1980 లో మీరు విప్రో కంపెనీ 100 రూపాయలు ముఖ విలువగల 100 షేర్లను కొనడానికి మీరు 10, 000 రూపాయలను పెట్టుబడిగా పెట్టి ఉంటే ఇప్పటి వరకు వాటి విలువ సుమారుగా ఎంత ఉంటుందో తెలుసా సుమారు 432 కోట్లు పైననే.

1981 లో ఆ కంపెనీ 1:1 నిష్పత్తిలో బోనస్ ప్రకటించింది దానితో అప్పుడు మీ దగ్గర ఉన్న షేర్లు 200.

1985లో ఆ కంపెనీ 1:1 నిష్పత్తిలో బోనస్ ప్రకటించింది మీ షేర్లు 400 అయ్యాయి.

1987 లో ఆ కంపెనీ షేర్ల ముఖ విలువను 10 రూపాయలుగా విభజన దానితో పాటు 1:1 నిష్పత్తిలో బోనస్ ప్రకటించింది మీ దగ్గర షేర్లు 8000 అయ్యాయి.

1990లో ఆ కంపెనీ 1:1 నిష్పత్తిలో బోనస్ ప్రకటించింది మీ షేర్లు 16000 అయ్యాయి.

1993లో ఆ కంపెనీ 1:1 నిష్పత్తిలో బోనస్ ప్రకటించింది మీ షేర్లు 32000 అయ్యాయి.

1995 లో ఆ కంపెనీ 1:1 నిష్పత్తిలో బోనస్ ప్రకటించింది మీ షేర్లు 64000 అయ్యాయి.

1998 లో ఆ కంపెనీ 2:1 నిష్పత్తిలో బోనస్ ప్రకటించింది మీ షేర్లు 192000 అయ్యాయి.

1999 లో ఆ కంపెనీ షేర్ల ముఖ విలువను 2 రూపాయలుగా విభజన మీ షేర్లు 9,60,000 అయ్యాయి.

---

రక్తాన్ని చూడకపోతే ఏ విధంగా వైద్యుడు కాలేడో అదే విధంగా తాత్కాలిక నష్టాన్ని భరించలేకపోతే ట్రేడర్ కాలేడు

2004 లో ఆ కంపెనీ 2:1 నిష్పత్తిలో బోనస్ ప్రకటించింది షేర్లు 28,80,000 అయ్యాయి.

2005 లో ఆ కంపెనీ 1:1 నిష్పత్తిలో బోనస్ ప్రకటించింది మీ షేర్లు 57,60,000 అయ్యాయి.

2010 లో ఆ కంపెనీ 2:3 నిష్పత్తిలో బోనస్ ప్రకటించింది అప్పుడు మీ షేర్లు 96,00,000 అయ్యాయి.

జూన్ 2011 నాటికి మీ వద్ద 96,00,000 ఆ కంపెనీ షేర్లు ఉన్నాయి ఇపుడు ఆ షేర్ల విలువ లెక్కగట్టి చెప్పండి సుమారు 432 కోట్లు పైననే కావున స్టాక్ మార్కెట్ దీర్ఘకాల పెట్టుబడికి ఎంతో అనుకూలమైనది.

**"First learn and then earn"**

Share మార్కెట్ ట్రేడింగ్ మరియు ఇన్వెస్టింగ్ అనునది చేయడానికి సరైన విజ్ఞానం అవసరం. కావున ముందు తగినంత పరిజ్ఞానం పొందిన తర్వాత మార్కెట్‌లో మీరు సంపాదించడం మొదలు పెట్టండి. ముందుగా మీరు స్టాక్ మార్కెట్ గురించి లెర్నింగ్ చేయండి. ఈ లెర్నింగ్ ద్వారా మీరు స్టాక్ మార్కెట్‌లో ఏర్నింగ్ చేయవచ్చు. మీరు తప్పకుండా ఒక్క విషయం గుర్తుంచుకోండి. ఏ రంగం లో ఐనా “లెర్నింగ్ లేకుండా ఏర్నింగ్ సాధ్యం కాదు” కాబట్టి మీరు లెర్నింగ్ ప్రారంభించండి.



## 3. షేర్ మార్కెట్‌లోకి ప్రవేశిస్తున్నారా ?

ఒక్క క్రికెట్ ఆటగాడు అంతర్జాతీయ క్రికెట్ లో ప్రవేశించినప్పుడు అతడి ప్రదర్శన మీద అతడి భవిష్యత్తు ఎలా ఆధారపడి ఉంటుందో షేరు మార్కెట్‌లోకి ప్రవేశించే చిన్న ఇన్వెస్టర్ కు కూడా ఇదే వర్తిస్తుంది. మొదటి సారి కొన్న షేరు మంచి లాభాలు ఇవ్వకపోయినా కనీసం నష్టాల బారిన పడవేయకుండా ఉంటే చిన్న ఇన్వెస్టర్ మరోసారి మార్కెట్‌లోకి అడుగు పెడతాడు. ఫలితం దీనికి భిన్నంగా ఉంటే షేరు మార్కెట్ అంటే భయపడతాడు. మార్కెట్ అంటేనే జూదశాల అంటూ శాపనార్థాలు పెట్టె వారి జాబితాలోకి చేరి పోతాడు. మార్కెట్ రేసులో విజేతగా నిలవడమా, పరాజయం పాలవటమా అన్నది చాలా సందర్భాలలో అది మీ చేతులలోనే ఉంటుంది.

## 4. సమయం కేటాయించగలరా !

షేర్లకు, ఇతర పెట్టుబడి సాధనాలకు ఎంతో భేదం ఉంది. షేర్లు కొనేసి కొన్నాళ్ళు వాటి గురించి మరచిపోదాం అంటే కుదరదు. మీరు కొన్న షేరు ధరలను, వాటిని ప్రభావితం చేసే పరిణామాలను ప్రతిరోజు గమనిస్తూ ఉండాలి. అందుకే మొట్టమొదటి సారి షేర్ల కొనుగోలుకు దిగేముందు తన పెట్టుబడులను నిరంతరం పర్యవేక్షించడం కొరకు ఎంత సమయం కేటాయింగలమన్న విషయాన్ని తేల్చుకోవాలి. కనీసం వారానికి ఒక్కసారి ఐన ధరలను గమనించకపోతే లాభాల అవకాశాలు చేజారిపోతాయి.

షేరు మార్కెట్, ఆర్థిక పరిస్థితులకు చాలా దగ్గర సంబంధం ఉంది. ఆర్థిక రంగంలో జాతీయంగా అంతర్జాతీయముగా జరిగే అనేక పరిణామాలు మార్కెట్‌ను ప్రభావితం చేస్తాయి స్టాక్ మార్కెట్‌లో నిలదొక్కుకోవాలంటే ఈ అంశాలపై అవగాహన కలిగి ఉండడం తప్పనిసరి కనీసం షేర్ల ధరలను ప్రభావితం చేసి అంశాలపై అవగాహన పెంచకోవాలి ఆ విషయాలలో మీ గురించి మీరు సంతృప్తి చెందితే షేర్లలో పెట్టుబడి పెట్టడానికి ప్రయత్నించవచ్చు.

మీరు తప్పకుండా సమాచార సేకరణ తప్పనిసరిగా చేయాలి ఫలానా పేరు కొంటే లాభాల పంటే నంటూ ఊరించే టిప్స్ కూ లోటూ లేదు. వీటిని చూసిన ఇన్వెస్టర్ కు మార్కెట్ అంటే లాభాల గనిలా అనిపిస్తుంది లాభాలకు దారి చూపేది మీ అవగాహనా మాత్రమేనని తెలుసుకోవాలి.

## 5. మూలధనం (కాపిటల్) అనగా నేమి :

మీరు స్వంతంగా ఐస్ క్రీం వ్యాపారం ప్రారంభించాలి అంటే దానికి మూలధనం (కాపిటల్) కావాలి. మీరు ఆ మూలధనాన్ని వ్యాపారం ప్రారంభించడానికి కావలసిన బిల్డింగ్, యంత్ర పరికరాలు, ముడిసరుకు కొరకు వినియోగించి వ్యాపారం ప్రారంభిస్తారు ఒక వేళ మీ దగ్గర సరిపడా మూలధనం లేనప్పుడు దానిని సమకూర్చుకోవడానికి మీకు రెండు మార్గాలు కలవు.

మొదటిది మీరు బ్యాంకు ల నుండి లేదా ఇతర మార్గాల ద్వారా అప్పు తీసుకోవాలి. ఐతే మీరు ఈ విధంగా అప్పు తీసుకోవడంతో మీరు ప్రతి నెల వడ్డీ చెల్లించడంతో పాటు తీసుకున్న అప్పు కూడా చెల్లించాలి. ఇక రెండవది తన సంస్థలో భాగస్వామ్యం ఇవ్వడం ద్వారా ఆసక్తి కలిగిన ప్రజల నుండి కావలసిన ధనాన్ని సేకరించడం వలన కంపనీ ప్రారంభించడానికి కావలసిన మూలధనాన్ని సమకూర్చుకోవడం. ఈవిధంగా సేకరించిన ధనంతో మీరు మీ వ్యాపారాన్ని ప్రారంభిస్తారు.

**ఈవిధంగా వాటా ( షేర్ ) ఇవ్వడం వలన కలిగే లాభాలు.**

ఈవిధంగా వాటా ఇవ్వడం వలన కంపెనీ తనకు కావలసిన మూలధనం కంటె అధిక ధనాన్ని.

సమకూర్చుకోవడం అప్పుల వాళ్ళకు లేదా బ్యాంకులకు చెల్లించే విధంగా.

ప్రతి నెల చెల్లించాల్సిన వడ్డీ భారం దీనివలన ఉండదు.

సేకరించిన అసలు కూడా చెల్లించాల్సిన అవసరం లేదు.

**వాటా ఇవ్వడం వలన కలిగే నష్టాలు**

ప్రధాన యాజమాన్యంతో పాటు వాటాదారులు కూడా యాజమాన్య హక్కును కలిగి ఉంటారు.

వాటాదారులు సంస్థ కార్యకలాపాలను ప్రభావితం చేసి హక్కును కలిగి ఉంటారు.

# 6. స్టాక్ లేదా షేర్ అనగా నేమి ?

సాధారణమైన బాషలో చెప్పాలి అంటే ఒక కంపెనీ యొక్క యాజమాన్యం ను చిన్న చిన్న విభాగాలుగా విభజించగా వచ్చే వాటాలను స్టాక్ లేదా షేర్ అంటారు. ఈ స్టాక్‌ని ఈక్విటీ, బాండ్స్ ఫైనాన్సియల్ సెక్యూరిటీ అని వివిధ రకాలుగా పిలుస్తారు. గరిష్ట వాటాలను తీసుకొన్న వ్యక్తి గరిష్ట యాజమాన్య హక్కులను కలిగి ఉంటాడు. అతను కంపెనీ చైర్మన్ లేదా డైరెక్టర్ కావచ్చు మీరు షేర్ లేదా స్టాక్ కొనడం వల్ల ఆ కంపెనీ లో మీరు కూడా భాగస్వాములు అవుతారు. ఉదాహరణకు కంపెనీ సేకరించదలచిన 2,00,00,000 రూపాయలను 10 విలువగలిగిన 20,00,000 ల యూనిట్లు గా విభజిస్తే, ప్రతి యూనిట్ లేదా షేర్ 10 రూపాయల విలువ కలిగి ఉంటుంది. ఈ యూనిట్లు లేదా షేర్ ని కంపెనీ నియమ నిబంధనల ప్రకారం వారు నిర్ణయంచిన ధర ప్రకారం కొనవలసి ఉంటుంది. మీరు కంపెనీలో పెట్టిన మూలధనాన్ని అనుసరించి మీ యొక్క యాజమాన్యం వాటా శాతం నిర్ణయిస్తారు. వాటాదారులకు కంపెనీ లాభాల్లో వాటా చెల్లించబడుతుంది. కంపెనీ తీసుకునే నిర్ణయాలలో వాటాదారులకు ఓటు వేసే హక్కు ఉంటుంది. కంపెనీ తన లాభాలను వాటాదారులకు వారి వాటా ప్రకారం పంపిణీ చేస్తుంది. ఈ పంపిణీ ని డివిడెండ్ (లాభ వాటా) అంటారు ఈ డివిడెండ్లను ఆ కంపెనీ యొక్క లాభాలా ఆధారంగా చెల్లిస్తారు. కంపనీ తన లాభాలను మొత్తం వాటాదారులకు ఇవ్వదు. కొంత మొత్తాన్ని భవిష్యత్తు అవసరాల కోసం రిజర్వ్‌గా ఉంచుతుంది. కొంత కాలానికి ఈ రిజర్వుల మొత్తం అధిక ఐనచో ఈ రిజర్వులను కంపనీ తన వాటాదారులకు బోనస్ రూపంలో పంచుతుంది.

**వాటాదారుల ప్రయోజనాలు**

మీరు కంపనీ లో వాటా దారులు కావడం వలన కంపెనీ లాభాలలో వాటా కలిగి ఉంటారు. కంపనీ ఆర్థిక విజయాలను సాధిస్తుంటే మీ యొక్క స్టాక్ విలువ పెరిగి మీకు లాభాన్ని అందిస్తుంది మీరు

10 విలువ కలిగిన ఒక కంపనీ యొక్క 100 వాటాలను కొనుగోలు చేయడానికి 1,000 పెట్టుబడి పెడితే కంపనీ వృద్ధి వలన ఆ స్టాక్ 13 కు పెరగడం తో 300 లాభం పొందారు. అనగా మీ లాభం 30 % అంతే కాకుండా మీరు డివిడెండ్, బోనస్, రైట్ ఇష్యూ, ప్రిపరేన్సియల్ షేర్లు మొదలగు రూపాలలో కూడా ప్రతి ఫలం ఉంటుంది.

## 7. షేర్స్ ఏ విధంగా కొనాలి ?

షేర్స్‌ని మనం రెండు మార్గాల్లో కొనవచ్చు. మొదటి మార్గం ప్రైమరీ మార్కెట్, రెండవది సెకండరి మార్కెట్, ప్రైమరీ మార్కెట్‌లో మీరు షేర్స్ కంపనీ పబ్లిక్ ఇష్యూకి వచ్చినప్పుడే కొనటానికి అవకాశం ఉంటుంది.

**ప్రైమరీ మార్కెట్**

IPO (Initial Public Offerings , IPO's) ప్రజలకు తొలిసారిగా షేర్లు అమ్మడాన్ని IPO's అంటారు. ఇది ప్రైమరీ మార్కెట్‌లో జరుగుతుంది. ఎవరైన ఈ తొలి వాటాలను కొనుగోలు చేయాలి. అంటే ఈ IPO's ద్వారా కంపనీ నిబంధనల ప్రకారం దరఖాస్తు చేయాలి. మన దరఖాస్తును పరిశీలించిన అనంతరం వారికి వాటాలను కేటాయించడం జరుగుతుంది. వాటాల కేటాయింపు అనంతరం కంపనీని స్టాక్ ఎక్స్ఛేంజ్‌లో నమోదు చేయడం జరుగుతుంది. ప్రైమరీ మార్కెట్లో మీరు షేర్స్ కొనటానికి సిద్ధపడినా మనకు కచ్చితంగా షేర్లు వస్తాయని, కావాల్సినన్ని దక్కుతాయని హామీ లేదు. ఎందుకంటే వారు జారీ చేసే వాటలకంటే

ఎక్కువ మంది ఉంటే వాటిని దరఖాస్తు చేసిన అందరికి ఒక నిష్పత్తి లో జారి చేస్తారు. వాటాల జారీ అనంతరం ఇవి స్టాక్ ఎక్స్చేంజ్ నందు లిస్టు అవుతాయి పైగా పరిమిత కాలానికే ఈ మార్కెట్ అందుబాటులో ఉంటుంది. ప్రతి పబ్లిక్ ఇష్యూలోను 25 శాతం వాటాలను చిన్న వాటాదారులకు కేటాయిస్తారు. రెండు లక్షల రూపాయలకంటే తక్కువ విలువైన షేర్లకు దరఖాస్తు చేసుకునే వారిని చిన్న ఇన్వెస్టర్లుగా పరిగణిస్తారు. ప్రైమరీ మార్కెట్ నందు మీకు రిస్కు తక్కువగా ఉంటుంది.

ఒక కంపెనీ ప్రైమరీ మార్కెట్లో వాటాదారులకు ఏ ధరకు ఇవ్వడానికి నిర్ణయం తీసుకుంటుందో దానిని ఇష్యూ ప్రైస్ అని పిలుస్తారు. ఈ కంపనీ షేర్ స్టాక్ ఎక్స్చేంజ్‌లో లిస్టు ఐనప్పుడు ఆ ప్రైస్ కంటే ఎక్కువగాను, తక్కువగాను ఉండచవచ్చు. ఎక్కువగా ఉంటే మీకు లాభం, తక్కువగా ఉంటే మీకు నష్టం రాగలదు. ఈ మధ్యన IPO వచ్చిన కోల్ ఇండియా తీసుకొంటే దాని ఇష్యూ ప్రైస్ రూ. 245 ఐతే అది లిస్టు ఐన రోజు క్లోజ్ ప్రైస్ రూ. 342 అనగా మీకు సుమారు 39% లాభం ఇక మీ అందరికి గుర్తుండే ఉంటుంది. రిలయన్స్ పవర్ షేర్ల గురించి దాని ఇష్యూ ప్రైస్ రూ. 450 ఐతే అది లిస్టు ఐన రోజు క్లోస్ ప్రైస్ రూ. 372.50 అనగా ఈ షేర్ మీద మీకు నష్టం 17%. మీరు లిస్టు ఐన రోజు హైప్రైస్ లేదా లోప్రైస్ నందు ఎవ్వరు అమ్మలేరు కావున క్లోజ్ ప్రైస్ తీసుకోవడం జరిగినది. ఇక్కడ మీరు గమనించడం జరిగినది ఏమిటంటే అన్ని IPO లు కూడా లాభ సాటి కావు. కావున మీరు IPO కు అప్లై చేసేముందు కంపనీ గురించి అన్ని వివరాలు తెలుసుకోవాలి. దీని గురించి మనం తర్వాత వివరంగా తెలుసుకొందాం.

## ఇష్యూ ప్రైస్

ఇష్యూ ప్రైస్ ను కంపెనీ మరియు వారి బ్యాంకర్ కలిపి రెండు రకాలుగా నిర్ణయం తీసుకొంటారు ఒక్కటి ఫిక్స్‌డ్ ప్రైస్, రెండవది ప్రైస్ బ్యాండ్ – ఒక

బహుశా సైకాలజీ అనేది మార్కెట్ లో అతి ముఖ్యమైన పదం మరియు అతి తక్కువగా అర్థం అయ్యే పదం కూడా అదే – David Dremman

వేళ ప్రైస్ బ్యాండ్ - 100-120కి నిర్ణయిస్తే ఏ ప్రైస్ కి ఎక్కువగా అప్లై చేస్తారో దానిని బట్టి ఇష్యూప్రైస్ నిర్ణయం తీసుకొంటారు.

సెబి మార్గదర్శకాల ప్రకారం, జారీ పక్రియను ఇష్యూ ముగింపు తేదీ నుండి 15 రోజులలో పూర్తి చేయాలి. ఒక వేళ మీకు ఎలాంటి వాటా జారీ కాని పక్షంలో మీ డబ్బు తిరిగి మీకు వాపసు అందుతుంది.

## 8. కంపనీ ఐ.పి.ఓ లను ఎందుకు జారీ చేస్తుంది ?

పబ్లిక్ అవడం వలన, కంపెనీలకు ప్రాజెక్టులను స్థాపించడానికి, లేదా నవీకరణ, విస్తారణ చేయడానికి, లేదా కొన్ని సమయాలలో మూలధనం సేకరిచడానికి, లేదా అప్పులను తీర్చడానికి అవకాశం కలుగుతుంది. దీనిని మూలధనం యొక్క కొత్త ఇష్యూ అంటారు. ఈ ఇష్యూ యొక్క రాబడులు కంపెనీకి వెళ్తాయి.

కంపనీలో ఉన్న మూలధన పెట్టుబడిదారులు కంపెనీ షేర్ హోల్డింగు నుండి పూర్తిగా లేదా పాక్షికంగా నిష్క్రమించడం కోసం లేదా పెట్టుబడిదారులు వాళ్ళ వాటాలను తగ్గించుకోవడం కోసం ఒక మార్గం ఏర్పరచుకోవడానికి, కంపనీలు పబ్లిక్ అవుతాయి. దీనిని అమ్మక ప్రతిపాదన అంటారు. దీనిలో వచ్చిన లాభాలు షేర్ హోల్డరులకు వెళ్ళుతాయి. కాని కంపనీకి కాదు.

**ఐ పి. ఒ కొరకు నిబంధనలు**

పబ్లిక్‌లో పాల్గొనడం వలన, అటువంటి కంపనీలు, సరియైన మరియు సముచితమైన చర్యలు తీసుకుంటున్నాయా లేదా అని సెబి పరిశీలిస్తుంది. ముఖ్యంగా చిన్న వాటాదారుల విషయంలో. అటువంటి కంపనీలకు మంచి బోర్డు ఆఫ్ డైరెక్టర్లు ఉండాలి. అందులో కనీసం సగం సభ్యులు వ్యవస్థాపకులు లేదా కంపెనీకి సంబంధించిన వాళ్ళై ఉండాలి. అంతేకాకుండ, కంపెనీలు జాబితాలో చేర్చడానికి ఉన్న ఒప్పందాలను పాటించాలి. అంటే, ఇతర విషయాలతో పాటు, నిర్ణయించిన విధంగా నిర్దిష్టమైన నిబంధనలు అన్ని పాటించాలి.

## కంపనీలు ధర నిర్ణయించడములో ఏదైనా నిర్బంధాలు ఉన్నాయా?

1992 నుండి కంపనీలు తమ ఇష్యూలకు ధర నిర్ణయించడములో స్వేచ్ఛ ఇవ్వబడింది. ధర నిర్ణయములో సెబికి ఎటువంటి పాత్ర లేదు. అందువల్ల, నిర్ణీత ధర ఇష్యూలలో ఏకైక ధరను మరియు బుక్‌బిల్డింగ్ ఇష్యూలలో ధర బ్యాండ్ ను కంపెనీనే నిర్ణయిస్తుంది. ఐతే ధర నిర్ణయం వెనుక ఉన్న పూర్తి న్యాయమైన కారణాలను ఆఫర్ పత్రములో కంపెనీలు వెల్లడించాలి. ఇష్యూ ధర ఏ ఆధారము మీద నిర్ణయించబడిందో ఆఫర్ పత్రములో వెల్లడించాలి. ఇష్యూ ధర నిర్ణయానికి గల అన్ని లెక్కలను వివరించాలి.

# 9. ఇష్యూల రకాలు:

నిర్థారిత ధర (ఫిక్స్‌డ్ ప్రైస్) & బుక్ బిల్డింగ్.

ఇందులో రెండు రకాల ఇష్యూలు వున్నాయి.

## నిర్థారిత ధర (ఫిక్స్‌డ్ ప్రైస్) ఇష్యూలు

ఇష్యూ జారీ చేసే కంపెనీ కీ స్వతంత్రంగా ధరలు నిర్ణయించటానికి అనుమతి వుంటుంది. ఇష్యూ ధరల యొక్క ఆధారం దరఖాస్తు పత్రంలో వెల్లడి చేయబడుతుంది. ఇందులో ఇష్యూ జారీ చేసే వారు ధరల నిర్ణయం తీసుకోవడానికి గల లెక్కలను సమర్థిస్తూ వివరంగా వెల్లడిచేస్తారు.

## బుక్ బిల్డింగ్

ఒక సంస్థ చేత జారీ చేయబడ్డ సెక్యూరిటీల ఆవశ్యకతను రాబట్టి నిర్మాణం చేసిన ప్రక్రియను బుక్ బిల్డింగ్ అనబడుతుంది.

మార్కెట్‌లో తప్పనిసరిగా రెండు రూల్స్ గుర్తుంచుకోవాలి రూల్1. కాపిటల్‌ను జాగ్రత్తగా కాపాడుకోవాలి, రూల్ 2. మీకు అనుమానం ఉన్న సమయంలో రూల్ 1 చూడాలి–Warren Buffet

# 10. IPOకి అప్లై చేసే ముందు తెలుసుకోవలసిన విషయాలు

ఇష్యూ వెనుక ఉన్న లీడ్ మేనేజర్ ఎవరు? వారి గత చరిత్ర ఎలాంటిది?

ప్రమోటర్ల గత చరిత్ర ఎలాంటిది ?

కంపనీలో ప్రమోటర్ల వాటా ఎంత? కంపనీలో ఏవైనా ఆర్థిక సంస్థలు పెట్టుబడి పెట్టాయా ?

మన దగ్గర వసూలు చేస్తున్న డబ్బు కంపనీ ఎక్కడ పెట్టుబడి పెడుతుంది? అది మంచి రాబడిని అందిస్తుందా?

ప్రమోటర్లు తగినంత అనుభవం కలిగి ఉన్నారా ?

కంపనీ ఏ సెక్టర్ నందు ఉంది, ఆ సెక్టర్ ఎలా ఉంది? ఆ సెక్టర్ లో కంపని పని తీరు ఎలా ఉంది?

కంపనీ ఏవైనా పన్ను ప్రయోజనాలు పొందుతున్నదా ?

కంపెనీ రూపొందించిన ప్రణాళికలు సాధించగలవిగా ఉన్నాయా ?

Govt. ఆమోదాలు / లైసెన్సింగ్ సమస్యలు, పర్యావరణ అనుమతులు మొదలగు వాటిని పొందారా ?

కంపెనీలో గతంలో ఏమైనా సమస్యలు ఉన్నాయా ?

రిస్కు అంశాలు ఏమిటి ?

రేషియో విశ్లేషణ (EPS / PE / PEG / ROE / ROCE / EBIDTA)

మొదలగు వాటి గురించి వివరంగా తెలుసుకోవాలి.

### సెకండరీ మార్కెట్

ఇక మీరు ఎప్పుడు కావాలంటే అప్పుడు ఎన్ని షేర్లు కావాలంటే అన్ని షేర్లు కొనటానికి అందుబాటులో ఉన్న మార్గం సెకండరీ మార్కెట్. మీరు ఏ మార్కెట్‌లో ఐనా లావాదేవీలు జరపాలి అంటే మీకు ముందు కావాలసినది డీమ్యాట్ ఖాతా.

## 11. స్టాక్ మార్కెట్ లో ఏవిధంగా ప్రవేశించాలి?

### డీమ్యాట్ ఖాతా

మీరు ప్రైమరీ మార్కెట్ లేదా సెకండరీ మార్కెట్‌లలో షేర్స్ కొనాలి అంటే మీకు ముందుగా కావలసినది డీమ్యాట్ ఖాతా. షేర్ సర్టిఫికేట్లతో ముడిపడిన అనేక సమస్యలకు తెరదించుతూ అమల్లోకి వచ్చింది కాగిత రహిత లావాదేవల విధానం. దీనినే డీమ్యాట్ అంటారు. నేడు షేర్లు కొనాలన్న, అమ్మాలన్న ఈ విధానం తప్పనిసరి షేరుకు తగ్గట్టు గానే ఈ విధానంలోనే షేర్ సర్టిఫికేట్లు ఉండవు అంతా ఎలక్ట్రానిక్ రూపంలోనే ఉంటుంది. ఎలక్ట్రానిక్ రూపంలోకి మార్చిన షేర్లను కొనాలన్న, అమ్మాలన్నా డిపాజిటరి పార్టిసిపేట్స్ (డీపి) వద్ద ఒక ఖాతా (డీమ్యాట్ ఖాతా) ను తప్పనిసరిగా తెరవాల్సి ఉంటుంది. అమ్మకాలు, కొనుగోళ్ళను బట్టి మీ ఖాతాలో షేర్ల సంఖ్యలో హెచ్చుతగ్గులు ఎలక్ట్రానిక్ రూపంలో నమోదవుతాయి. ఒక విధంగా ఇది బ్యాంకు డిపాజిట్ లాంటిదే. బ్యాంకు లో మీరు సొమ్ము జమచేస్తే ఈ వివరాలు మీ ఖాతాలో జమ అవుతాయి అలానే షేర్లు కూడా.

# 12. డిపాజిటరీ, డిపాజిటరి పార్టిసిపేట్స్ అంటే ఏమిటి?

ఇన్వెస్టర్లకు చెందిన షేర్లను ఎలక్ట్రానిక్ రూపంలో భద్రపరిచే సంస్థలనే డిపాజిటరీలంటారు. రిజిష్టరైన డిపాజిటరి పార్టిసిపేట్స్ (డీపి) ద్వారా డిపాజిటరీలు సేవలు అందిస్తాయి. ప్రస్తుతం సెబి వద్ద రిజిష్టరైన సంస్థలు రెండు. అవి నేషనల్ సెక్యూరిటీస్ డిపాజిటరి లిమిటెడ్ (ఎన్.ఎస్.డీ.ఎల్) మరియు సెంట్రల్ డిపాజిటరీ సర్వీస్ లిమిటెడ్ (సీడీఎస్ఎల్) 16 అంకెల్లో ఖాతా నెం. ఉంటే సీడిఎస్ ఎల్ ఖాతాగా, అంకెలు ఇంగ్లీషు అక్షరాలూ కలగలిపి ఉంటే ఎన్ ఎస్ డీ ఎల్ ఖాతాగా సులభంగా గుర్తించవచ్చు.

డిపాజిటరీ ప్రతినిదినే డీపి అంటారు. డిపాజిటరి పార్టిసిపెంట్స్ ద్వారానే డిపాజిటరీ ఖాతాదారులతో లావాదేవీలు నిర్వహిస్తాయి. సెబీ వద్ద రిజిష్టరైన సంస్థలు మాత్రమే డీపీగా వ్యవహరించటానికి వీలుంటుంది. డిపాజిటరీని బ్యాంకు గాను, డీపిని బ్యాంకు శాఖగాను పరిగణించవచ్చు ప్రస్తుతం 821 డీపీలు సెబి వద్ద నమోదయ్యాయి.



"...and now I come to the dividend we'll be declaring."

# 13. డీమ్యాట్ ఖాతా తెరవడం ఎలా ?

డీమ్యాట్ ఖాతా తెరవటానికి ముందుగా మీరు మీ పేరున బ్యాంకు ఖాతా తెరవండి. బ్యాంకు ఖాతా వివరాలు తెలియజేయందే డీమ్యాట్ ఖాతా తెరిచే అవకాశం ఉండదు. బ్యాంకు ఖాతా తెరవడం వల్ల మీకే లాభం. భవిష్యత్తులో మీరు అందుకునే డివిడెండు, వడ్డీ వారెంట్లపైనే మీ ఖాతా సంఖ్యను ముద్రిస్తారు. ఇవి పోస్టులో మిస్సయినా ఇతరులెవ్వరు మార్చుకోవటానికి వీలుండదు. డీమ్యాట్ ఖాతా తెరిచిన తర్వాతా బ్యాంకు ఖాతాను మూసివేసినా, మరో ఊరికి లేదా శాఖకు మార్చుకున్నా డిపాజిటరీ పార్టిసిపెంట్ కు తప్పకుండా వెంటనే తెలియచేయండి.

బ్యాంకు ఖాతా తెరిచినా అనంతరం డీమ్యాట్ ఖాతా తెరవటానికి డిపాజిటరీ పార్టిసిపెంట్స్ దగ్గరకు వెళ్ళండి బ్యాంకులు లేదా బ్రోకరేజి సంస్థలు డిపాజిటరీ పార్టిసిపెంట్స్ గా వ్యవహరిస్తాయి. డీపి దగ్గర దరఖాస్తు పత్రంలో అన్ని వివరాలు పూర్తిచేసి ఇవ్వాలి. దరఖాస్తులో పాటు గుర్తింపు, చిరునామా, ధృవీకరణ పత్రాలు జతచేయాలి సంతకం ఫోటోలను నిర్ధారించడానికి ఇప్పటికే డీమ్యాట్ ఖాతా ఉన్నవారు సంతకం చేయాలి. ధృవీకరించే వారు లేకుంటే పాస్‌పోర్ట్ / ఫోటో గుర్తింపు కార్డు /డ్రైవింగ్ లైసెన్స్ కార్డు ఉన్నా చాలు ఇవి మీకు చిరునామా ధ్రువీకరణకు కూడా ఉపయోగపడతాయి. దరఖాస్తు చేసుకునే సమయంలో అసలు పత్రాలను తీసుకువెల్లడం మరచిపోవద్దు.

పరిశీలన పూర్తి చేసిన తర్వాత నిర్ధారిత ఒప్పంద పత్రాలపై సంతకాలు చేయాలి మీ హక్కులు, బాధ్యతలు వివరంగా ఈ ఒప్పంద పత్రంలో ఉంటాయి. ఒప్పంద పత్రం ప్రతిని అడిగి తీసుకోవాలి. తర్వాత మీకు ఖాతా నెంబరు ఇస్తారు. దీన్ని “బెనిఫిసియరి వోనర్ ఐడెంటిఫికేషన్ నంబర్” అంటారు.

## డీమ్యాట్ ఖాతా ఒక్కటే తెరవాలా?

ఒక్క వ్యక్తి ఒక్క డీమ్యాట్ ఖాతానే తెరవాలన్న నిబంధననేమి లేదు. అదే డీపి వద్ద లేదా వేరే డీపీల వద్ద ఎన్ని ఖాతాలను ఐనా తెరవవచ్చు. మీ బ్రోకరుకు ఖాతా ఉన్న చోటనే తెరవాలి అన్న పట్టింపు లేదు. మీ భార్య / భర్త లేదా పిల్లలతో కలిసి దరఖాస్తు చేసుకోవాలనుకుంటే మీ ఒక్కరి పేరునే ఖాతా ఉంటే సరిపోదు. మీరు ఎవ్వరి ఎవ్వరి పేరు మీదా షేర్లు పొందాలి అనుకుంటే వారి వారి పేర్లతో ఖాతా తెరవాలి. నామినేషన్ ఇవ్వడం కూడా చాలా ముఖ్యమే. ఇన్వెస్టర్ చనిపోయిన సందర్భంలో చాలా మంది డీమ్యాట్ ఖాతాదారులు నామినేషన్ లేక వారసత్వ పత్రాల కొరకు నెలలు తరబడి వేచిచూడాల్సిన పరిస్థితి ఉంటుంది. కావున నామినేషన్ అనేది చాలా ముఖ్యం.

## చార్జీలు

డీమ్యాట్ ఖాతా నిర్వహణకు, ముందుగా ఖాతా తెరవడానికి కొంత చార్జీలు చెల్లించాలి. కొందరు డీపీలు ఎలాంటి చార్జీలు వసూలు చేయడం లేదు. కొన్ని సంస్థలు ఖాతాదారులకు ఉచితంగా డీమ్యాట్ ఖాతా తెరిచే అవకాశాన్ని కల్పిస్తున్నాయి. డాక్యుమెంటేషన్ చార్జీలు, ప్రతి ఏటా ఖాతా నిర్వహణకు చార్జీలు చెల్లించాలి. ఈ చార్జీలు ముందుగా చెల్లించాలి. దీనికి అదనంగా ప్రతి నెల కస్టోడియన్ ఫీజు చెల్లించాలి ఖాతా లో ఉన్న సెక్యూరిటీల సంఖ్య (అంతర్జాతీయ సెక్యూరిటీల గుర్తింపు సంఖ్య - ఐ యస్ ఐన్) ను బట్టి ఈ ఫీజు ఆధారపడి వుంటుంది. ఇక సెక్యూరిటీలు అమ్మిన, కొన్న ప్రతి సారి కొంత చార్జీ చెల్లించాలి. నెలలో నిర్వహించిన లావాదేవీలకు కలిపి ఒక్కసారే వసూలు చేస్తారు. సర్వీసు చార్జీ అదనం. డీపీతో పని లేకుండా ఇంటర్నెట్లో మీరే స్వయంగా మీ లావాదేవీల వివరాలు తెలుసుకోవచ్చు.

**లాభాలు**

సెక్యూరిటీల యొక్క తక్షణ బదిలీ.

సెక్యూరిటీల బదిలీపై ఎలాంటి స్టాంప్ డ్యూటీ ఉండదు.

కాగితపు సర్టిఫికేట్లుకు వలె ఎలాంటి భయాలు ఉండవు. అనగా చినిగిపోవడం, దొంగతనం, నకిలీ సర్టిఫికేట్లు, ఫోర్జరి మొదలైనవి వంటివి.

సెక్యూరిటీల బదిలీ సమయంలో కాగితపు పనిలో తగ్గింపు.

ట్రాన్సాక్షన్ కాస్ట్ లో తగ్గింపు.

నామినేషన్ సౌకర్యం.

DP రికార్డ్‌లో చిరునామా మార్పు నమోదు చేడం వల్ల మీరు వాటా కలిగి ఉన్న ప్రతి కంపెనీకి

మీ చిరునామా మార్పు గురించి తెలియచేయనవసరం లేదు.

folios / ఖాతాల నిర్వహణ అనుకూలమైన పద్ధతిని కలిగి ఉంటుంది.

అన్ని రకాల సెక్యూరిటీలకు ఒకే రకమైన ఖాతా ఉంటుంది.

మీ సెక్యూరిటీలలో బోనస్ కాని, స్ప్లిట్ లేదా విలీనం జరిగినప్పుడు మీ వాటా మీ ఖాతా యందు ఆటోమాటిక్ గా జమ అవుతుంది.




మీరు ఒక స్టాక్ ను పది సంవత్సరాలు ఉంచుకోవడానికి సిద్ధంగా లేపోతే దాని గురించి పది నిమిషాలు కూడా ఆలోచించవద్దు - Warren Buffet

# 14. మీ కాగితపు సర్టిఫికేట్లు డిమెటీరియలైజేషన్ ఎలా చేయాలి ?

డీమెటిరీయలైజేషన్ ప్రక్రియ ద్వారా మీ వద్ద నున్న కాగితపు సర్టిఫికేట్లు కు సమానమైన వాటాను ఎలక్ట్రానిక్ రూపం లో మీ డీమ్యాట్ ఖాతాలోకి మార్చబడతాయి. మీ కాగితపు సర్టిఫికేట్లును డీమెటీరియలైజేషన్ చేయించాలి అంటే, మీరు DP వద్ద గల DRF ఫారాన్ని నింపి దానితో పాటు మీ వద్ద గల కాగితపు సర్టిఫికేట్లు అందచేయాలి. ఆ కాగితపు సర్టిఫికేట్లు మీద వారు **"Surrendered for Dematerialisation"** మార్క్ చేస్తారు. దానిని రిజిస్ట్రార్ వద్దకు పంపిస్తారు. ఈ ప్రక్రియ మొత్తం పూర్తి అయ్యి మీ వాటాలు ఎలక్ట్రానిక్ రూపంలో మీ డీమ్యాట్ ఖాతాలో జమ కాడానికి సుమారు నెల రోజుల సమయం పడుతుంది. ఈ రోజులలో దాదాపు అన్ని కంపెనీలు వాటి షేర్లను డీమ్యాట్ చేస్తున్నవి.

### DIS అంటే ఏమిటి?

DIS అనగా డెలివరీ ఇన్స్ట్రక్షన్ స్లిప్. దీనిని మీరు డీమ్యాట్ ఖాతా తెరిచినప్పుడు మీ DP మీకు అందజేస్తారు. ఒక వేళ ఇవ్వకపోతే ఇవ్వమని కోరండి.

దీనిని మీరు బ్యాంకు ఖాతా యొక్క చెక్కుబుక్కుతో పోల్చవచ్చు. దీనిని భద్రంగా ఉంచుకోవాలి.

దీనిని మీ డీమ్యాట్ ఖాతాలో గల షేర్లు అమ్మినప్పుడు మీ బ్రోకర్ కి మీ షేర్ల డెలివరీ కొరకు ఇవ్వవలసి ఉంటుది. DIS మీద మీ ఖాతా నంబర్ (క్లయింట్ ఐడి) స్టాంప్ ను సరిగా చూసుకోండి.

ఖాళీ సంతకం చేసిన DIS ను మీరు ఎవ్వరికి ఇవ్వవద్దు.

# 15. డీమ్యాట్ ఖాతా జాగ్రత్తలు

సెన్సెక్స్ దూసుకుపోతున్నప్పుడు లక్షల కొద్ది కొత్త డీమ్యాట్ ఖాతాలు తెరిచినారు. మార్కెట్ కుదుపులకు గురవడంతో వీటి సంఖ్య పెరగడం తగ్గిపోయింది. ఖాతాలు తెరిచిన వారు ఇపుడు వాటి గురించి పట్టించుకోవడం కూడా మానేశారు. ఇది ఏ మాత్రం మంచి పద్ధతి కాదు అని గుర్తుంచుకోవాలి. డీమ్యాట్ ఖాతాల విషయంలో నిరంతరం జాగ్రత్తగా ఉండాల్సినదే. DIS ను మీరే స్వయంగా పూర్తి చేయండి. DIS స్లిప్పులలో కంపెనీ షేర్ల వివరాలు రాసే దగ్గర ఖాళీగా వదలరాదు మీరు రాయగా మిగిలిన వాటిని కొట్టివేయండి.

## డీమ్యాట్ ఖాతా ఫ్రీజ్ చేయు విధానం.

మీరు ఎప్పుడో గాని షేర్లు కొనరా? సర్టిఫికెట్ల రూపంలో ఉన్న వాటిని డీమ్యాట్ ఖాతాలకు మార్చుకోవడానికి, మంచి ఐపిఒ లు వచ్చినప్పుడు దరఖాస్తు చేయడానికే ఖాతాను నిర్వహిస్తున్నారా? ఖాతాలో ఉన్న షేర్లు ను ఇప్పుడే అమ్మే ఆలోచన లేదనుకోండి. ఖాతాను ఫ్రీజ్ చేయండి. మొత్తం ఖాతాను కాకుండా కొన్ని షేర్లకు వర్తింప చేయవచ్చు. ఉదాహరణకు మీ వద్ద రిలయన్స్ షేర్లు 100 ఉన్నాయి. వాటితో పాటు చిన్న చితకా మూడు కంపెనీల షేర్లు ఉంటే మీరు ఒక్క రిలయన్స్ షేర్లను ఫ్రీజ్ చేయవచ్చు. అంతేకాదు మీ ఖాతాలో అమ్మకం, కొనుగోలు లలో ఏదో ఒక్కటి లేదా రెండు లావాదేవీలకు అవకాశం లేకుండా ఫ్రీజ్ ఆదేశాలు ఇవ్వవచ్చు. ఇందుకోసం మీరు చేయాల్సిందల్లా డిపాజిటరి పార్టిసిపెంట్ కు ఫ్రీజ్ ఇన్స్ట్రక్షన్ ఫారంలో వివరాలు పూర్తి చేసి ఇవ్వండి మీ అవసరాన్ని బట్టి ఏ తేదీ వరకు ఫ్రీజ్ చేయాలో తెలుపవచ్చు ఉదాహరణకు మీరు డిశంబర్ 1 నుండి డిశంబర్ 30 వరకు ఊళ్ళో లేకుంటే అప్పటి వరకు మీ ఖాతాను ఫ్రీజ్ చేయమని చెప్పవచ్చు. ఆ తేదీ తర్వాత మీ ఖాతా వాడుకలోకి వస్తుంది ఒక వేళ మీరు వ్యవధి చెప్పకుండా ఉంటే మీరు ఖాతాను నిర్వహించాలి అంటే మీరు మీ డీపి కి డీ ఫ్రీజ్ సూచనలు ఇవ్వాలి.

---

సాధారణగా మార్కెట్ బాగా లేనప్పుడు అందరూ నిరాశ వాదంతో, బాగున్నప్పుడు ఆశావాదంతో ఉంటారు
- Bill Miller

**సెబీ**

సెబీ అనగా సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ ఇది ఇండియాలో గల స్టాక్ ఎక్స్ఛేంజ్‌లు, బ్రోకర్లు, మ్యూచువల్ ఫండ్స్, డిపాజిటరీస్, డిపాజటరి పార్టిసిపేంట్స్, విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్, ప్రైమరీ మార్కెట్ మరియు సెకండరి మార్కెట్ లో పాల్గొంటున్న వివిధ వర్గాల మీద నియంత్రణ కలిగి ఉంటుంది.

## 16. స్టాక్ ఎక్స్ఛేంజ్ అనగా ఏమి ?

మనకు కూరగాయల మార్కెట్, పండ్ల మార్కెట్, పూల మార్కెట్, బంగారం మార్కెట్ మొదలగు మార్కెట్లాగే స్టాక్‌లకు కూడా ఒక్క మార్కెట్ ఉంది దానినే స్టాక్ ఎక్స్ఛేంజ్ అంటారు. స్టాక్ ఎక్స్ఛేంజ్ అనగా క్రయ విక్రయదారులు స్టాక్స్ మరియు షేర్స్ నందు లావాదేవీలు జరుపుకొనే ఒక సాధారణ వేదిక. స్టాక్ ఎక్స్ఛేంజ్ స్టాక్ బ్రోకర్స్‌కు సేవలందించే సంస్థ.

ఇండియాలో ముఖ్యంగా రెండు ప్రధాన ఎక్స్ఛేంజ్ లు కలవు. అవి బొంబాయి స్టాక్ ఎక్స్ఛేంజ్ (బిఎస్ఇ) నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ ( యన్.యస్.ఇ) మరియు ఇవి కాకుండా 22 ప్రాంతీయ స్టాక్ ఎక్స్ఛేంజెస్ ఉన్నాయి.

**బొంబాయి స్టాక్ ఎక్స్ఛేంజ్** (BSE)

బొంబాయి స్టాక్ ఎక్స్ఛేంజ్ ఇండియాలో గల పురాతనమైన స్టాక్ ఎక్స్ఛేంజ్ ఇది 1875 లో ప్రారంభమైనది. సుమారు 8000 పైననే కంపనీలు లిస్ట్ అయినాయి. బిఎస్ఇ లో గల ప్రధాన ఇండెక్స్ బిఎస్ఇ సెన్సెక్స్. దీనిలో అన్ని రంగాల నుండి అధిక క్యాపిటలైజేషన్ గల 30 కంపనీలతో ఏర్పాటు చేయబడినది. దీనిలో ఉపయోగించే సాఫ్ట్‌వేర్‌ను BOLT(BSE On Line Tading) అంటారు.

## నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ (NSE)

నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ ప్రపంచంలో అత్యంత అధునాతన మరియు అతిపెద్ద స్టాక్ మార్కెట్లుగా ఉంది. ఇది 1994 లో ప్రారంభమైనది. దీనిలో సుమారు 1350 కంపనీలు లిస్ట్ కాబడ్డాయి. ఇది NEAT (National Exchange Automated Trading) ఆధారంగా పనిచేస్తుంది. నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ నందు గల 50 అన్ని రంగాల కంపెనీల నుండి అధిక క్యాపిటలైజేషన్ గల వాటితో NIFTY 50 ఇండెక్స్ ఏర్పాటు చేయడం జరిగినది. దీనిని S&P CNX NIFTY అని పిలుస్తారు. ఇండెక్స్ మొత్తం మార్కెట్ దిశను సూచిస్తుంది.

BSE మరియు NSE నందు అనేక కంపనీలు కలవు. వీటి అన్నింటితో మార్కెట్ పెరుగుటను లేదా పడుటను అంచనా వేయటం కష్టం. అందువలన BSE సెన్సెక్స్–30 మరియు NIFTY - 50 ని ఏర్పాటు చేయడం జరిగినది. రాను రాను ఆయా రంగాలకు కూడా సెపరేట్ ఇండెక్స్ ఏర్పాటు చేయడం జరిగినది. ఐ.టి. సెక్టార్ కొరకు CNXIT, Banking కొరకు BANKNIFTY ఇలా వివిధ రకాల సెక్టార్ కొరకు ఆ సెక్టార్ ఇండెక్స్ ఏర్పాటు చేయడం జరిగింది.



"How is gold doing?"

ట్రేడర్స్ మానవ స్వభావం నకు వ్యతిరేకంగా వెళ్ళాలి – Rakesh Jhunjhunwala

# 17. ఇండెక్స్ అనగా నేమి ?

అన్నం ఉడికిందో లేదో తెలుసుకోవడానికి పొయ్యి మీది గిన్నె లోంచి నాలుగు మెతుకులు తీసి చూస్తాం స్టాక్ మార్కెట్ లో పాయింట్ల విధానం ఇలాంటిదే. బొంబాయి స్టాక్ ఎక్స్చేంజ్ (బిఎస్ఇ) లో 8000 పైగా కంపనీలు లిస్టు అయ్యి ఉన్నాయి అంటే ఆయా కంపనీల షేర్లు క్రయ విక్రయాలకు అనుమతి పొందటం అన్న మాట. కాని, ఈ అన్ని షేర్ల ధరల్లో హెచ్చు తగ్గులను ప్రతి రోజు విడివడిగా తెలుసుకోవడం వీలు కాకపోవచ్చు. అందుకే మొత్తం మార్కెట్లో షేర్ల ధరలు పెరుగుతున్నాయా లేదా అని తెలుసుకోవడానికి రూపొందించిన విధానమే పాయింట్ల పద్దతి. వీటినే ఇండెక్స్ అంటారు. వీటిని BSE సెన్సెక్స్ మరియు NIFTY 50 అని పిలుస్తారు. BSE సెన్సెక్స్ నందు అన్ని షేర్లు తీసుకోకుండా కంపనీల రికార్డు, పారదర్శకత మార్కెట్ క్యాపిటలైజేషన్, ఆయా కంపనీలు నిర్వహించే వ్యాపారం తదితర పలు అంశాలను పరిగణలోకి తీసుకొని అగ్రస్థానంలో ఉన్న 30 కంపనీలతో ఒక సూచిని తయారు చేస్తారు. ఈ జాబితాలోని కంపనీలను ఎప్పటికప్పుడు సమీక్షించి, కొత్త కంపనీలను చేర్చడం, పాత వాటిని తీసివేయడం సర్వసాధారణంగా జరిగే విషయం ఈ 30 షేర్లకు ఒక్కోదానికి విడివిడిగా వెయిటేజ్ని ఇస్తారు. ఈ షేర్లు పెరిగే దాన్ని బట్టి సెన్సెక్స్ పెరగటం, తగ్గడం జరుగుతుంది.

సెన్సెక్స్ కు 1978-79 సంవత్సరంను ఆధార సంవత్సరంగా తీసుకున్నారు. అపుడు 100 పాయింట్లతో సెన్సెక్స్ను ప్రారంభించారు నిఫ్టీ 50 ను కూడా ఈవిధంగానే రూపొందించారు.

## 18. స్టాక్ మార్కెట్ ఏ విధంగా పనిచేస్తుంది?

మీరు స్టాక్ మార్కెట్‌లో ముందుగా షేర్లు కొనాలి, లేదా అమ్మాలి అన్న ముందుగా మీ బ్రోకర్ వద్ద ఆర్డర్ పెడతారు. మీరు బ్రోకర్ వద్ద పెట్టిన ఆర్డర్ వారి కంప్యూటర్ ద్వారా సంబంధిత ఎక్స్ఛేంజ్ కి వెళ్ళుతుంది. మీ ఆర్డర్ రేటుకు మరొక ఆర్డర్ మ్యాచ్ కావడంతో మీ బ్రోకర్ ద్వారా మీకు షేర్లు వస్తాయి. ఇక్కడ మీరు కొనుగోలు ఆర్డర్ పెడితే అమ్మకం ఆర్డర్ మీకు సరిపోవాలి. అదే విధంగా అమ్మకం ఆర్డర్ పెడితే కొనుగోలు ఆర్డర్‌తో సరిపోవాలి. ఇక్కడ మీ బ్రోకర్ కంప్యూటర్ ఎక్స్ఛేంజ్ వారి కంప్యూటర్ తో అనుసంధానం అయి వుంటుంది.

## 19. స్టాకు మార్కెట్‌లో ముఖ్యమైన పదాలు

| | | |
|---|---|---|
| **ఓపెన్ ప్రైస్** | - | స్టాక్ మార్కెట్ ఉదయం తెరుచుకున్నపుడు ఉన్న మొదటి ధర. |
| **హైప్రైస్** | - | ఒక రోజులో అత్యధిక స్థాయికి చేరుకున్నప్పటి స్టాక్ ధర. |
| **లోప్రైస్** | - | స్టాక్ ధర ఒక రోజులో అతి తక్కువ స్థాయికి చేరుకున్నప్పటి ధర. |
| **క్లోజ్‌ప్రైస్** | - | ఇది మార్కెట్ మూసివేయబడినప్పుడు స్టాక్ ఆఖరి ధర. |
| **వాల్యూమ్** | - | వాల్యూమ్ అనగా ఆ స్టాక్ నందు జరిగిన పరిమాణం. |
| **బిడ్** | - | బైయింగ్ ధరను బిడ్ అని పిలుస్తారు. |
| **ఆఫర్** | - | అమ్మకం ధరను ఆఫర్ అంటారు. |
| **బిడ్ మొత్తము** | - | కొనుగోలు కోసం అందుబాటులో ఉన్నా వాటాల సంఖ్యను బిడ్ మొత్తం అంటారు. |
| **ఆఫర్ మొత్తం** | - | అమ్మకం కొరకు అందుబాటులో ఉన్న వాటాల సంఖ్యను ఆఫర్ మొత్తము అంటారు. |

**షేర్ల బైయింగ్ మరియు సెల్లింగ్ -** షేర్ల యందు డిమాండ్ లేదా బిడ్ మరియు సప్లై లేదా ఆఫర్ జరుగుటను షేర్ల బైయింగ్ మరియు సెల్లింగ్ అంటారు.

షార్‌టింగ్ మొదట అమ్మకం ఆ తర్వాత కొనుగోళ్ళు చేయడాన్ని షార్‌టింగ్ అంటారు. ఇది కేవలం (డే ట్రేడింగ్ నందు జరుగుతుంది)

**షేర్ ట్రేడింగ్** - షేర్లు అమ్మడం మరియు కొనడాన్ని షేర్ ట్రేడింగ్ అంటారు.

**స్క్వేరింగ్ ఆఫ్** - మార్కెట్ నందు మీకు ఉన్న లావాదేవీని పూర్తి చేయుటను స్క్వేరింగ్ ఆఫ్ అంటారు. అనగా షేర్లు కొని ఉంటె అమ్మటం లేదా అమ్మి ఉంంటె కొనడం.

**ట్రాన్సాక్షన్** - పూర్తి ఐన లావాదేవీని ట్రాన్సాక్షన్ అంటారు. అనగా కొనుగోలు మరియు అమ్మకం లేదా అమ్మకం మరియు కొనుగోలు జరగడం.

**మార్కెట్ ఆర్డర్** - అనగా మీరు ప్రస్తుతం మార్కెట్‌లో అందుబాటులో ఉన్న రేటు ప్రకారం కొనడం లేదా అమ్మకం జరపడాన్ని మార్కెట్ ఆర్డర్ అంటారు.

**లిమిట్ ఆర్డర్** - మీరు ఏ రేటు వద్ద ఐతే మీ షేర్లను కొనడం/అమ్మడం చేయదలుచుకున్నారో ఆ రేటును లిమిట్ ఆర్డర్ అంటారు.

**స్టాప్ లాస్ ఆర్డర్స్-** దీని వలన మీరు మీకు మార్కెట్లో జరిగే నష్టంను తగ్గించుకొంటారు. మీరు లాంగ్ పొజిషన్ తీసుకొని ఉంటే మీ స్టాప్ లాస్ ఆర్డర్ మీరు కొన్న రేటు కంటె దిగువన,

మీకు షార్ట్ పొజిషన్ తీసుకొని ఉంటే మీరు అమ్మిన రేటు కంటె పైన స్టాఫ్ లాస్ ఆర్డర్ ఉంటుంది.

**బుల్** - మార్కెట్ పెరుగుతుంది అనే ఆశావాదం తో ఉండేవారిని బుల్ అంటారు.

**బేర్** - మార్కెట్ పడిపోతుంది అనే నిరాశవాదం తో ఉండేవారిని బేర్ అంటారు.

## 20. షేర్ ట్రేడింగ్ నందు రకాలు

షేర్ ట్రేడింగ్ నందు రెండు రకాలు కలవు అవి

1) డే ట్రేడింగ్ మరియు

2) డెలివరీ ట్రేడింగ్ (ఇన్వెస్ట్మెంట్ గా కూడా పిలుస్తారు)

**డే ట్రేడింగ్**

రోజువారీ లెక్కన షేర్లు కొనడం అమ్మడం జరపడాన్ని డే ట్రేడింగ్ లేదా ఇంట్రాడే ట్రేడింగ్ అంటారు. ఇందులో ఈ రోజు మీరు కొన్న షేర్లు ఈ రోజే అమ్మాలి. ఈ రోజు అమ్మిన షేర్లు ఈ రోజు మార్కెట్ సమయం ముగిసే లోపు తప్పనిసరిగా కొనాలి. డే ట్రేడింగ్ నందు మీకు బ్రోకర్లు మార్జిన్ అమౌంట్ ఇస్తారు. అనగా మీ ఖాతాలో 10,000 రూపాయలు ఉంటే అపుడు మీకు మీ బ్రోకర్ 40,000 (Basically మార్జిన్ మొత్తం అనునది మీ బ్రోకర్ మీద ఆధారపడి ఉంటుంది సాధారణంగా నాలుగు రేట్లు ఎక్కువ అందరు ఇస్తారు) విలువ కలిగిన షేర్లు అమ్మడం మరియు కొనడానికి అనుమతిస్తారు.

మీరు డే ట్రేడింగ్ కొరకు మార్జిన్ అమౌంట్ ఉపయోగించినచో మీ లాభ నష్టాలతో సంబంధం లేకుండా మార్కెట్ ముగిసే సమయం లోపు మీ లావాదేవీలు ముగించాలి.

**దయచేసి గమనించండి** : మార్జిన్ అమౌంట్ ఉపయోగించుకోకపోతే మీరు కొన్న షేర్లు ఆ రోజు అమ్మవలసిన అవసరం లేదు.

ఉదా: మీరు ఈ రోజు కొన్న షేర్ల ధర మార్కెట్ ముగిసే సమయానికి పడిపోవడంతో మీకు నష్టం వచ్చినట్లయితే మీరు ఆ షేర్లను డెలివరీ తీసుకొని వాటిని మీకు ఇష్టం వచ్చినప్పుడు లేదా లాభం పొందినప్పుడు అమ్ముకోవచ్చు.

**ముఖ్యమైె గమనిక :**

డే ట్రేడింగ్ అనునది చాలా రిస్కుతో కూడుకున్నది. మీరు కొత్తగా మార్కెట్‌లోకి ప్రవేశించినట్లు ఐతే మార్కెట్ మీద సరియగు పరిజ్ఞానం సంపాదించకుండా డే ట్రేడింగ్ చేయవద్దు.

## డెలివరీ ట్రేడింగ్

డెలివరీ ట్రేడింగ్ అనునది దాని పేరులోనే ఉన్నట్టుగా మీరు కొన్న షేర్లను డెలివరీ తీసుకోవడం జరుగుతుంది. డెలివరీ ట్రేడింగ్ నందు మీరు కొన్న షేర్లు మీ డీమ్యాట్ ఖాతాలో చేరిన తర్వాత వాటిని మీరు ఎప్పుడూ కావాలి అంటే అప్పుడు అమ్ముకోవచ్చు లేదా మీ ఇష్టం . ఎన్ని రోజులు కావాలి అంటే అన్ని రోజులు మీరు అట్టి పెట్టుకోవచ్చు.

డెలివరీ ట్రేడింగ్ నందు మీకు మార్జిన్ అమౌంట్ ఉపయోగించుకొనే అవకాశం ఉండదు. మీ దగ్గర సరిపడా అమౌంట్‌కి మాత్రమే షేర్లు కొనడానికి వీలు అవుతుంది.

మీరు మీ ఖాతాలో రిలయన్స్ 10 షేర్లను 1200 వద్ద కొనుగోలు చేయాలనుకుంటే మీ ఖాతాలో 12,000 రూపాయలు ఉండాలి. ఒక్కసారి మీరు ఈ షేర్లను కొన్న తర్వాతా ఈ షేర్లు మీ డీమ్యాట్ ఖాతాలో చేరతాయి (ట్రేడింగ్ రోజు మరియు 2 అదనపు రోజుల తరువాత) ఇక వీటిని మీరు ఎప్పుడూ కావాలి అంటే అప్పుడు అమ్ముకోవచ్చు.

దయచేసి గమనించండి.

డెలివరీ ట్రేడింగ్ నందు ముందు మీరు షేర్లు కొని తర్వాత అమ్మవలసి ఉంటుంది. ముందు అమ్మి తర్వాత కొనడం ఇక్కడ సాధ్యం కాదు అది కేవలం డే ట్రేడింగ్ నందు మాత్రమే సాధ్యం అవుతుంది.

# 21. ట్రేడింగ్ మరియు ఇన్వెస్ట్‌మెంట్ రకాలు

## షార్ట్ టర్మ్ ట్రేడింగ్

షార్ట్‌టర్మ్ ట్రేడింగ్‌ను స్వల్పకాలం కొరకు ఉపయోగిస్తారు ఈ ట్రేడింగ్ నందు పెట్టుబడి అనునది వారం రోజుల నుండి ఒక్కటి రెండు నెలల వరకు ఉంటుంది. కొంత మంది ఈ పెట్టుబడి త్రైమాసిక ఫలితాలు వార్తలు, కంపెనీ యొక్క ప్రకటనలు, విలీనం మొదలగు వార్తల ఆధారంగా స్వల్పకాలానికి పెడుతుంటారు.

## మిడ్ టర్మ్ ఇన్వెస్టింగ్

మిడ్ టర్మ్ ఇన్వెస్టింగ్ నందు పెట్టుబడి అనునది నెల నుండి కొన్ని నెలల వరకు ఉంటుంది. అనగా సుమారు ఆరు నెలలు లేదా ఒక సంవత్సరం వరకు ఉంటుంది. ఇక్కడ ఫండమెంటల్ అనాలసిస్, త్రైమాసిక ఫలితాలు కంపెనీ యొక్క ప్రకటనల ఆధారంగా పెట్టుబడి పెడతారు.

## దీర్ఘకాల ఇన్వెస్టింగ్

కొన్ని సంవత్సరాల కొరకు పెట్టిన పెట్టుబడిని దీర్ఘకాల పెట్టుబడి అని పిలుస్తారు. దీర్ఘకాల పెట్టుబడి ఒక సంవత్సరం నుండి 10 సంవత్సరాలు లేదా మరింత కాలం కూడా కొనసాగించవచ్చు. దీర్ఘకాల విశ్లేషణ పూర్తిగా సంస్థ యొక్క ఫండమెంటల్ అనాలసిస్ ఆధారంగా ఉంటుంది. కానీ ఒక సారి మీరు

ఫండమెంటల్ అనాలసిస్ చేసి మీరు పెట్టిన పెట్టుబడి 5 సంవత్సరాలు మర్చిపోతే అది పద్ధతి కాదు. మీరు కంపనీ యొక్క త్రైమాసిక ఫలితాలు లేదా కంపనీ వార్షిక ఫలితాలు మానిటర్ చేస్తూ ఉండాలి.

## 22. బ్రోకర్ లేదా సబ్ బ్రోకర్‌ను ఎంపికచేసుకోవడం

మీరు ఏ విధమైన ట్రేడింగ్ చేస్తున్నప్పటికి కూడా మీరు షేర్లు కొనాలి లేదా అమ్మాలి అన్న మీరు డైరెక్ట్‌గా స్టాక్ ఎక్స్చేంజ్‌లో ఎలాంటి లావాదేవీలు జరుపుటకు వీలు ఉండదు. మీరు స్టాక్ ఎక్స్చేంజ్‌లో కేవలం బ్రోకర్ ద్వారా మాత్రమే లావాదేవీలు జరుపగలరు. సెబి / స్టాకు ఎక్స్చేంజ్ వద్ద నమోదు చేయించుకున్న బ్రోకర్ వద్దనే లావాదేవీలు నిర్వహించడం అన్ని విధాల ఉత్తమం. ఒక వేళ బ్రోకర్ అందుబాటులో లేకుంటే సబ్ బ్రోకర్‌ను ఆశ్రయించాలి అంతే తప్ప నమోదు కాని సబ్ బ్రోకర్‌ను ఆశ్రయిస్తే మిమ్మల్ని ఎవరూ రక్షించలేరు రిజిష్టర్ బ్రోకర్ లేదా సబ్ బ్రోకర్ ద్వారా లావాదేవీలు నిర్వహిస్తే, వారితో సమస్యలు తలెత్తినప్పుడు స్టాక్ ఎక్స్చేంజ్, సెబి ల ద్వారా న్యాయం పొందవచ్చు. ఇతరులతో లావాదేవీలు దైవాదీనమే. ఒక్క బ్రోకర్ లేదా సబ్ బ్రోకర్ రిజిష్టర్ చేయించుకున్నాడా లేదా అనునది బి.యస్.ఇ. మరియు యన్.యస్.ఇ. వెబ్ సైట్ నందు పొందవచ్చు. నిబంధనల ప్రకారం బ్రోకర్ కు చెందిన ప్రతి ట్రేడిండ్ టెర్మినల్ వద్ద నిర్ధారిత నమూనాలో ఒక్క బోర్డ్ ఏర్పాటు చేసి బ్రోకర్ కు సంబంధించిన వివరాలు అన్నింటిని వెల్లడి చేయాలి. మీరు అన్ని వివరాలు పరిశీలన జరిపి ఖాతా తెరవాలి.

### ఒప్పందం కుదుర్చుకోవడం

మీరు ఎంపిక చేసుకున్న బ్రోకర్ లేదా సబ్ బ్రోకర్ వద్ద ఖాతాదారు నమోదు పత్రాన్ని పూర్తి చేయండి.

ఆ బ్రోకర్ లేదా సబ్ బ్రోకర్‌తో ఖాతాదారు ఒప్పందం కుదుర్చుకొండి. BSE లేదా NSEతో ట్రేడింగ్ చేసే సభ్యునికి ఖాతాదారుగా తమ పేరు నమోదు

చేసుకోవడం ఇన్వెస్టర్ గా తప్పనిసరి ఒప్పందం కుదుర్చుకునే ముందు ఈ క్రింది విషయాలు మీద శ్రద్ధ వహించండి.

తగిన విలువ కలిగిన స్టాంపు పేపరుమీద ఈ ఒప్పందాన్ని వ్రాసుకోవలసి వుంటుంది. అంతకంటే ముందే, ఆ ఒప్పందానికి సంబంధించిన నియమ నిబంధనలను శ్రద్ధగా చదివి అర్థం చేసుకోండి.

ఒప్పందపత్రంలోని ప్రతి పేజీలో ఖాతాదారు ఒప్పందంపై సంతకం చేయడానికి అర్హతవున్న BSE లేదా NSE సభ్యుడు లేదా ప్రతినిధి సంతకం చేయాలి. సాక్షులు కూడా ఒప్పందంలో తమ పేరును చిరునామా పొందుపరుస్తూ సంతకం చేయాలి. దీనితో బ్రోకర్ / సబ్ బ్రోకర్ / ఖాతాదారు ఒప్పందం పూర్తి అవుతుంది.

## లావాదేవీలు జరపడం

మీరు ఏ ఎక్స్ఛేంజ్ద్వారా వ్యాపారం చేయాలనుకున్నారో , బ్రోకర్ లేదా సబ్ బ్రోకర్కు స్పష్టంగా చెప్పండి. ప్రతి ఎక్స్ఛేంజ్కి వేరు వేరుగా ఖాతాలు ఏర్పాటు చేసుకోండి.

వ్యాపారం చేసిన 24 గంటలలోగా, బ్రోకర్ లేదా సబ్ బ్రోకర్నుంచి తగిన కాంట్రాక్ట్ నోట్ పొందండి.

కాంట్రాక్ట్ నోట్ అనేది ఒక ఖాతాదారు తరపున, ఏ రోజు చేసిన వ్యాపారానికి ఆ రోజున బి ఎస్ ఇ లేదా ఎన్ ఎస్ ఇ నిర్దేశించిన నమూనా ఫారంలో ఇచ్చే ధ్రువీకరణ పత్రం. కాంట్రాక్ట్ నోట్లో పేర్కొన్న విధంగా BSE లేదా NSEలో చేసే వ్యాపార లావాదేవీలను పరిష్కరించడంలో, వ్యాపారం చేసే సభ్యునికి ఖాతాదారకు మధ్య చట్టబద్ధమైన సంబంధాన్ని ఈ నోట్ ఏర్పరస్తుంది.

కాంట్రాక్ట్ నోట్ ను తప్పనిసరిగా తీసుకోవాలి. బ్రోకర్ తో మీరు లావాదేవీలు నిర్వహించారు అనటానికి కాంట్రాక్ట్ నోట్ ఒక్కటే ఆధారం. రేపు

బ్రోకర్ తో ఏదైనా సమస్యలు వస్తే మీకు ఇదే ఆధారం. మీకు కాంట్రాక్ట్ నోట్ లో ఏ సమయంలో ఏ షేర్ ఎంతకు కొన్నారో, ఏ సమయంలో కొన్నారో కాంట్రాక్ట్ నోట్ లో నమోదు అవుతుంది. ఒక్క వేళ మీకు ఏమైనా సందేహాలు ఉంటే ఆయా ఎక్స్చేంజ్ వెబ్ సైట్ లోకి వెళ్ళి కాంట్రాక్ట్ నోట్ పై ఉన్న "ట్రేడ్ నెంబర్" ను టైపు చేస్తే చాలు అన్ని వివరాలు మీ కళ్ళముందు ప్రత్యక్షం అవుతాయి.

కాంట్రాక్ట్ నోట్ రెండు ప్రతులుగా (అసలు, దానికి నకలు) వుంటుంది. వ్యాపారం చేసే సభ్యుడు, ఖాతాదారు చెరొక ప్రతి పొందవచ్చు. తనకు అసలు ప్రతి అందిందని ధ్రువీకరిస్తూ, ఖాతాదారు నకలు పైన సంతకం చేయవలసి వుంటుంది.

**కాంట్రాక్ట్ నోట్ :** ఫారం 'ఎ' – ఖాతాదారుల తరపున బ్రోకర్‌గా / ఏజంట్‌గా వ్యవహరిస్తున్న సభ్యుడు జారిచేసినది

కాంట్రాక్ట్ నోట్ ఫారం 'బి' – ఖాతాదారుల వ్యాపారాన్ని నిర్వహించే సభ్యులు, తాము ప్రధాన వ్యాపార నిర్వాహకులమని (ప్రిన్సిపల్స్) ప్రకటిస్తూ జారిచేసేది.

కాంట్రాక్ట్ నోట్‌లో ఈ క్రింది వివరాలను పేర్కొనేలా శ్రద్ధ వహించండి.

వ్యాపారం చేసే సభ్యుని / సబ్ బ్రోకర్ సెబి రిజిస్ట్రేషన్ నంబరు

ఆర్డర్ నంబరు. ట్రేడ్ నంబరు, వ్యాపార సమయము, పరిమాణము ధర, బ్రోకరు కమీషన్ (బ్రోకరేజ్) మరియు ఇతర సుంకాల వివరాలు, వ్యాపార ధరను బ్రోకరేజితో కలవకుండా విడిగా చూపించాలి.

షేర్‌కు గరిష్టంగా రూ 0.25 వంతున లేదా షేర్ కు సంబంధించిన కాంట్రాక్టు ధరలో గరిష్టంగా 2.5% ఈ రెండింటిలో ఏది ఎక్కువైతే ఆ మొత్తాన్ని బ్రోకర్ కమీషన్ కింద చెల్లించవలసి వుంటుంది. గరిష్టంగా చెల్లించే ఈ బ్రోకరేజిలో, సబ్ బ్రోకర్ కమీషన్ కూడా చేరి వుంటుంది. ఇవి కాకుండా బ్రోకరేజి

పైన సర్వీసు సుంకం, ఖాతాదారుకు విధించే ఏవైనా జరిమానాలు, సెక్యూరిటీల లావాదేవీల సుంకం (ఎస్.టి.టి.) మాత్రమే వ్యాపారం చేసే సభ్యుడు అదనంగా విధించవచ్చు.

కాంట్రాక్ట్‌నోట్‌లో బ్రోకరేజి, సర్వీస్ టాక్స్, ఎస్.టి.టి. లను విడివిడిగా చూపించాలి.

## 23. సెటిల్ మెంట్

కొనుగోలు / అమ్మకానికి సంబంధించిన కాంట్రాక్ట్ నోట్ చేతికి అందిన వెంటనే సెక్యూరిటీలను, చెల్లించవలసిన సొమ్మును బ్రోకర్‌కు అందజేసేలా శ్రద్ధ వహించాలి. ఎట్టి పరిస్థితిలో నిర్ణీత చెల్లింపుల (పే ఇన్)రోజునకు ముందే అందజేయాలి.

అమ్మకాలు జరిగిన ( పే ఔట్) తర్వాత నిర్ణీత సమయంలో ఖాతాదారుకు సభ్యుడు డబ్బును లేదా సెక్యూరిటీలను అందజేయాలి.

షేర్ల కొనుగోలు అమ్మకాలను డీమ్యాట్ ఖాతా లోనే సాగించేలా చూడండి

డీమ్యాట్ ఖాతానుంచి షేర్ల పంపిణీ జరగాలంటే ఆ షేర్లను సెక్యూరిటీలను విక్రయించిన బ్రోకర్ ఖాతాకు లబ్ధిదారు ఖాతానుంచి బదలాయింపు జరగడానికి అవసరమైన ఆదేశాలను డిపాజిట్ పార్టీస్‌పెంట్ (డిపి) ఇవ్వాలి.

**డిపాజిటరీ పార్టీస్‌పెంట్(డిపి)కు ఈ క్రింది వివరాలను సమకూర్చాలి.**

**షేర్లను బదలాయించవలసిన బ్రోకర్ ఖాతా వివరాలు :** స్క్రీప్ వివరాలు, పరిమాణం, (ఎన్ని) మొదలైనవి డిపాజిటరీల నిర్వహణకు అనువుగా, నిర్ణీత సెక్యూరిటీలకు చెల్లింపులు జరపడానికి తుది గడువుకు కనీసం 48 గంటలు ముందుగా పంపిణీ (డెలివరీ ఔట్) ఆదేశాలు ఇవ్వాలి.

మీరు కొనుగోలుచేసిన షేర్లు మీ డీమ్యాట్ ఖాతాలోకి జమకావడంకోసం, మీ తరపున ఆ షేర్లను కొనుగోలుచేసిన బ్రోకర్ ఖాతా నుంచి లబ్ధిదారు (బెనిపిషియర్) ఖాతాలోకి అనుమతించవలసిందిగా డిపాజిటరీ పార్టిసిపెంట్‌కు "డెలివరి ఇన్" ఆదేశాలు ఇవ్వాలి.

**ఇన్వెస్టర్ హక్కులు :**

ఇన్వెస్టర్ కంపెనీ ప్రకటించే అన్ని ప్రయోజనాలను / సమాచారాన్ని పొందగలగడం.

కంపెనీలోని హోల్డింగ్స్ బదలాయింపుల వంటి సేవలను సక్రమంగా పొందడం

ఈక్వీటి హోల్డర్‌గా ఆ కంపెనీ విడుదలచేసి తదుపరి క్యాపిటల్ ఇష్యూలో తాను ఖాతాదురుగా చేరే హక్కు కలిగి వుండడం.

కాంట్రాక్టు ధరలో బ్రోకరేజి 2.5% కు మించకపోవడం

లావాదేవీల ధర బ్రోకేరేజి, సర్వీస్ టాక్స్, ఎస్.టి.టి. విడి విడిగా పేర్కొన్న నిర్ధిష్టమైన ఫారంలో కాంట్రాక్టు నోట్ అందినట్లు బ్రోకర్ నుంచి రశీదు పొందడం.



# 24. ట్రేడింగ్ ఏ పద్ధతిలో చేయాలి ?

ట్రేడింగ్ జరుపుటకు రెండు పద్ధతులు కలవు. మొదటిది ఆన్‌లైన్ ట్రేడింగ్, రెండవది ఆఫ్‌లైన్ ట్రేడింగ్

**ఆన్‌లైన్ ట్రేడింగ్**

ట్రేడింగ్ అనునది కంప్యూటర్, ఇంటర్నెట్ కనెక్షన్ సహాయంతో చేయుటను ఆన్‌లైన్ ట్రేడింగ్ అంటారు. మీరు ఆన్‌లైన్ ట్రేడింగ్ చేయాలి అంటే ముఖ్యంగా కంప్యూటర్, ఇంటర్నెట్ కనెక్షన్ కావాలి. ఒక వేళ మీకు మీరు ట్రేడింగ్ చేయాలి అనుకుంటే మీకు ఆన్‌లైన్ ట్రేడింగ్ ఖాతా తప్పని సరి. ఈ రోజులలో ఇంటర్నెట్ అందరికి అందుబాటులోకి వచ్చినది కావున చాలా మంది ఆన్‌లైన్ ట్రేడింగ్ నందు మక్కువ చూపుతున్నారు. ఆన్‌లైన్ ట్రేడింగ్ ఖాతాను ఎవరికి వారు ట్రేడింగ్ చేసి సామర్థ్యం కలవారు మాత్రమే ప్రారంబిస్తారు.

**ఆన్ లైన్ ట్రేడింగ్‌కు కావాలసినవి**

**ఆన్‌లైన్ ట్రేడింగ్ ఖాతా –** మీరు ఆన్‌లైన్ ట్రేడింగ్ ఖాతాను బ్యాంకు ల వద్ద కాని రిజిష్టర్ బ్రోకర్ ల వద్ద కాని ప్రారంభించాలి.

ఒక కంప్యూటర్ మరియు దానికి ఇంటర్నెట్ కనెక్షన్ కలిగి ఉండాలి. ఈ రోజుల్లో కొంత మంది వ్యక్తులు ఇంటర్నెట్ కేఫ్ లో ట్రేడింగ్ జరుపుతున్నారు. ఎలక్ట్రానిక్ ధరల పతనం కారణంగా కంప్యూటర్లు మార్కెట్‌లో చాలా సరసమైన ధరలకు అందుబాటులో ఉన్నాయి. కావున స్వంతంగా కంప్యూటర్ తీసుకోవడం మంచిది మీకు విద్యుత్ సమస్యలు ఉంటే అపుడు మీరు ఇన్‌వర్టర్ కలిగి ఉండడం మంచిది. ఈ రోజులలో గ్రామీణ ప్రాంతాలలో కూడా సెల్ పోసి నందు GPRS సర్వీస్ కలిగి ఉండి దానిని మీరు కంప్యూటర్ కి కలపడం ద్వారా ఇంటర్నెట్ సౌకర్యం పొందవచ్చు. దాని ద్వారా వచ్చే స్పీడ్ మీకు సరిపోతుంది. GPRS చార్జెస్ కూడా చాలా తక్కువగా ఉన్నాయి.

మీకు ఆన్‌లైన్ ట్రేడింగ్ ఖాతా తెరిచినా తర్వాతా మీకు యూసర్ నేమ్ మరియు పాస్ వర్డ్ ఇవ్వడం జరుగుతుంది. దాని ద్వారా మీరు మీ ఆన్‌లైన్ ట్రేడింగ్ ఖాతా నందు లాగిన్ అయ్యి మీరు స్వయంగా ట్రేడ్ చేసుకోవచ్చు.

మీరు ఎక్కడ ట్రేడింగ్ ఖాతా తెరిచినారో వారు మొదటిలో మీకు సహాయపడగలరు.

మీరు వారి వద్ద ఖాతా తెరిచేముందు వారిని డెమో గురించి అడగండి.

ఒక్కసారి మీరు అనుభవం పొందితే ఇక మీరే మీ ఇంటివద్ద లేదా ఇంటర్నెట్ లో స్వయంగా ట్రేడింగ్ చేసుకోవచ్చు.

## 25. ఆన్‌లైన్ ట్రేడింగ్ యొక్క లాభాలు

మీరు మీ షేర్స్ కొనుగోలు లేదా అమ్మకం కొరకు ఏ బ్రోకర్ పైన కాని, లేదా ఇతరుల మీద ఆధారపడవలసిన పని లేదు.

మీరు మీ కంప్యూటర్ నందు మార్కెట్ ని చూడటం ద్వారా స్వంతంగా మీ సమయానుకూలంగా నిర్ణయం తీసుకోగలరు. ప్రతిసారి మీరు బ్రోకర్‌కి కాల్ చేయాల్సిన అవసరం లేదు.

- మీ బ్రోకర్‌కి ప్రతి నిమిషం మార్కెట్ గురించ మీకు అప్‌డేట్ చేయడం సాధ్యం కాదు. కొన్ని సందర్భాలలో న్యూస్ మార్కెట్ ని ప్రభావితం చేస్తాయి. అటువంటి సందర్భంలో మీకు న్యూస్, మీ బ్రోకర్ తెలియచేసే సమయానికి జరగవలసిన నష్టం జరుగుతుంది. మీ బ్రోకర్ కి మీరు ఒక్కరే కాదు చాలా మంది ఖాతాదారులు ఉంటారు. అదే మీరు ట్రేడింగ్ స్వయంగా ఆన్‌లైన్ ట్రేడింగ్ పద్ధతిలో చేసుకున్నట్లు ఐతే మీ పొజిషన్ నుండి త్వరగా బయటపడవచ్చు.,
- మీరు న్యూస్ మరియు మార్కెట్‌కి సంబంధించిన ఇతర విషయాలు వివిధ వెబ్ సైట్ ల నుండి ఉచితంగా పొందవచ్చు.

- మీరు ఎల్లప్పుడూ ఒక్క విషయం గుర్తుంచుకోవాలి. మార్కెట్‌ని న్యూస్ చాలా ప్రభావితం చేస్తాయి కావున మీరు న్యూస్ విషయంలో ఎప్పటికి అప్పుడు అప్‌డేట్‌గా ఉండాలి.
- మీరు ఆన్‌లైన్ ట్రేడింగ్ నందు వివిధ చార్ట్‌లను చూడడం ద్వారా మీరు మార్కెట్ యొక్క కదలికలను అంచనా వేయవచ్చు ఇది మీకు బ్రోకర్ వద్ద సాధ్యం కాదు.
- మీరు మీ లావాదేవీలకు సంబంధించిన వివరాలను మీ బ్రోకర్ అవసరం లేకుండా మీ కంప్యూటర్ నందు డౌన్ లోడ్ చేసుకోవచ్చు
- మీరు మీ ఖాతా యందు గల అమౌంట్‌ను మరియు లాభ నష్టాలు చూసుకోవచ్చు.

**ఆఫ్‌లైన్ ట్రేడింగ్**

బ్రోకర్ లేదా టెలిఫోన్ సహాయం ద్వారా ట్రేడింగ్ చేయడాన్ని ఆఫ్‌లైన్ ట్రేడింగ్ అని పిలుస్తారు.

ఆఫ్‌లైన్ ట్రేడింగ్ నందు మీరు ఇచ్చిన సూచనల ఆధారంగా మీ తరపున మరొక వ్యక్తి ట్రేడింగ్ చేయవలసి ఉంటుంది. ఆ వ్యక్తిని బ్రోకర్ అంటారు.

బ్రోకర్ మీరు ఇచ్చిన సూచనలను బట్టి మీ తరపున వాటాలను కొనడం మరియు అమ్మడం చేస్తాడు. ఆఫ్‌లైన్ ట్రేడింగ్ లో మీకు కంప్యూటర్ మరియు ఇంటర్నెట్ కనెక్షన్ అవసరం లేదు.

# 26. బ్రోకరేజ్ మరియు టాక్సులు లెక్కించే విధానం తెలుసుకోండి

ఇక్కడ మనం ఇంట్రా డే ట్రేడింగ్ మరియు డెలివరీ ట్రేడింగ్ నందు బ్రోకరేజ్ మరయు టాక్సులు లెక్కించే విధానాన్ని చూద్దాం.

ప్రస్తుతం మార్కెట్ నందు బ్రోకరేజ్ గరిష్టంగా కొనుగోలు నందు 0.05% అమ్మకం నందు 0.05% కలదు

**ఇంట్రా డే ట్రేడింగ్ నందు బ్రోకరేజ్ మరియు టాక్సులు లెక్కించే విధానం.**

**టాక్సులు**

సర్వీసు టాక్సు బ్రోకరేజ్ మీద 10.30%

యస్.టి.టి. ( సెక్యూరిటీ ట్రాన్సాక్షన్ టాక్స్) 0.025% అమ్మకం పై మాత్రమే చెల్లించాలి అనగా మీరు షేర్లు అమ్మినప్పుడు మాత్రమే చెల్లించవలసి ఉంటుంది.

స్టాంప్ డ్యూటి 0.002% ఇది మొత్తం టర్నోవర్ పై చెల్లించాలి

రెగ్యులేటరీ చార్జీలు 0.004% మొత్తం టర్నోవర్ న చెల్లించవలసి ఉంటుంది.

ఒక ఉదాహరణ తీసుకొని బ్రోకరేజ్ మరియు టాక్సులు లెక్కించే విధానం ఎలా అర్థం చేసుకోవాలో తెలుసుకుందాం.

ఉదాహరణకు మీరు 100 డి.ఎల్.ఫ్ షేర్లు రూ.315 వద్ద కొనుగోలు చేస్తే మీ మొత్తం కొనుగోలు విలువ రూ.315 × 100 = రూ.31500 అవుతుంది

ఇప్పుడు బ్రోకరేజి మరియు టాక్సులు లెక్కించు విధానం

మీ అమ్మకం విలువ

రూ.31,500 ( రూ. 315 × 100)

బ్రోకరేజ్ చార్జి

రూ.31,500 పైన రూ.9.45 వస్తుంది ఇక్కడ బ్రోకరేజి చార్జ్ 0.03%

సర్వీసు టాక్సు

సర్వీసు టాక్సు బ్రోకరేజ్ పైన మాత్రమే వసూలు చేస్తారు. అనగా బ్రోకరేజ్ రూ.9.45 పై సర్వీసు టాక్సు 10.30% చొప్పున రూ. 0.98 అవుతుంది

మీరు కొనుగోలు వైపు చెల్లించవలసిన మొత్తం చార్జీలు రూ.9.45 + రూ.0.98 = రూ.10.43.

ఇప్పుడు మనం అమ్మకం వైపు చెల్లించవలసిన బ్రోకరేజ్ మరియు టాక్సులు లెక్క కడదాం.

మీరు మీ యొక్క 100 డిఎల్ఫ్ షేర్లు రూ. 316 అమ్మినట్లు ఐతే మీ అమ్మకం విలువ రూ.31,600 (రూ.316 × 100) అవుతుంది

బ్రోకరేజి చార్జ్

31600 పైన 0.03% చొప్పున బ్రోకరేజ్ రూ.9.48 అవుతుంది

సర్వీసు టాక్సు బ్రోకరేజ్ రూ.9.48 పై రూ.0.98 అవుతుంది

యస్.టి.టి. (సెక్యూరిటీ ట్రాన్సాక్షన్ టాక్స్) 0.025% అమ్మకం విలువ పై మాత్రమే లెక్కిస్తారు ఇక్కడ అమ్మకం విలువ రూ. 31600 పై యస్.టి.టి. రూ.7.90

ఇప్పుడు మీరు అమ్మకం వైపు చెల్లించవలసిన మొత్తం చార్జీలు మొత్తం = బ్రోకరేజి + సర్వీసు టాక్సు + యస్.టి.టి. =రూ.9.48%+ రూ. 0.98 + రూ. 7.90 = రూ. 18.36

మీరు కొనుగోలు మరియు అమ్మకం ద్వారా చెల్లించవలసిన బ్రోకరేజ్ మరియు టాక్సులు రూ. 10.43 (కొనుగోలు)+ రూ. 18.36 (అమ్మకం) = రూ. 28.79.

ఇది కాకుండా మీరు టర్నోవర్ పైన చెల్లించ వలసిన స్టాంప్ డ్యూటీ, రెగ్యులేటరీ చార్జీలు, ఎంతో చూద్దాం మొత్తం టర్నోవర్ అనగా కొనుగోలు మరియు అమ్మకం విలువ ఇది రూ. 31.500 + రూ. 31,600 = 63100

స్టాంప్ డ్యూటీ 0.002% మరియు రెగ్యులేటరీ చార్జీలు 0.004% ఇవి రెండు కలుపగా 0.006% అవుతుంది

కాబట్టి టర్నోవర్ మొత్తం మీద ( రూ. 63100) స్టాంప్ ట్యూటీ మరియు రెగ్యులేటరీ చార్జీ కలిపి 3.8 రూపాయలు వరకు వస్తుంది.

కాబట్టి మీరు బ్రోకరేజి మరియు అన్ని టాక్సులు సహా చెల్లించవలసిన మొత్తం రూపాయలు రూ. 2879+రూ. 3.8 = రూ. 32.59

మీరు 100 డి ఎల్ ఫ్ షేర్లు రూ. 315 కు కొని రూ. 316 కు అమ్మగా మీకు వచ్చిన మొత్తం లాభం రూ. 316 - రూ. 315 = రూ 100 దానిలో నుండి బ్రోకరేజి మరియు అన్ని టాక్సులు రూ. 32.59 తీసివేయగా మీ నికర లాభం రూ. 100 - రూ. 32.59 = రూ. 67.41

## డెలివరీ ట్రేడింగ్ కొరకు బ్రోకరేజ్ మరియు టాక్సులు లెక్కించే విధానం

డెలివరీ ట్రేడింగ్ లో బ్రోకరేజ్ మరియు టాక్సులు లెక్కించే పద్ధతి పై విధంగానే ఉంటుంది కాని సెక్యురిటీ ట్రాన్సాక్షన్ టాక్స్ ఉండదు. అంతే కాకుండా మీరు మీ డీమ్యాట్ ఖాతా నుండి షేర్లు అమ్మినట్లు ఐతే డిపి చార్జీలు కూడా చెల్లించవలసి ఉంటుంది.

# 27. మార్జిన్ ట్రేడింగ్

మార్జిన్ ట్రేడింగ్ అనగా మీ వద్ద ఉన్న అమౌంట్ కు అదనగా బ్రోకర్ ఇచ్చే అమౌంట్ తో ట్రేడింగ్ చేయుటను మార్జిన్ ట్రేడింగ్ అంటారు. ఈ మార్జిన్ ఇవ్వటం అనునది బ్రోకర్ పై ఆధారపడి ఉంటుంది కొందరు బ్రోకర్లు 3 నుండి 4 రెట్లు ఇస్తారు. మీ ట్రేడింగ్ ఖాతాలో 25000 రూపాయలు ఉంటే మీ బ్రోకర్ మీకు 4 రెట్లు మార్జిన్ అందిస్తే అప్పుడు మీరు ఒక లక్ష రూపాయల వరకు ట్రేడింగ్ చేయవచ్చు. మార్జిన్ అమౌంట్ తీసుకోవడంతో మీ దగ్గర గల తక్కువ డబ్బుతో అధిక షేర్లు కొనవచ్చు. మీరు మార్జిన్ అమౌంట్ వాడడం వల్ల మీరు మీ ట్రేడింగ్ నందు లాభం వచ్చిననూ, రాకున్నను మీ పొజిషన్ ఆ రోజు మార్కెట్ ముగిసే సమయానికి తప్పనిసరిగా తీసివేయవలెను. మీరు మార్జిన్ ఉపయోగించక పోతే మీ షేర్లు ఒక వేళ నష్టాలలో ఉంటే వాటిని మీరు అలాగే అట్టిపెట్టుకొని మీ ఇష్టం వచ్చినప్పుడు అమ్ముకోవచ్చు. మార్కెట్ లోకి కొత్తగా వచ్చిన వారు చాలా కొద్ది మొత్తం ఉపయోగించి మార్జిన్ ట్రేడింగ్ నందు కొంత అనుభవం వచ్చిన తర్వాతనే ప్రవేశించాలి.




– పెట్టుబడి అనేది చాలా సాధారణమైనది. కాని, సులభమైనది మాత్రంకాదు

- Warren Buffet

# 28. బ్రేకింగ్ న్యూస్ నందు ఎలా ట్రేడ్ చేయాలి?

సాధారణంగా మార్కెట్ లేదా షేర్ న్యూస్ నందు ఏ విధంగా ప్రభావితం అవుతుందో చూద్దాం

**కంపనీని సొంత చేసుకోవడం**

సాధారణంగా ఏ కంపనీని సొంతం చేసుకోవాలి అనుకుంటారో ఆ కంపనీ యొక్క షేర్ ధర పెరుగుతుంది. ఎందుకంటే ఆ కంపనీ కొనుటకు ఆ కంపెనీ యొక్క మార్కెట్ షేరు ధరకంటే అధిక ధర చెల్లించి ఆ కంపనీ కొనుగోలు చేస్తారు కాబట్టి. కొనాలి అనుకుంటున్న కంపని యొక్క షేర్ ధర తగ్గుతుంది. కొన్ని రోజుల క్రింద జరిగిన ICICI bank , bank of rajasthanను తనలో కలిపి వేసుకుంటుంది అని న్యూస్ వచ్చినప్పుడు సొంతం చేసుకుంటున్న ICICI bank 4% డౌన్ అయినది. సొంతం అవుతున్న bank of rajasthan 20% పెరగడం జరిగినది.

**వ్యూహాత్మక పెట్టుబడిదారు**


తరచుగా కొన్ని కంపెనీలు ప్రవైటు ఈక్వీటి పెట్టుబడిదారులు లేదా మ్యూచువల్ ఫండ్‌లకు వాటాలను జారీ చేయడం ద్వారా నిధులను పెంచుకుంటాయి. అలాంటి వ్యూహాత్మక పెట్టుబడిదారులు కొన్ని సమయాల్లో ఒక సంస్థలో 5-10% వాటాను కొనుగోలు చేస్తారు వీరు ఏ ధర వద్ద ఐతే వాటాను కొనుగోలు చేసారో ఆ ధర కంటె దిగువనకు ఆ కంపెనీ షేర్ పడిపోదు అని భావిస్తారు. కావున తగిన హోంవర్కు చేసి మీరు ఆ కంపెనీ షేర్ కొనుటకు ఆలోచించుకోవచ్చు. ఎవరైనా డి.ఎల్.ఫ్ కంపెనీ నందు 5-10% వాటాను రూ. 250 వద్ద కొనుగోలు చేస్తున్నారు అంటే ఆ షేరు ధర భవిష్యత్తులో అంతకంటే క్రిందకు దిగజారాదు అని ఒక నమ్మకం.

# 29. బోనస్ మరియు స్టాక్ విభజన

బోనస్ షేర్లు అనునది కంపనీ తన యొక్క వాటాదారులకు తన వద్ద ఉన్న మిగులు నిధుల నుండి ఇస్తుంది. ఒక కంపనీ బోనస్ షేర్లు ఇస్తుంది అంటే ఆ కంపెనీ యొక్క పని తీరు చాలా బాగుంది అని అర్థం. బోనస్ షేర్లు ఇవ్వడం వలన షేర్ ధరలో సర్దుబాటు జరుగుతుంది. బోనస్ షేర్లు మీ డీమ్యాట్ ఖాతా లో జమ కావడానికి కొంత సమయం పడుతుంది మంచి పనితీరు కనబరుస్తున్న కంపనీలు బోనస్ షేర్లు ఇస్తుంటాయి. కొన్ని సమయాలలో కంపనీలు మార్కెట్ లో అధిక లిక్విడిటీ కలుగ చేయుటకు ఆ కంపెనీ యొక్క షేరుని విభజిస్తాయి దాని వలన ఫేస్ వాల్యు తగ్గిపోతుంది.

## ప్రత్యేక డివిడెండ్

కొన్ని కంపెనీలు తమ వాటాదారులకు బహుమతి ఇవ్వడం కొరకు ప్రత్యేక డివిడెండ్‌ను ప్రకటిస్తాయి అనగా ఆ కంపెనీలు మంచి పనితీరు కనబరుస్తున్నట్లు.




నేను వారంతరాలను ద్వేషిస్తాను. ఎందుకంటే, అప్పుడు స్టాకు మార్కెట్ ఉండదు కాబట్టి -Rene Rivkin

# 30. రైట్ ఇష్యూ

కొన్ని సార్లు కంపెనీలు తమ వాటాదారులకు మార్కెట్ రేటు కంటే కొంత తగ్గింపుతో షేర్లు ఇవ్వజూపుతాయి. దీనినే రైట్ ఇష్యూ అంటారు. కంపెనీలు కొన్ని సార్లు కొత్త షేర్లు జారీ చేయాలి అనుకునే సమయంలో ఐ.పి.ఓ. కు వెళ్ళకుండా తమ పాత వాటాదారులకు మాత్రమే ఈ రైట్ ఇష్యూ చేస్తాయి. ఒక కంపెనీ షేరు ధర మార్కెట్‌లో 200 రూపాయలు ఉంటే, కంపెనీ మీకు 180 రూపాయలకు అందించవచ్చు. మీరు ఇప్పటికి ఉన్న వాటాదారు కనుక మీకు మార్కెట్ రేటు కంటే తక్కువ రేటు వద్ద మరింత వాటాలను పొందే అవకాశం కలుగుతుంది ఈ రైట్ ఇష్యూ షేర్లు మీకు కంపెనీ బోనస్ షేర్ల వలె ఉచితంగా ఇవ్వడం లేదు. కంపెనీ రైట్స్ ఇష్యూ కు ఎందుకు వస్తున్నదో తెలుసుకోవడానికి ప్రయత్నించండి. సంస్థ తన వ్యాపార ప్రణాళిక లేదా విస్తరణ కోసం నిధుల సేకరణ జరిపితే భవిష్యత్తు లో షేరు ధర పెరిగే అవకాశం ఉంటుంది. ఒక వేళ మీకు రైట్ ఇష్యూ నందు పాల్గొనడం ఇష్టం లేక పోతే రికార్డ్ డేట్ కంటే ముందు అమ్మివేయడం మంచిది. లేదా రైట్ ఇష్యూ ని తిరస్కరించండి.

# 31. బై బ్యాకు మరియి డిలిస్టింగ్

ఒక సంస్థ మార్కెట్ నుండి వారి స్వంత వాటాలను తిరిగి కొనుగోలు చేసినదో దానిని బై బ్యాకు అంటారు. ఈ బై బ్యాకు ను కంపెనీలు ఓపెన్ మార్కెట్‌లో లేదా తమ వాటాదారులనుండి మార్కెట్ ధరకంటే కొంత ప్రీమియం చెల్లించి కొనుగోలు చేస్తారు. తమ సంస్థ యొక్క షేర్ ధర మార్కెట్‌లో అతి తక్కువగా ఉన్నది అని భావించినప్పుడు. మార్కెట్లో షేరు ధర యొక్క పతనాన్ని అడ్డుకట్ట వేయడానికి, ప్రమోటర్లు కంపెనీలో తమ వాటా పెంచుకొనుటకు బై బ్యాకు చేస్తారు మంచి ప్రీమియంతో షేర్లు బై బ్యాకు చేయడం వలన మార్కెట్‌లో షేరు ధర కూడా పెరుగుతుంది.

ఒక కంపెనీ యొక్క షేరు ధర మార్కెట్ నందు రూ. 100 ఉంటే రూ. 20 ప్రీమియం తో రూ. 120 వద్ద బై బ్యాకు చేయడం వలన మీరు మీ షేరు మార్కెట్‌లో అమ్మిన దాని కంటే రూ. 20 అధికంగా పొందుతున్నారు.

స్టాక్ ఎక్స్చేంజ్ సాధారణంగా తమ షేర్లను లిస్టు చేసే కంపెనీలకు కొన్ని నియమాలు విధిస్తుంది. అవి వాటాదారులు నిర్దిష్ట సంఖ్యలో ఉండటం, వాటాకి కనీసం ధర, మరియు కనీస మార్కెట్ కాపిటలైజేషన్ కలిగి ఉండాలి. ఏ సమయంలోనైనా కంపెనీ ఈ ప్రమాణాలలో ఒకటి విఫలమైతే ఆ కంఎనీ స్టాక్ ఎక్స్చేంజ్ నుండి తొలగించడం జరుగుతుంది. దీనినే డి లిస్టింగ్ అంటారు సాధారణంగా కంపెనీలు తీవ్రమైన నిబంధనల ఉల్లంఘనలకు పాల్పడినప్పుడు డిలిస్టింగ్ చేయడం జరుగుతుంది.

# 32. బ్లాక్ డీల్ మరియు బల్క్ డీల్

సెక్యూరిటీస్ అండ్ ఎక్స్చేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా ప్రకారం ఒక బ్లాక్ డీల్ ఐదు లక్షల వాటాలను లేదా కనీసం 5 కోట్ల రూపాయల విలువ కలిగిన లావాదేవీ స్టాక్ ఎక్స్చేంజ్ యొక్క ప్రత్యేక విండో ద్వారా రెండు పార్టీల మధ్య జరుగుతుంది దీనినే బ్లాక్ డీల్ అంటారు.

సెబి రూలు ప్రకారం బ్లాక్ డీల్ ఒప్పందాలను ప్రతిరోజు బహిర్గతం చేయడం స్టాక్ బ్రోకర్లకు తప్పనిసరి. ఈ బ్లాక్ డీలు అనేది ట్రేడింగ్ ప్రారంభం ఐన మొదటి 35 నిమిషాలు మాత్రమే అందుబాటులో ఉంటుంది.

**బల్క్ డీల్**

బల్క్ డీల్ ట్రేడింగ్ జరిగే ఏ సమయంలో ఐనా జరగవచ్చు. బల్క్ డీలు అనేది ఒక క్లయింట్ కోడ్ కింద ఒక్కటి లేదా అంతకంటే ఎక్కువ ట్రాన్సాక్షన్స్ ద్వారా జరుగుతుంది. ఒక కంపెనీలో గల షేర్లలో 0.5 శాతం కంటే ఎక్కువ కొనుగోలు జరిగితే దానిని బల్క్ డీలు అంటారు.

సాధారణంగా విదేశీ సంస్థాగత పెట్టుబడిదారులు, సంస్థాగత పెట్టుబడిదారులు, మ్యూచువల్ ఫండ్లు, వివిధ ఆర్థిక సంస్థలు, భీమా సంస్థలు మరియు బ్యాంకులు మొదలగునవి ఈ డీల్స్ చేస్తుంటాయి.

# 33. ఫేస్ వాల్యూ మరియు మార్కెట్‌కి వాల్యూకి గల తేడా

ఐ.పి.ఓ. నందు షేర్లు జారి చేసే సమయంలో ఫేస్ వాల్యూని కంపెనీ నిర్ణయించుతుంది. దీనిని మీకు దరఖాస్తు పత్రంలో వెల్లడి చేస్తారు. ఫేస్ వాల్యూకి మార్కెట్ వాల్యుతో ఎలాంటి సంబంధం లేదు. మార్కెట్ వాల్యు చాలా కారణాలతో మారుతుంది. ఫేస్ వేల్యూ అనేది కేవలం స్టాక్ విభజన సమయంలో మాత్రమే మారుతుంది.

# 34. మార్కెట్లో సర్క్యూట్ అంటే ఏమిటి ?

మార్కెట్ లో ఒక ట్రేడింగ్ సెషన్ లో ఒక్క స్టాక్ పెరుగుటకు లేదా పతనానికి కళ్ళెం వేయుటను సర్క్యూట్ అంటారు. ఉదాహరణ కు నిన్న ఒక్క షేరు ముగింపు ధర 100 ఐతే, ఆ షేరుపై 10% సర్క్యూట్ ఉంటే ఈ రోజు ఆ షేరు ధర 110 రూపాయల కంటే పైకి వెళ్ళడానికి వీలు లేదు. దీనిని అప్పర్ సర్క్యూట్ అంటారు ఒక వేళ దానిలో పతనం జరిగితే 90 రూపాయల కంటె క్రిందకు వెళ్ళడానికి వీలు లేదు దానిని లోయర్ సర్క్యూట్ అంటారు. అప్పర్ సర్క్యూట్ లో షేర్లను అమ్మడానికి మాత్రమే వీలు అవుతుంది. కొనడానికి వీలు కాదు లోయర్ సర్క్యూట్ నందు కొనడానికి మాత్రమే వీలవుతుంది. అమ్మడానికి వీలు కాదు. ఈ సర్క్యిట్ డిరివేటివ్స్ లో ఉన్న షేర్లకు వర్తించదు.

స్టాక్‌లకు సర్క్యూట్ ఉన్నట్లుగానే ఇండెక్స్‌లగు సెన్సెక్స్ మరియు నిఫ్టీ లకు కూడా సర్క్యూట్ ఉంది. వీటికి మూడు రకాల సర్క్యూట్‌లు గలవు. అవి 10%, 15%. 20% ఈ సర్క్యూట్ లిమిట్‌లను మార్కెట్ పెరుగుతున్న సమయంలో లేదా పతనం అవుతున్న సమయంలో వాడతారు.

సెన్సెక్స్ లేదా నిఫ్టీ 10% 1.00pm లోపు పతనం జరిపితే మార్కెట్‌లో ఒక గంట ట్రేడింగ్ ఆపడం జరుగుతుంది. ఒక వేళ 1.00pm తర్వాత కానీ 2.30pmలోపు కాని 10% లోపు పతనం జరిగితే అర్ధం గంట ట్రేడింగ్ ఆపడం జరుగుతుంది.

సెన్సెక్స్ లేదా నిఫ్టీ 15% 1.00pm లోపు పతనం జరిగితే మార్కెట్‌లో రెండు గంటలు ట్రేడింగ్ ఆపడం జరుగుతుంది. 1.00 pm తర్వాత కానీ 2.00 pmలోపు జరిగితే ఒక గంట ట్రేడింగ్ ఆపడం జరుగుతుంది 2.00pm తర్వాత జరిగితే ఇక ఆ రోజు ఎలాంటి ట్రేడింగ్ ఉండదు.

సెన్సెక్స్ లేదా నిఫ్టీలో 20% పతనం ఎప్పుడు జరిగిన ఇక ఆ రోజు ట్రేడింగ్ ఏది ఉండదు.

# 35. బడ్జెట్ అంటే ఏంటి?

బడ్జెట్ అంటే ప్రభుత్వ సంవత్సరిక రాబడి, వ్యయముల అంచనా. అవసరమైన అంశాల ఖర్చు మొత్తానికి బడ్జెట్ కేటాయించడంజ. ఇదే విధంగా ప్రతి కుటుంబంలోను ఆ కుటుంబపు పెద్ద బడ్జెట్‌ను రూపొందించుకుంటుంటారు. అది వారానికి ఒకసారి, నెలసరి, సంవత్సరానికి అవసరమైన వస్తువుల కొనుగోలు, ఖర్చులు, రాబడి తదితరాలు చూసుకోవడమే బడ్జెట్. మన భారతదేశంలో ప్రతి ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ నెల 1 నుండి మార్చి నెల 31 వరకు ఉంటుంది. ఈ పన్నెండు నెలల కాలంలో ప్రభుత్వ ఆదాయం, రాబడి, ఖర్చులు పెట్టుబడులు, తదితర అంశాలపై బడ్జెట్‌లో చర్చిస్తారు. అలాగే ప్రభుత్వోద్యోగులు, పరిశ్రమలు, ప్రజలకు అందజేయాల్సిన సేవలకుగాను ఖర్చులు తదితరాలపై బడ్జెట్‌లో రూపకల్పన చేస్తుంటారు.

కేంద్ర ప్రభుత్వం సమర్పించే బడ్జెట్‌లో దేశంలో ప్రభుత్వానికి చెందిన పలు కంపెనీలు, ప్రభుత్వ సేవల ద్వారా వచ్చే ఆదాయం, వివిధ పన్నులు, రెవెన్యూ శాఖల నుంచి వచ్చే ఆదాయంపై కేంద్ర ఆర్థిక మంత్రి పలువురు ఆర్థిక నిపుణులతో సుదీర్ఘంగా చర్చించి బడ్జెట్‌ను రూపొందిస్తారు. బడ్జెట్ అనేది ప్రభుత్వ ఆర్థిక విధానాల స్థితిగతులను తెలుపుతుంది. కేంద్ర ఆర్థిక శాఖామంత్రి లోకసభలో ప్రవేశపెట్టే సాధారణ వార్షిక బడ్జెట్‌లో వచ్చే ఆర్థిక సంవత్సరంలో ఏయే రంగాలకు ఖర్చులు చేయాలని ప్రభుత్వం నిర్ణయిస్తుంది. కేంద్ర ప్రభుత్వం తరపున కేంద్ర ఆర్థిక శాఖామంత్రి సాధారణ వార్షిక బడ్జెట్ ఫిబ్రవరి చివరి పని దినంన లోక్‌సభలో ప్రవేశపెడతారు. బడ్జెట్‌ను లోక్‌సభ ఆమోదించిన తర్వాత ఇది ఏప్రిల్ నెల 1 నుంచి అమలులోకి వస్తుంది. బడ్జెట్ నందు ప్రకటించే రాయితీలు లేదా కొత్త విదించే పన్నులు మొదలగునవి మార్కెట్‌ని ప్రభావితం చేస్తాయి. సాధారణంగా బడ్డెట్ ముందు బడ్జెట్ నుండి సానుకూల వార్తలు వెలువడుతాయి అనే ఆశతో మార్కెట్ నందు ర్యాలి ఉంటుంది.

# 36. ద్రవ్యోల్బణం అంటే ఏమిటి ?

ద్రవ్యోల్బణం అంటే ద్రవ్యం విలువ తగ్గిపోవడం సరకుల విలువ అధికంగా ఉన్నప్పుడు ఏర్పడే స్థితిని ద్రవ్యోల్బణం లేదా ఇన్ఫ్లేషన్ అంటారు. నిపుణులు చెప్తున్నట్లు ద్రవ్యోల్బోణం సూచీ పెరిగినప్పుడు ధరలు పెరుగుతాయి. మన ఆర్థిక వ్యవస్థలో ద్రవ్యోల్బణం రేటులెక్కించేందుకు టోకు ధర సూచిక ( ద్రవ్యోల్బణ రేటు) ఉపయోగిస్తారు.

మీరు 1980 లో కిలో రైస్ 10 రూపయలు పెట్టి కొనుగోలు చేస్తే నేడు అదే కిలో రైస్ ధర 30 రూపాయలు. కావున ద్రోవ్యోల్బణం పెరిగితే డబ్బు తక్కువ వస్తువులు మరియు సేవలను కొనుగోలు చేయగలుగుతుంది. ద్రవ్యోల్బణం పెరుగుతున్న కొలది డబ్బు విలువ తగ్గడం జరుగుతుంది.

ఈ రోజు మీరు రూ. 100 రూపాయల పెట్టుబడి 6%నకు పెట్టి ఉంటే అప్పుడు మీరు సంవత్సరం చివరికి తిరిగి రూ. 106 పొందుతారు. ద్రవ్యోల్బణం రేటు 8% ఉంటే (ఉదాహరణకు) అప్పుడు నేడు రూ. 100 ఖరీదు గల ఒక వస్తువు సంవత్సరం తరువాత రూ. 108 ఉంటుంది. కాబట్టి మీరు నేడు రూ. 100 తో కొనుగోలు చేయగలిగిన వస్తువును ఒక సంవత్సరం తరువాత రూ. 108 తో కొనుగోలు చేయగలరు. కనుక ఎప్పుడు కూడా మీ పెట్టుబడి మీద రాబడి ద్రవ్యోల్బణం రేటు కంటే అధికంగా ఉండాలి.

ఇప్పుడు 25 సంవత్సరాలు ఉన్న వ్యక్తి తన రిటైర్మెంట్ 65 సంవత్సరాల వయస్సు ఉన్నప్పుడు తీసుకొని సాధారణ జీవితం గడపాలి అనుకొంటే ఇప్పుడు ఆ వ్యక్తి సాధారణ జీవితం గడపడానికి నెలకు రూ. 1000 సరిపోతే ద్రవ్యోల్బణం 3% ఉంటే అదే వ్యక్తికీ మరుసటి సంవత్సరానికి రూ. 1030 కావలసి ఉంటుంది. ద్రవ్యోల్బణం 3% స్థిరంగా ఉంది అనుకుంటే మూడవ సంవత్సరానికి రూ. 1060.90 కావలసి ఉంటుంది. అదేవిధంగా రిటైర్మెంట్ 65 సంవత్సరాల

నాటికి ద్రవ్యోల్బణం 3% స్థిరంగా ఉంది అనుకుంటే అప్పుడు మీకు నెలకు కావలసిన మొత్తం రూ. 3262. ఒక వేళ ద్రవ్యోల్బణం కనుక పెరిగినట్టు ఐతే కావలసిన మొత్తం కూడా పెరుగుతుంది. అందుకే ఎప్పుడు కాని మన పెట్టుబడి మీద రాబడి ద్రవ్యోల్బణం కంటే అధికంగా వచ్చేలా చూసుకోవాలి.

ద్రవ్యోల్బణ రేటు పెరిగితే దానితో పాటు వడ్డీ రేట్లు పెరుగుతాయి. వడ్డీ రేట్లు పెరిగితే కార్పోరేట్ సంస్థల నిర్వహణ వ్యయం అధికమవుతుంది. లాభాదాయకత తగ్గుతుంది. షేర్లతో పోలిస్టే సురక్షితమైన బ్యాంకు డిపాజిట్లు, బాండ్లపై వడ్డీ రేట్లు పెరుగుతాయి. ఎక్కువ మంది వీటిపైనే మొగ్గు చూపుతారు. ఎక్కువ మంది షేర్ల విక్రయానికి పరుగుపడితే ధరలు పతనం అవుతాయి. ఏ షేరు కొన్నా ద్రవ్యోల్బణ రేటును మించి రాబడి వస్తుందనుకుంటే పొరపాటే. మంచి రాబడి వృద్ధి ఉన్న షేర్లను ఎంచుకుంటేనే ద్రవ్యోల్బణం ప్రభావాన్ని ఎదుర్కోగలం.

ఏటేటా పెరుగుతున్న ద్రవ్యోల్బణ పరిస్థితులను లెక్కలోకి తీసుకొంటే మనం ఈ రోజు కోటి రూపాయలు అనుకుంటున్న మొత్తం ఇరవై సంవత్సరాల తర్వాత దాదాపు ముప్పై లక్షలతో సమానం అది ముప్పై సంవత్సరాల తర్వాత అటుఇటుగా పదహారు లక్షలతో సమానం ఇది ద్రవ్యోల్బణం యొక్క ప్రభావం.



# 37. స్టాక్ విభజన (Stock split)

స్టాక్ విభజన వలన అధిక ముఖ విలువ గల షేరును తక్కువ ముఖ విలువ గల షేరుగా మార్చడం

ఇది ఒక రూ.20 ల నోటును రెండు రూ. 10 నోట్స్ గా మార్చడం ఒక స్టాక్ విభజన వలన ఒక కంపెనీ లో వాటాల సంఖ్య పెరుగుతుంది. కాని కంపెనీ కాపిటలైజేషన్ ఎలాంటి మార్పు ఉండదు.

స్టాక్ విభజన చేయడానికి ముఖ్య కారణం స్టాక్ యొక్క ధర మార్కెట్ లో అధికంగా ఉన్నది అని భావించడమె సాధరణంగా రిటైల్ వాటాదారులు స్టాక్ ధర రూ.400 వద్ద ఉన్నప్పటికంటే రూ. 100 వద్ద ఉన్నప్పుడే ఆ కంపెనిలో అధిక వాటాలు కొనుగోలు చేస్తారు.

స్టాక్ విభజన అనేది 2 for 1, 3 for 1, 3 for 2, or 4 for 1 నిష్పత్తిలో ఏవిధంగా నైన ఉండవచ్చు.

మీరు స్టాక్ విభజన నుండి లాభం పొందాలి అనుకుంటే రికార్డ్ తేదీ ముందు ఆ స్టాక్స్ కొనుగోలు చేయాలి.

సంస్థ ప్రకటించిన రికార్డు తేదీ కంటే ముందు మీరు ఆ స్టాక్స్ కొనుగోలుచేసి ఉంటే అప్పుడు మీకు స్టాక్ విభజన అర్హత ఉంటుంది.

# 38. స్టాక్ విభజన మరియు బోనస్ మధ్య తేడా ?

చాలా మందిని ఈ ప్రశ్న వేధిస్తుంది. స్టాక్ విభజన మరియు బోనస్‌ల మధ్య తేడా తెలియక చాలా మంది తికమకపడుతుంటారు. ఒక్క షేర్ రూ. 100 వద్ద ట్రేడ్ అవుతుంది. అనుకోండి ఆ కంపెనీ తన షేర్ హోల్డర్‌కు 1:1 బోనస్ ప్రకటించడం లేదా షేరు ని రెండుగా విభజిస్తే దాని తర్వాత ఆ షేర్ మార్కెట్ నందు రూ. 50 గా ట్రేడ్ అవుతుంది. లేదా మార్కెట్లో ఉన్న పరిస్థితుల ఆధారంగా అది రూ. 40 లేక రూ. 60 వద్ద కూడా ట్రేడ్ కావచ్చు. రెండు సందర్భాలలో కూడా షేర్ల సంఖ్య రెట్టింపు అవుతుంది. నికర విలువ కూడా ఒకే రకంగా ఉంటుంది.

స్టాక్ విభజన వలన అధిక ముఖ విలువ గల షేరును తక్కువ ముఖ విలువ గల పేరుగా మార్చడం

ఇది ఒక రూ. 20 ల నోటును రెండు రూ. 10 నోట్స్‌గా మార్చడం ఒక స్టాక్ విభజన వలన ఒక కంపెనీలో వాటాలను సంఖ్య పెరుగుతుంది. కాని కంపెనీ కాపిటలైజేషన్ ఎలాంటి మార్పు ఉండదు.

ముఖ్యమైన తేడా ఏమిటి అనగా ఫేస్ వాల్యూలో తేడా బోనస్ ఇష్యూ నందు ఫేస్ వాల్యూ లో ఎలాంటి తేడా ఉండదు. కాని విభజన నందు ఫేస్ వాల్యు కూడా విభజించబడుతుంది.

ఉదాహరణకు ఇటివల RIL 1:1 బోనస్ ప్రకటించారు. అనుకుంటే దాని ఫేస్ వాల్యూ 10 రూపాయలు అలాగే ఉంటుంది. కాని షేరు ధర మాత్రం సగము అవుతుంది. RILఒక వేళ విభజన జరిపి ఉంటే దాని ఫేస్ వాల్యూ రూ. 5 అవుతుంది మరియు

షేరు ధర కూడా సగము అవుతుంది.

స్టాక్ విభజన మరియు బోనస్ కారణంగా అధిక ధరతో ఉన్న స్టాక్స్ మార్కెట్ లో తక్కువ రేట్లు వద్ద అందుబాటులో

ఉంటుంది దానితో చిన్న ఇన్వెస్టర్లు సులభంగా తక్కువ ధర వద్ద స్టాక్స్ కొనుగోలు చేయగలుగుతారు తక్కువ ధర వద్ద అధిక కొనుగోలు జరగడం వలన స్టాక్ ధర పైకి వెళ్ళే అవకాశం ఉంది.

## 39. రికార్డ్ తేది మరియు Ex తేది ల మధ్య తేడా ఏమిటి?

భారత మార్కెట్లలో రికార్డ్ తేది మరచిపొండి.

Ex తేది మాత్రం తప్పక గుర్తుంచుకోండి. ఎందుకు? సాధారణంగా Ex తేది రికార్డు తేది కంటే 1-2 డేస్ ముందు ఉంటుంది.

Ex తేది న లేదా ముందుగా మాత్రమే మీరు షేర్లు కొని ఉంటే మాత్రమే. బోనస్ / స్ప్లిట్ / డివిడెండ్ కు అర్హత పొందగలరు కావున మీ సౌలభ్యం కొరకు రికార్డ్ తేది మరచిపోండి Ex తేది మాత్రం తప్పక గుర్తుంచుకోండి




ఒక సెక్టార్ యొక్క అన్ని స్టాక్స్ ఒకసారి ట్రేడ్ చేయవద్దు

# 40. స్టాక్ మార్కెట్ ట్రేడింగ్ లో సెవెన్ మిస్టిక్స్

నాలెడ్జ్ లేకపోవటం మరియు ప్రణాళిక లోపం. కొంత మంది ప్రజలు ఏప్రయత్నం లేకుండా స్టాక్ మార్కెట్‌లో విజయవంతంగా డబ్బులు సాధించాలి అనుకొంటారు. కనీసం వారు స్టాక్ మార్కెట్‌పై సరియైన పరిజ్ఞానం కూడా పెంపొందించు కోవడానికి ప్రయత్నించరు. ఇది స్టాక్ మార్కెట్ క్లాసు లకు హాజరు కావడం లేదా స్టాక్ మార్కెట్‌కు సంబంధించన పత్రికలూ, పుస్తకాలు చదవడం వలన సాధ్యపడుతుంది. పది రూపాయల కిలో టమాట కొనేటప్పుడు దానిలో మంచివి ఏరుకొనుటకు ఐదు నిమిషాలు కేటాయిస్తున్నాము. కాని షేర్లకు సంబంధించిన సమాచారం సేకరించడం దానిని విశ్లేషించే సామర్థ్యం పెంపొందించుకోవడం చేసు కొనుటకు సమయం కేటాయించరు. ఏదేని ఒక్క వార్త ఆ షేరు మీద ఎలాంటి ప్రభావితం చేస్తున్నాదో తెలుసుకోవాలి. ఉదాహరణకు రిజర్వు బ్యాంక్ వడ్డీరేట్లు తగ్గించడం, ప్రభుత్వం ట్యాక్సులు పెంచడం మొదలగునవి.

## అతిగా ఎక్స్‌పెక్టేషన్స్ చేయడం

కొంత మంది స్టాక్ మార్కెట్ మీద అతిగా ఎక్స్‌పెక్టేషన్స్ పెట్టుకుంటారు అనగా రాత్రికి రాత్రే బాగా డబ్బు సంపాదించాలి అనుకొంటారు స్టాక్ మార్కెట్ అనేది సంపదను సృష్టిస్తుంది. నిజమే కాని దానికి కూడా కొంత సమయం పడుతుంది ఈ రోజు కొన్న షేరు రేపటికల్లా రెండింతలు కావాలి అని ఎప్పుడు కోరుకోవటం చేయవద్దు.

## ఇతరుల మాట వినడం

స్టాక్ మార్కెట్‌లో కి కొత్తగా వచ్చిన వారు గుడ్డిగా అందర మాటలు వింటారు అందరి మాటలు వినేసరికి ఏది నిజమో ఏది అబద్దమో తేల్చుకోలేక తికమకపడుతారు. కొంత మంది టిప్స్ మీద ఆధారపడతారు. షేరు మార్కెట్ నందు పది మంది, పది రకాలుగా ఏదో ఒక్క స్టాక్ గురించి మాట్లాడుతుంటారు మీరు వాటిని నమ్మి గుడ్డిగా దేనిని కొనుగోలు చేయవద్దు.

## ఏమోషన్స్ కంట్రోలు చేసుకోలేకపోవడం

భయం, దురాశ, క్రమ శిక్షణ లేకపోవడం, మీమీద మీకు విశ్వాసం లేక పోవడం. ముందుగా ఏమోషన్స్ కంట్రోలు చేసుకోవడం అలవాటు చేసుకోవలి. ఈ షేర్ కొంటే పెరుగుతుందో లేదో అని భయపడటం లేదా ఏదైనా షేరు పెరుగుతుంది అని అతిగా ఆశించడం చేయకూడదు.

## ఒక్క డైరెక్షన్‌లో మాత్రమే ట్రేడింగ్ చేయడం

చాలా మంది పెరుగుతున్న మార్కెట్‌లో మాత్రవే డబ్బులు సంపాదించటం నేర్చుకొంటారు కాని పడుతున్న మార్కెట్‌లో సంపాదించడం వారికి రాదు. దీనితో మార్కెట్‌లో గల అవకాశాలు కోల్పోతుంటారు. అంటే మీరు ఎప్పుడు షేర్లు కొని అమ్మడమే చేయడం కాకుండా, అమ్మి కొనడం కూడా చేయాలి.

## ఓవర్ ట్రేడింగ్

కొంత మంది మార్కెట్ లో ఎప్పుడు ట్రేడింగ్ చేయాలనే చూస్తారు కాని అది పద్ధతి కాదు. సరియైన అవకాశం ఉన్నప్పుడు మాత్రమే ట్రేడింగ్ చేయాలి. అంతే కాకుండా పెద్ద పరిమాణంలో షేర్లు కొనడం మరియు అమ్మడం ఓవర్ ట్రేడింగ్ అంటారు. మీ ట్రేడింగ్ ఖాతా లో 25,000 రూపాయలు ఉంటే అప్పుడు మీరు రూపాయలు 1 లక్ష రూపాయల మార్జిన్ మొత్తాన్ని ఉపయోగించి ట్రేడింగ్ చేయవచ్చు. సాధారణంగా బ్రోకర్లు డే ట్రేడింగ్ కోసం మార్జిన్ మొత్తాన్ని అందిస్తారు. మీరు మార్కెట్ లో ప్రవేశించిన కొత్తలో మార్కెట్ గురించి పూర్తి అవగాహన లేకుండా ఈవిధంగా చేయడం చాలా ప్రమాదకరం.

# 41. ట్రేడింగ్ నియమాలు

అతిగా ట్రేడ్ చేయవద్దు.

మీ మొత్తం డబ్బు షేర్ మార్కెట్ నందు పెట్టవద్దు. మీ దగ్గర లక్ష రూపాయలు ఉంటె దానిలో కొంత బంగారం, కొంత స్థలాల మీద కూడా పెట్టుబడి పెట్టండి.

ఒక సారి కాకుండా దశల వారిగా షేర్లు కొనుగోలు చేయాలి.

మీ మొత్తం డబ్బు ఒక షేర్‌లో లేదా ఒకే రంగంలో ఉన్న కంపెనీల యందు పెట్టకూడదు. మీ డబ్బుని వివిధ రకాలైన సెక్టార్‌ల యందు పెట్టండి. ఒక కంపెనీ లేదా ఒక్క రంగం సరియగు పనితీరు కనబరచక పోతే మిగతా రంగాలు మిమ్ములను ఆదుకొంటాయి.

మీరు ఏ షేరు పైన ఇష్టాన్ని పెంచుకోవద్దు. ఒకే రంగంపై అనగా మొత్తం డబ్బు ఒక్క బ్యాంకింగ్ రంగంపై కాని ఐటీ రంగంపై కాని పెట్టకూడదు.

మార్కెట్‌లో పానిక్ అవ్వడం లేదా భయపడటం చేయవద్దు.

కొన్ని సమయాలలో మార్కెట్ ఏదైనా న్యూస్ రావడం వలన వేగంగా పడిపోవడం జరగవచ్చు అటువంటి సమయాలలో పానిక్ అవ్వడం లేదా భయపడటం చేయవద్దు.

ట్రేడ్ చేయడానికి ముందు ఒక్కటి రెండు సార్లు ఆలోచించండి. ఒక సారి నిర్ణయం తీసుకున్న తర్వాత దానికే కట్టుబడి ఉండండి.

నష్టాన్ని అంగీకరించండి మీరు తీసుకున్న నిర్ణయం మీకు వ్యతిరేకంగా ఉండి నష్టం వస్తున్నప్పుడు కొద్ది నష్టంతో త్వరగా బయటపడండి.

ఒక్క ట్రేడ్ నందు మీ నష్టం పరిమితం గానే ఉండాలి మీరు రూ. 100 కొన్న షేరు రూ. 80 లకు వచ్చిన చూస్తూనే ఉండకండి.

మార్కెట్ ప్రారంభం లోనే ట్రేడ్ చేయడానికి ప్రయత్నించవద్దు. సరియైన అవకాశం కోసం ఎదురు చూసి అప్పుడే మాత్రమే ట్రేడింగ్ చేయండి.

ప్రతిరోజు ట్రేడింగ్ చేయడం ముఖ్యం కాదు. మిమ్మల్ని మీరు ప్రతి రోజు ట్రేడింగ్ చేయడానికి బలవంత పెట్టుకోవద్దు.

మీకు ట్రేడ్‌లో వచ్చిన లాభంతో సంతృప్తి పొందండి దురాశ వల్లనే చాలా మంది నష్టపోతారు.

మీ ట్రేడ్ నందు మీకు లాభం వచ్చిన వెంటనే బయటకు వచ్చి మరో అవకాశం కొరకు ఎదురు చూడండి. ఒక ట్రేడ్ నందే అధిక లాభాల కొరకు చూడవద్దు.

## 42. స్టాక్ మార్కెట్‌లో తప్పనిసరిగా గుర్తుంచుకోవలసిన విషయాలు

- స్టాక్ ఎక్స్చేంజ్‌ల ద్వారా మాత్రమే లావాదేవీలు నిర్వహించండి. స్టాక్ ఎక్స్చేంజ్‌లలో సభ్యత్వం ఉన్న బ్రోకర్లు గుర్తింపు పొందిన సబ్ బ్రోకర్ల ద్వారా లావాదేవీలు నడపాలి.
- ఖాతా తెరవటానికి అవసరమైన లాంఛనాలన్నింటిని తు.చ తప్పక పాటించండి. అంటే క్లయింటు రిజిస్ట్రేషన్ క్లయింటు అగ్రిమెంట్ పత్రాలు పూర్తి చేయటం అన్నమాట.
- లావాదేవీలు నిర్వహించటానికి ముందు షేర్లతో ముడుపడిన కష్టనష్టాలు వివరంగా తెలుసుకోండి కచ్చితంగా లాభాలు వస్తాయన్న భ్రమలతో ముందుకెళ్ళకండి.
- నష్టానికి ఎంత అవకాశం ఉంది? ఎంత వరకు లాభం పొందవచ్చు? అవసరమైనప్పుడు అమ్ముకోవటానికి వీలుంటుందా? అసలుకు ఎంత వరకు

భద్రత ఉంటుంది? మొదలగు విషయాలు పరిశీలించిన తర్వాతే ఏ షేరునైనా కొనండి.

- షేర్లు కొనటానికి ముందే మీ సందేహాలన్నీ తీర్చుకొండి. బ్రోకర్ ను ప్రశ్నలు అడగటానికి మొహమాటపడకండి.
- కంపెనీ స్థితిగతులు, పనితీరు, భవిష్యత్తు, అవకాశాలను మదింపు చేసిన తర్వాతే ఏ షేరులోనైనా పెట్టుబడి పెట్టండి. ముఖ్యమైన పత్రాలను పంపేటప్పుడు అవి తప్పక చేరే విధంగా పంపండి. (రిజిష్టర్డ్ పోస్ట్‌లో పంపడం మంచిది)
- మార్కెట్‌లో బ్రోకర్‌కి చెల్లించవలసిన మొత్తాలను బ్యాంకులద్వారా మాత్రమే చెల్లించండి.
- ఏవైనా షేర్లను కొనవలసిందిగా, బ్రోకర్‌కి చెప్పేముందు, ఆ కంపెనీ తీరుతెన్నులేమిటి, దాని సామర్థ్యం ఎంత? యాజమాన్యం ఎలా వుంది, ఫండమెంటల్స్ ఎలా వున్నాయి, ఆ కంపెనీ ఇటీవల చేసిన ప్రకటనలేమిటి, వివిధ నిబంధనలకింద ఆ కంపెనీ వెల్లడించిన నియమాలేమిటి అనేవి పరిశీలించి తెలుసుకోవాలి. ఎక్స్ఛేంజీల, కంపెనీల వెబ్‌సైట్ల ద్వారా, మార్కెట్‌కి సంబంధించిన పత్రికల ద్వారా ఈ సమాచారాన్ని తెలుసుకోవచ్చు,
- మీరు ఎంత నష్టాన్ని భరించగలుగుతారో అందుకు అనుగుణమైన వ్యాపార పెట్టుబడి వ్యూహాలను అనుసరించాలి., ఎందుకంటే షేర్ మార్కెట్లో పెట్టే ఏ పెట్టుబడిలోనైనా, ఎంతో కొంత నష్ట భయం వుండనే వుంటుంది. మీరు అనుసరించే వ్యూహాన్ని బట్టి ఆ నష్టభయం హెచ్చు తగ్గులు ఆధారపడి వుంటాయి.
- ఏ బ్రోకర్ తోనైనా మీరు ఖాతాదారుగా నమోదుచేసుకోవడానికి ముందు, తగిన పరిశీలన అవసరం బ్రోకర్ల ద్వారా వ్యాపారం జరపడానికి అవసరమైన, పెట్టుబడిదారు నమోదు దస్తావేజులలోని "రిస్క్ డిస్‌క్లోజర్

డాక్యుమెంట్” ( నష్ట భయాన్ని వెల్లడించే పత్రం) లోని అంశాలను జాగ్రత్తగా చదివి అర్థం చేసుకోండి.

- లావాదేవీల పత్రాలు సరిగా అందేలా తగిన వాకబు చేయండి. ఉదాహరణకు మీకు అందవలసిన దస్తావేజులు, తగిన వ్యవధిలోగా అందకపోతే, తక్షణమే సంబంధితులతో (వ్యాపార సభ్యుడు లేదా కంపెనీని) సంప్రదించండి.
- మీ లావాదేవి గురించి బ్రోకర్, సబ్ బ్రోకర్, డిపాజిటరీ పార్టిసిపెంట్‌కు స్పష్టంగా సూచనలివ్వండి.
- మీ లావాదేవి గురించి నిర్ధారణ చేసుకున్న తర్వాతనే కొనండి.
- మీ వద్ద డబ్బు వున్నదని నిర్ధారణ చేసుకున్న తర్వాతనే కొనండి.
- మీ వద్ద సెక్యూరిటీలు వున్నాయని నిర్థారించుకున్న తర్వాతనే అమ్మండి.
- అమ్మినా, కొన్న అప్రమత్తంగా ఉండండి కాంట్రాక్టు నోటును తప్పక తీసుకొండి.
- కాంట్రాక్టు నోటును అందుకున్న వెంటనే అన్ని వివరాలను సరిచూసుకొండి.
- కాంట్రాక్టు నోటులోని నియమాలను బిఎస్ఇ , ఎన్ఎస్ఐ వెబ్ సైట్ల సాయంతో పోల్చుకోండి.
- డిపాజిటరీ పార్టిసిపేంట్ నుంచి మీకు అందే స్టేట్‌మెంట్ లోని లావాదేవీలు, షేర్ల సంఖ్య తదితర వివరాలను సరిచూసుకొండి.
- లావాదేవీలను సంబంధించిన అన్ని పత్రాలను భద్రపరుచుకోండి.
- డిపాజిట్ పార్టిసిపేంట్ మీకు ఇచ్చే డెలివరి ఇన్‌స్ట్రక్షన్ స్లిప్ (DIS)ను చాలా జాగ్రత్తగా భద్రపరచండి.
- DIS నెంబర్‌ను ముద్రించి ఇవ్వాలని మీ ఖాతా సంఖ్య (క్లయింట్ ఐడీ)ని స్టాంపు వేసి ఇవ్వాలని కోరండి.

---

ట్రెండ్ అనేది ఫ్రెండ్ మాత్రమే కాదు భార్య కూడా ఎందుకంటే భార్యకి వ్యతిరేకంగా చేస్తే శాంతి ఎలా పోతుందో ట్రెండ్ కూడా అంతే

- అప్పుడప్పుడు లావాదేవీలు నిర్వహించే వారయితే, మీ డిమ్యాట్ ఖాతాలో ఉండే ఫ్రీజింగ్ సదుపాయిన్ని ఉపయోగించుకోండి.
- నిర్ధారిత మొత్తంలో మార్జిన్లను సకాలంలో చెల్లించండి.
- కొంటె నిర్ధారిత సమయంలో సొమ్మును చెల్లించండి. అమ్మితే షేర్లు సకాలంలో డెలివరీ చేయండి.

## 43. స్టాకు మార్కెట్‌లో చేయకూడని పనులు

- స్టాకు ఎక్స్ఛేంజీలలో సభ్యత్వం లేని, సెబి వద్ద నమోదు కాని బ్రోకర్లు , సబ్ బ్రోకర్లు ద్వారా లావాదేవీలు ఎట్టి పరిస్తితుల్లో నడపవద్దు.
- స్వల్పకాలంలోనే భారీ లాభాలు వస్తాయన్న హామీలు నమ్మి బుట్టలో పడోద్దు.
- ఎవరో చెప్పారని, వదంతులు వచ్చాయని ఏ షేరులోను పెట్టుబడులు పెట్టవద్దు. ఏ కంపెనీ గురించిచైనా వచ్చిన వార్తా నిజమా? కాదా? అని నిర్ధారణ చేసుకున్న తర్వాతనే ముందు అడుగు వేయండి.
- షేర్లలో లాభాలెంత సహజమో నష్టాలు అంతే సహజమని తెలుసుకోండి
- కారు చౌకగా లభిస్తున్నప్పటికి బలహీన కంపెనీల షేర్ల ఆకర్షణలలో పడవద్దు.
- సమాచార మాధ్యమాల్లో ఉద్దేశపూర్వకంగా కొన్ని షేర్ల గురించి అనుకూలంగా ప్రచారం చేసే అవకాశం ఉంది. ఉన్నట్లుండి కొనుగోలు పరిమాణం, షేరు ధర భారీగా పెరిగిన పనికిమాలిన షేర్ల జోలికి పోకండి.
- గుంపు మనస్తత్వాన్ని విడిచిపెట్టండి. ఎవరో కొంటున్నరన్న ఏకైక కారణంతో ఏ పేరును కొనవద్దు. అమ్ముకోవద్దు.
- వేడి వేడి టిప్స్ పేరిట వచ్చే పుక్కిట పురాణాలను నమ్మవద్దు

- మార్కెట్‌కంటే ఎక్కువ వేగంగా లాభం అర్జించాలన్న వ్యర్థ ప్రయత్నాలు చేయకండి.
- మీకేమైన సమస్యలున్నా, సందేహాలున్నా, సెబి, డిపాజిటరీ పార్టిసిపేంట్, స్టాక్ ఎక్స్ఛేంజీలను సంప్రదించటానికి మొహమాటపడవద్దు.
- ఖాలీ డెలివరీ ఇన్‌స్ట్రక్షన్ స్లిప్ లపై సంతకాలు చేసేసి నిర్లక్ష్యంగా బయట పెట్టవద్దు
- సమయం కలసి వస్తుందని అనుకుంటూ సంతకం చేసిన డెలివరి ఇన్స్‌పెక్షన్ స్లిప్ లను డిపాజిట్ పార్టిసిపెంట్ లేదా బ్రోకర్ వద్ద ఉంచవద్దు

## 44. షేర్లు పెరుగుదలకు పతనం కావడానికి కారణాలు

షేర్ల యందు పెరుగుదల లేదా తరుగుదలకు అనేక కారణాలు ఉంటాయి, కనీసం మీరు ఈ క్రింది విషయాల పట్ల కనీస పరిజ్ఞానం కలిగి ఉంటే మీరు అనుకొని సంఘటనవల్ల జరిగే అధిక నష్టం నుండి బయటపడవచ్చు.

### న్యూస్

షేర్ మార్కెట్ ఎప్పుడు కూడా తగిన వార్తలకు స్పందిస్తూనే ఉంటుంది. న్యూస్ కొరకు మీరు వివిధ బిజినెస్ పత్రికలూ, బిజినెస్ న్యూస్ చానళ్ళు చూస్తుండాలి

### విలీన ప్రకటన (మెర్జర్)

విలీన ప్రకటన స్వదేశీ లేదా విదేశీ కంపనికీ సంబంధించినది ఐతే ఆ షేర్ పైన సానుకూల ప్రభావం ఉంటుంది. డిమేర్జర్ వల్ల షేర్ పై ప్రతికూల ప్రభావం ఉంటుంది. లేదా డీమేర్జర్ అనునది షేర్ ధరపై విపరీతమైన ప్రభావం చూపిస్తుంది.

## టేకోవర్ ప్రకటన

అతి పెద్ద సామర్థ్యం లేదా టర్నోవర్ కలిగిన కంపెనీ లేదా విదేశీ కంపెనీని పూర్తిగా కాని, పాక్షికంగా కాని టేకోవర్ చేయడం వల్ల ఆ కంపెనీ యొక్క షేర్ పైన సానుకూల ప్రభావం చూపిస్తుంది.

## విస్తరణ ప్రణాళిక

- ప్రదాన విస్తరణ వంటి ప్రకటన లేదా ఇతర రంగాల లో ప్రవేశించడం.
- కొత్త ప్లాంటు తెరవడం, కొత్త బ్రాంచీలు తెరవడం, టర్నోవర్ పెరుగుదలపై ప్రకటన, కొత్త ఉత్పత్తి లాంచ్ మొదలగు ప్రకటన సానుకూల ప్రభావం ఉంటుంది.

## రాజకీయ వార్తలు

దేశంలో లేదా ఏ నిర్దిష్ట రాష్ట్రంలో కాని ఎన్నికలు జరుగడం మరియు వాటి ఫలితాల వలన అధికార మార్పిడి జరగడం మార్కెట్‌ని ప్రభావితం చేస్తాయి. ఒక్క వేళ నిర్దిష్ట రాష్ట్రంలో మాత్రమే ఎన్నికలు జరిగితే ఆ రాష్ట్రంలో గల కంపెనీ లపై మాత్రమే ప్రభావితం ఉంటుంది.  ఏదిని సెక్టర్ కు సంభవించిన వార్త ఆ సెక్టర్ పై మాత్రమే ప్రభావితం ఉంటుంది.



## ఆసియా మార్కెట్‌ల ప్రభావం

చాలా సార్లు గమనించండి. భారత మార్కెట్ సెన్సెక్స్, నిఫ్టీ పై ఇతర ఆసియా మార్కెట్ మరియు యు.ఎస్.ఎ. మార్కెట్‌ల ప్రభావం ఉంటుంది. ఆసియా మార్కెట్లు చైనా–షాంఘై మార్కెట్, జపాన్ – నిక్కిమార్కెట్, హాంగ్ కాగ్ – హాంగ్ సెంగ్ మార్కెట్, మన మార్కెట్ కంటే ముందు తెరువబడతాయి. ఈ ఆసియా మార్కెట్లు పాజిటివ్ గా ప్రారంభంమైతే మన భారత మార్కెట్లు కూడా పాజిటీవ్‌గా ప్రారంభం అవుతాయి. ఒక వేళ నెగిటివ్‌గా ప్రారంభం ఐతే మన భారత మార్కెట్లు కూడా నెగెటివ్ గా ప్రారంభ అవుతాయి.

USAమార్కెట్ – నాస్డాక్ మరియు డౌ వంటి USA మార్కెట్లు కూడా భారత మార్కెట్లపై లో తీవ్ర ప్రభావం చూపుతాయి.

## అంతర్జాతీయ పరిమాణాలు

ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో ఉండే అనిశ్చిత పరిస్థితులు మార్కెట్‌పై చాలా ప్రభావితం చేస్తాయి. అభివృద్ధి చెందిన, అభివృద్ధి చెందుతున్న దేశాల ఆర్థిక వ్యవస్థలో జరిగే మార్పులు, ఆ దేశాలలో జరిగే రాజకీయా పరిమాణాలు కూడా మార్కెట్ పై ప్రభావితం చేస్తాయి. ప్రస్తుతం కొన్ని ప్రపంచ దేశాలు రుణ సంక్షోభంలో  చిక్కుకోవడం, అమెరికా వృద్ధి రేటు మందగించడం గ్రీసు, ఐరోపా, స్పెయిన్, ఇటలీ మొదలగు దేశాల ఆర్థిక పరిస్థితి మన మార్కెట్‌పై ఏవిధమైన ప్రభావం చేపుతున్నదో మీరు అందరు గమనించే ఉంటారు.

## ముందస్తు పన్ను చెల్లింపులు

ఒక ఆర్థిక సంవత్సరానికి కంపెనీల చెల్లించాల్సి వచ్చే పన్నులలో కొంత శాతాన్ని ముందుగా చెల్లించడాన్ని ముందస్తు పన్ను చెల్లింపులు అంటారు. గత సంవత్సరం తో పోలిస్తే ఈ సంవత్సరం పన్ను చెల్లింపులు ఎక్కువ ఉంటే అది మార్కెట్‌పై సానుకూల ప్రభావాన్ని, ఒక వేళ తక్కువ ఉంటే అది మార్కెట్ పై

ప్రతి కూల ప్రభావాన్ని సూచిస్తుంది. ముందస్తు పన్ను చెల్లింపులను బట్టి కంపెనీల పనితీరు, స్థూలంగా ఆర్థిక వ్యవస్థను అంచనా వేయవచ్చు. అధిక వడ్డీ రేట్లు, అంతర్జాతీయ పరిణామాలు, ముందస్తు పన్ను చెల్లింపులను ప్రభావితం చేస్తాయి. ఒక ఆర్థిక సంవత్సరంలో నాలుగు విడతలుగా ముందస్తు పన్ను చెల్లించాల్సి ఉంటుంది అదే విధంగా పరోక్ష పన్ను వసూళ్ళు కూడా మార్కెట్‌పై ప్రభావితం చేస్తాయి.

## ఎగుమతులు / దిగుమతులు

ఎగుమతులు / దిగుమతులు కూడా మార్కెట్ పై ప్రభావం చూపిస్తాయి. ఎగుమతులు పెరగడం వల్ల విదేశీ ఆదాయం పెరిగి మార్కెట్‌పై సానుకూల ప్రభావాన్ని, ఎగుమతులు తగ్గడం వల్ల విదేశీ ఆదాయం తగ్గడంతో ప్రతికూల ప్రభావాన్ని చూపుతుంది. అదే విధంగా దిగుమతులు పెరగడం కూడా మార్కెట్‌కు మంచిది కాదు.

## స్థూల దేశీయోత్పతి (G.D.P.)

స్థూల దేశీయోత్పత్తి వృద్ధి రేటు మార్కెట్‌పై చాలా ప్రభావం చూపిస్తుంది. వృద్ధి రేటు అంచనా వేసినట్టుగా కాని, అంచనాకి మించి నమోదు జరిగితే మార్కెట్ పై సానుకూల ప్రభావాన్ని, వృద్ధిరేటు అంచనా వేసిన దానికంటే తక్కువగా నమోదు జరిగితే ప్రతికూల ప్రభావాన్ని చూపుతుంది.

## రిజర్వు బ్యాంకు పరపతి విధాన సమీక్ష

రిజర్వు బ్యాంకు ద్రవ్య, పరపతి విధాన సమీక్ష జరిగే సమయంలో కీలక రేట్ల మార్పుల పైన దృష్టి పడుతుంది. ద్రవ్యోల్బణంను కట్టడి చేయడం, అంచనా వేసిన టిడీపి వృద్ధి రేటును కాపాడుకోవడం, రూపాయి విలువ దిగజారకుండా చర్యలు, విదేశీ కరెన్సీ నిల్వలు కాపాడు కోవడం మొదలగు

వాటిపైన దృష్టి నిలుపుతుంది రిజర్వు బ్యాంకు పరిస్తుతులకు అనుగుణంగా రేపో, రివర్స్ రేపో, సిఆర్ఆర్ ను పెచండం కాని తగ్గించడం కాని చేస్తుంది

## సి.ఆర్.ఆర్ ( క్యాస్ రిజర్వ్ రేషియో)

సి.ఆర్.ఆర్. అనగా బ్యాంకులు రిజర్వు బ్యాంకు వద్ద నిల్వ ఉంచే నగదు నిష్పత్తి రిజర్వు బ్యాంకు సిఆర్ఆర్ను పెంచడం వల్ల బ్యాంకుల నగదు నిల్వలు తగ్గడం జరుగుతుంది. ఒక వేళ రిజర్వు బ్యాంకు సిఆర్ఆర్ తగ్గించడం వల్ల బ్యాంకులకు నిధులు అందుతాయి ఈ నిధులు రుణాలు. పెట్టుబడుల రూపంలో మార్కెట్లోకి వస్తాయి.

## రేపో రేటు

రేపో రేటు అనగా బ్యాంక్లు రిజర్వు బ్యాంకు నుండి స్వల్ప కాలానికి నగదు అప్పు తీసుకునే రేటు.

### రివర్స్ రేపో రేటు

రివర్స్ రేపో రేటు అనగా బ్యాంక్లు రిజర్వు బ్యాంకు వద్ద డిపాజిట్ చేయు నగదుకి, రిజర్వు బ్యాంకు బ్యాంకు లకు చెల్లించే వడ్డీరేటు

## SLR (Statutory Liquidity Ration)

వాణిజ్య బ్యాంకులు తమ కష్టమర్స్కి క్రెడిట్స్ అందించే నగదు, బంగారం మరియు ప్రభుత్వ ఆమోదిగ సెక్యూరిటీ రూపంలో ఉంచవలసిన నిష్పత్తి. దీనిని రిజర్వు బ్యాంకు నిర్ణయించి నియంత్రిస్తుంది.

SLR మరియు సి.ఆర్.ఆర్ లనునవి బ్యాంక్ పరపతి విధానం కొరకు ఉద్దేశించపబడినవి వీటి నిష్పత్తి ఎక్కువగా ఉండటం బ్యాంకులకు సంరక్షితం

**రూపాయి మారకపు విలువ**

డాలరుతో పోల్చినప్పుడు రూపాయి మారకపు విలువ తగ్గడం కూడా మార్కెట్ పై ప్రతికూల ప్రభావాన్ని చూపుతుంది.

**ముడి చమురు ధరలు**

అంతర్జాతీయ మార్కెట్‌లో ముడి చమురు ధరలు పెరగడం కూడా మార్కెట్ పై ప్రతికూల ప్రభావం చూపిస్తాయి

**క్వార్టర్లీ ఫలితాలు (ఇంపార్టెంట్)**

అన్ని భారతీయ కంపెనీలు త్రైమాసిక ఫలితాలు డిక్లేర్ చేస్తుంటాయి. ఆ ఫలితాలు సంస్థ యొక్క షేర్ పై ప్రధాన ప్రభావాన్ని కలిగి ఉంటాయి. మార్కెట్ అంచానా వేసినదానికంటే ఫలితాలు బాగా వస్తే ఆ షేర్ పై పాజిటీవ్‌గా ప్రభావితం ఉంటుంది. ఒక వేళ అంచనా వేసినా దానికంటే బాగా తక్కువగా వస్తే షేరపై నెగెటివ్ గా ప్రభావితం ఉంటుంది

**ఫండమెంటల్ న్యూస్**

ఫండమెంటల్ న్యూస్ అనునది కంపెనీ యొక్క స్వంత న్యూస్, డైరెక్టర్ల మార్పు, భవిష్యత్తు టర్నోవర్ అంచనా, ప్రకటనలు మొదలగునవి ఆ షేర్‌ని ప్రభావితం చేస్తాయి.

**ద్రవ్యోల్బణ రేటు (ఇంపార్టెంట్)**

ద్రవ్యోల్బణ రేటు అనగా వినియోగ వస్తువులు టోకు ధరల సూచీ రేటు. దీనిని భారత ప్రభుత్వం ప్రకటిస్తుంది. ఇది అంచనా వేసిన దానికంటే ఎక్కువగా లేదా గత వారం ప్రకటించిన దానికంటే ఎక్కువగా వస్తే మార్కెట్ పై నెగెటివ్‌గా ప్రభావితం ఉంటుంది. ఒక వేళ అంచనా వేసిన దానికంటే తక్కువగా లేదా గత వారం ప్రకటించిన దానికంటే తక్కువగా వస్తే మార్కెట్ పై పాజిటివ్‌గా

ప్రభావితం ఉంటుంది. ఈ ద్రవ్యోల్బణం మార్కెట్ పై చాలా ప్రభావితం చేస్తుంది. సాధారణ ద్రవ్యోల్బణంను ఆహార, ప్రాథమిక వస్తువుల ద్రవ్యోల్బణం, తయారీ రంగం మొదలగు వివిధ రంగాల ద్రవ్యోల్బణం లతో సాదారణ ద్రవ్యోల్బణం ను లెక్కిస్తారు. కొన్ని సార్లు ప్రతికూల ద్రవ్యోల్బణం కూడా నమోదు కావచ్చు. ద్రవ్యోల్బణం రేటు పెరగడం ఎలా మంచిది కాదో ప్రతికూల ద్రవ్యోల్బణం నమోదు కావడం కూడా మంచిదికాదు.

## డెరివేటివ్/ఫ్యూచర్ ఎక్స్‌పైరీ (ఇంపార్టెంట్)

డెరివేటివ్ / ఫ్యూచర్ ఎక్స్‌పైర్ అనునది ప్రతి నెల చివరి గురువారం రోజున ఉంటుంది. దీని కంటె రెండు మూడు రోజుల ముందు నుండే మార్కెట్‌లో అధిక ఉగిసలాట ఉంటుంది. కావున ఈ సమయంలో మార్కెట్‌ను అంచనా వేయడం కష్టం కాట్టి చిన్న ఇన్వెస్టర్ మార్కెట్ కు దూరంగా ఉండటం చాలా మంచిది.,

## ఆల్‌టైం హై/ఆల్‌టైం లో

ఆల్ టైం హై అనునది ఒక షేర్ గరిష్ట స్థాయిని చేరుకోవడం సూచిస్తుంది. ఇది ఆ షేర్ మీద పాజిటీవ్‌గా ప్రభావితం ఉంటుంది. ఒక వేళ షేర్ కనిష్ట స్థాయిని చేరుకొంటే, ఇది ఆ షేర్ మీద నెగెటివ్ గా ప్రభావితం ఉంటుంది.




బేర్ మార్కెట్ గుడ్ న్యూస్ కు కూడ పెరగదు

**IIP DATA (Index of Industrial Production) పారిశ్రామితోత్పత్తి వృద్ధి రేటు**

పారిశ్రామిక ఉత్పత్తి అనునది ఆర్థిక వ్యవస్థలో వివిధ రంగాల వృద్ధి సూచిక నిర్దిష్ట కాలానికి పారిశ్రామిక రంగంలో ఉత్పత్తి యొక్క స్థితి ని సూచిస్తుంది. ఇది ప్రతి నెల 12వ తేదీన విడుదల చేస్తారు. పారిశ్రామిక ఉత్పత్తి పెరిగినచో మార్కెట్ పై సానుకూల ప్రభావం ఉంటుంది. తగ్గినచో మార్కెట్ మీద ప్రతికూల ప్రభావం ఉంటుంది. పారిశ్రామిక వృద్ధి రేటును ఎక్కువగా వడ్డీ రేట్లు ప్రభావితం చేస్తాయి. మార్కెట్ అంచనా వేసిన దానికంటే వృద్ధి రేటు అధికంగా ఉన్నా కూడా మార్కెట్ పై సానుకూల ప్రభావమే ఉంటుంది. పారిశ్రామిక వృద్ధి రేటు కొన్ని సార్లు ప్రతికూల వృద్ధి రేటు కూడా నమోదు చేయవచ్చు. ప్రతికూల వృద్ధి రేటు నమోదు కావడం ఆర్థిక వ్యవస్థ కష్టాల్లో ఉందన్న నియమాన్ని తెలియచేస్తుంది.

**వాతావరణం**

వాతావరణం కూడా మార్కెట్ పై చాలా ప్రభావం చూపిస్తుంది. సాదారణ వర్ష పాతం కంటే తక్కువగా నమోదు ఐతే మార్కెట్ మీద ప్రతికూల ప్రభావం ఉంటుంది.

## 45. డే ట్రేడింగ్ కొరకు స్టాకు ఎంపిక విధానం

- మార్కెట్ సమయంలో హై వాల్యూమ్ గల షేర్లను ఎన్నుకోవడం మంచిది.
- బ్రేక్ అవుట్ మరియు బ్రేక్ డౌన్ షేర్లను గుర్తించడం చేయాలి.
- స్టాక్ యొక్క ప్రవర్తనను ప్రతిరోజు గమనించడం చేయాలి.
- గత వారం రోజులు నిరంతరాయంగా అప్ మరియు డౌన్ అవుతున్న షేర్లను గుర్తించడం చేయాలి.
- ప్రదాన నిరోధం స్థాయిని దాటినా షేరు గుర్తించడం చేయాలి.
- టాప్ గేయినర్స్ మరియు టాప్ లూసర్స్ ని గుర్తించడం చేయాలి.

- యన్‌యస్ఇ అండ్ బియస్ఇ నందు కొన్ని వేల షేర్లు లిస్టు అయ్యి ఉన్నాయి. మరి ఇవి అన్ని డే ట్రేడింగ్‌కి పనికి వస్తాయా? మీ జవాబు తప్పకుండా No. మరి డే ట్రేడింగ్ కి స్టాక్‌లను ఎన్నుకోవడం ఎలా?

1. Highvolumeshares
2. Lage market partiipants

పై రెండు కారణాలతో మీరు మీ ట్రేడ్ నందు ఎంట్రీ లేదా ఎగ్జిట్ అనేది త్వరగా చేయవచ్చు.

బ్రేకౌట్ షేర్లు అనగా వీటి ధర అధిక వాల్యూమ్ మద్ధతుతో పెరుగుతుంది.

బ్రేక్ డౌన్ షేర్లు అనగా వీటి ధర అధిక వాల్యూమ్ మద్ధతుతో పడుతుంది.

రోజువారీ వార్తలను తప్పకుండా చూడాలిఏదైనా వార్తతో ఆ షేరు ధర వాల్యూమ్ మద్దతులో పెరగడం కాని, పతనం కావడం కాని జరుగుతుంది.

గత వారం రోజుల నుండి నిరంతరాయంగా అప్ అవుతున్న షేర్లు అక్కడి నుండి ఇంకా పెరగడం కాని లేదా వాటిలో లాభాల స్వీకరణ కాని జరుగుతుంది.

గత వారం రోజుల నుండి నిరంతరాయంగా డౌన్ అవుతున్న షేర్లు అక్కడి నుండి ఇంకా పతనం అవ్వడం కాని లేదా వాటిలో కొనుగోళ్ళు జరపడం కాని జరుగుతుంది. ఇక్కడ తదుపరి షేర్ల దశను గుర్తించడానికి మీరు వాటిని జాగ్రత్తగా మానిటర్ చేయాలి.

ప్రధాన నిరోదం స్థాయిని దాటే ఆ ధర పైనా నిలదొక్కుకుంటే ఆ షేరు ధర మరింత పెరగగలదు.

టాప్ గ్రెయినర్స్ లేదా టాప్ లూసర్స్ లలో మరుసటి ట్రేడింగ్ రోజు అవి ఇంకా పైకి వెళ్ళడం లేదా ఇంకా క్రిందకు దిగజారడం జరుగుతుంది మీరు వాటి యొక్క దశను నాటి వాల్యూమ్ మద్ధతులో గుర్తించాలి

డే ట్రేడింగ్ లో ఎంట్రీ లేదా ఎగ్జిట్ అనేది చాలా వేగంగా జరుగుతుంది. ఈ అవకాశం మీకు అధిక ధర గల షేర్ల యందు ఎక్కువగా ఉంటుంది. తక్కువ ధర కలిగిన షేర్లతో పోలిస్తే డే ట్రేడింగ్ కొరకు షేర్ల ఎంపిక అనేది వారి యొక్క లాజిక్, అధ్యయనం మొదలగు వాటి మీద ఆధారపడి ఉంటుంది.

## 46. డే ట్రేడింగ్ కొరకు గోల్డెన్ నియమాలు

మీరు మొదట కొన్ని రోజులు పేపర్ ట్రేడింగ్ చేయండి. అందులో మీరు విజయం సాధిస్తే అప్పుడు మీ వాస్తవ ట్రేడింగ్ ప్రారంభం చేయండి. ఒక వేళ మీరు పేపర్ ట్రేడింగ్ లో విజయం పొంద లేకపోతే అప్పుడు డేట్రేడింగ్ అసలు చేయకండి.

ఎందుకంటే మీరు మీ దగ్గర ఉన్న డబ్బు మొత్తం కోల్పోతారు. కాబట్టి మరికొన్నాళ్ళు మీరు పేపర్ ట్రేడింగ్‌లో విజయం సాధించే వరకు అభ్యాసం చేయండి.

ప్రారంభంలో డే ట్రేడింగ్ కోసం మార్జిన్ మొత్తాన్ని వాడవద్దు. ఒక సారి మీరు అనుభవం సాధించిన తర్వాత అప్పుడు మీరు మార్జిన్ మొత్తాన్ని ఉపయోగించవచ్చు. ప్రారంభంలో మీరు అందుబాటులో ఉన్న డబ్బుతో మాత్రమే ట్రేడింగ్ చేస్తే మీ ట్రేడ్ కనుక లాస్ కి వెళితే వాటిని డెలివరీ తీసుకోవడం చేయవచ్చు. ఇది మీరు షేర్లు కొన్నప్పుడు మాత్రమే సాధ్యం అవుతుంది. అంతే కాని మీరు షేర్లు షార్టింగ్ చేసినప్పుడు సాధ్యం కాదు

నష్టాలు లేకుండా ట్రేడింగ్ చేయడం సాధ్యం కాదు కనుక నష్టాలను తగ్గించుకుంటూ లాభాలు పెంచడానికి ప్రయత్నించండి. అప్పుడు మీరు నెల చివరిలో లాభాల్లో ఉంటారు

మార్కెట్లో వార్తలు / ఈవెంట్స్‌తో టచ్‌లో ఉంచండి. చాలా సార్లు వార్తలు / ఈవెంట్స్ మార్కెట్ ను ప్రభావితం చేస్తాయి.

షేరు మార్కెట్‌కు సంభందించిన వార్తల విషయం లో మీరు ఎల్లప్పుడు ఆప్‌డేట్‌గా ఉండాలి

ట్రేడింగ్ ప్రారంభం కంటే ముందు మీరు హోమ్ వర్క్ చేయాలి

ట్రేడింగ్ ను మీరు చాలా అంకిత భావంతో చేయాలి. ఏదో ట్రేడింగ్ చేస్తున్నాం అన్నట్లు ఎప్పుడు చేయకూడదు

సహనం మరియు మీ మీద మీకు విశ్వాసం ఉంచడం అనేది చాలా ముఖ్యం.

మీ అనుభవాన్ని ప్రతిరోజు నోట్ చేసుకోండి. అది లాభం కాని, నష్టం కాని మీ అనుభవమే మీకు మంచి పాఠం.

ట్రేడింగ్ చేసే సమయంలో మీరు ఖచ్చితంగా ఉండాలి. ఇది మీ లాస్‌ను అధికం కాకుండా కాపాడటమే కాక, మీరు పొందిన లాభాన్ని పోగొట్టుకోకుండా కాపాడుతుంది.

మీరు పొదిన నష్టం నుండి గుణపాఠం నేర్చుకోండి. మీరు పొందిన నష్టం అనేది మీ తప్పుడు నిర్ణయాల వల్లనే సంభవించింది.

అత్యాశకు పోకండి. పనికిరాని స్టాక్ పెరుగుతుంది అని దాని వెంట పడకండి. దాని ఆర్థిక పరిస్థితి మెరుగు పడకుండా, పెరుగుతుంది అంటే దానిలో ఏదో లోపం ఉన్నట్లే

మీరు మార్కెట్ మూమెంట్‌ని అంచనా వేయలేని సమయంలో ట్రేడింగ్ చేయవద్దు.

ఎల్లప్పుడు మీ మార్కెట్ విజ్ఞానం పెంచుకోవడానికి ప్రయత్నించండి.

మీరు మీ ట్రేడింగ్ లేదా ఇన్వెస్టింగ్ కొరకు 20 స్టాక్‌లను మంచి సెలెక్ట్ చేసుకోవద్దు దీనిలో అన్ని సెక్టర్ ల షేర్లు ఉండాలి.

# 47. రిటైల్ ఇన్వెస్టర్లు షేర్ మార్కెట్‌లో ఎందుకు ఎక్కువగా నష్ట పోతుంటారు?

- బుల్ రన్ మార్కెట్ చివరలో మార్కెట్‌లోకి ప్రవేశించే కొద్ది మందిలో అతను ఒక్కడు.
- స్టాఫ్ లాస్‌ను ఎప్పుడు సిస్టంలో పెట్టడు. ఒక వేళ పెట్టిన దానిని నష్టం వస్తున్న పొజిషన్ లో ఎప్పుడు మారుస్తుంటాడు.
- బుల్ రన్ మార్కెట్ లో అందరికంటే ముందే బయటకు వచ్చేస్తాడు అతి తక్కువ లాభంతో.
- ఉద్వేగం తో ట్రేడింగ్ చేస్తాడు. లాస్ వస్తున్న పొజిషన్ అలాగే అట్టి పెట్టుకొని లాభం వస్తున్న పొజిషన్ నుండి మాత్రం త్వరగా బయటపడతాడు.
- ఇంటివద్ద ట్రేడింగ్ కొరకు హోమ్ వర్క్ చేయకపోవడం.
- మార్కెట్ ను ప్రభావితం చేసి వార్తల పట్ల సరియైన అవగాహన లేకపోవడం.
- ఒకే స్టాక్ నుండి అత్యాశతో అధికంగా ఆశించడం.
- ట్రెండ్ ప్రకారం ట్రేడింగ్ చేయలేకపోవడం ట్రెండ్ కు వ్యతిరేకంగా వెళ్లడం.
- స్టాక్ లో షార్ట్ పొజిషన్ తీసుకోవడానికి భయం.
- మార్కెట్ సైడ్‌వేస్ లో ఉన్నప్పుడు మార్కెట్ కి దూరంగా ఉండలేకపోవడం.
- ఇండెక్స్ నందు మంచి పనితీరు కనబరుస్తున్న సెక్టార్ లో ఇన్వెస్ట్ చేయకపోవడం.
- రూమర్స్‌ని నమ్మి ఇన్వెస్ట్ చేయడం. ఒక కంపెనీ షేరు కొనాలి అంటే ఆ కంపెనీ గురించి కనీస అవగాహన లేకపోవడం.

- రెసిస్టెన్స్ లెవల్ వద్ద కోనడం, సపోర్ట్ లెవల్ వద్ద అమ్మడం.
- అత్యాశతో టెక్నికల్ అనాలసిస్ లో గల అన్ని ఇండికేటర్స్ తో ట్రేడింగ్ చేయడం.
- ఓపిక లేకపోవడం, ఒకరోజులోనే గింజ నుండి పండు కావాలి అని ఆశపడటం.
- ఎక్కువగా ట్రేడ్ చేయడం. గుర్తుంచుకోండి 80% లాభాలు 20% ట్రేడింగ్ తోనే వస్తాయి.
- లాస్ భరించలేని మనీతో ట్రేడింగ్ చేయడం.
- రాత్రికి రాత్రే ధనవంతుడు కావాలి అని కోరుకోవడం అతి త్వరగా మార్కెట్ నుండి ఎక్కువగా కోరుకోవడం.
- డే ట్రేడింగ్న, పొజిషన్ ట్రేడింగ్న, లేక ఇన్వెస్టర్న అని నిర్ణయించు కోలేకపోవడం.
- చేసిన తప్పులనే మళ్ళీ మళ్ళీ చేయడం. ఒకే షేరుపై మమకారం పెంచుకోవడం.
- భావోద్వేగాలను నియంత్రించుకోలేక పోవడం, అత్యాశ, భయం మార్కెట్‌లో శత్రువులు. వీటిని జయించలేకపోవటం.
- ఒకే సారి పెట్టుబడిగా మొత్తం డబ్బు పెట్టడం.
- పెట్టుబడి పెట్టేటప్పుడు ఇతరులను అనుకరించడం.
- పెట్టుబడులను పెట్టి ఇక వాటిని అసలు పట్టించుకోకపోవడం.

# 48. డెలివరి ఇన్వెస్ట్ మెంట్ చిట్కాలు

డెలివరీ ట్రేడింగ్ అనునది వారం రోజుల నుండి నెల లేదా కొన్ని నెలల వరకు మీరు షేర్లు మీ వద్ద ఉంచుకోవడం జరుగుతుంది. జాగ్రత్తగా , క్రింది పాయింట్లు అధ్యయనం చేసి తక్కువ సమయంలో అధిక లాభాలు పొందండి. స్టాక్ మార్కెట్ నందు కొన్ని వేల కంపెనీల పేర్లు కలవు. వాటిలో తక్కువ వ్యవధి లో అధిక లాభాలు ఇవ్వగల షేర్లు ఎన్నుకొండి.

### ఉత్తమ scrip ఎంచుకోండి ఎలా?

ఫండమెంటల్ స్క్రీనింగ్ నందు గుర్తుంచుకో దగిన పాయింట్లు.

**సెక్టర్ –** స్టాక్స్ రైజ్ అండ్ పాల్ అనునది ఆ సెక్టర్ తో 50% నేరుగా సంబంధం ఉంటుంది. మీరు ఎన్నుకున్న స్టాక్ ఎంత బలమైనది ఐన ఆ సెక్టర్ కనుక బలహీనంగా ఉంటె మీ స్టాక్‌లో పెరుగుదల ఉండదు.

ఒక ట్రేడ్ నందు మీ దగ్గర ఉన్న మొత్తంలో 1 లేదా 2% కంటే అధికంగా లాస్ కాకూడదు.

ప్రమోటర్లు కంపెనీలో 40% పైగా వాటా కలిగి ఉంటే రిటైల్ పెట్టుబడిదారులుకు అధిక భద్రత ఉంటుంది.

### సెక్టర్ రోటేషన్

షేర్లలో పెరుగుదల కొన్ని సమయాలలో కొన్ని రంగాలకు చెందిన షేర్లకు పరిమితం అవుతాయి. మీరు అటువంటి రంగాలను గుర్తించి వాటిలో పెట్టుబడి పెట్టడం మంచిది. ఉదాహరణకు ఇంతకు ముందు **IT** రంగం, రియల్ ఎస్టేట్ రంగం షేర్లు ఏ విధంగా వెలుగు వెలిగాయో మీకు తెలుసు. వెలుగులో ఉన్న సెక్టర్‌ను గుర్తించి పెట్టుబడి పెట్టడం ఎంత ముఖ్యమో సరియైన సమయంలో లాబాలు స్వీకించి బయటకు రావడం అంతే ముఖ్యం.

**Fii**ల కనీస పెట్టుబడి 20% నుండి గరిష్టంగా 25% వరకు పెట్టుబడి ఉంటే రిటైల్ పెట్టుబడిదారులు సురక్షితంగా ఉండగలరు. అధిక పెట్టుబడి ఉన్నట్టు ఐతే అధిక ఉగిసలాట ఉంటుంది.

ప్రస్తుత క్లిష్ట ఆర్థిక పరిస్థితులలో నిలకడగా వృద్ధి సాధించే రంగాలలో పెట్టుబడి పెట్టడం మంచిది. హెచ్చుతగ్గులు అంతగా ఉండని, వినియోగం ఎక్కువగా ఉండే ఫార్మా, ఎఫ్ఎంసీజీ, యుటిలిటి, డిఫెన్స్ వంటి రంగాల షేర్లు ఎన్నుకోవడం మంచిది వడ్డీ రేట్లలో మార్పులు వచ్చినపుడు ఎక్కువగా హెచ్చుతగ్గులకు గురయ్యే బ్యాంకింగ్, వాహన, లోహ, క్యాపిటల్ గూడ్స్ రంగాలలోని కంపెనీల షేర్లు కోలుకొనే వరకు కొంత కాలం దూరంగా ఉండటం మంచిది.

## కాలనుగుణ కంపెనీలు

కొన్ని కంపెనీలు కాలానుగుణంగా అంటే సీజన్ వారిగా పెరుగుతాయి. రైల్వేతో సంబంధం ఉన్న షేర్లు, రైల్వే బడ్జెట్ ముందు, రవాణా, రంగం హోటల్ రంగం షేర్లు సెలవుల సమయంలో, వ్యవసాయాదారితమైన కంపెనీల షేర్లు వర్షాకాలంలో పెరుగుతాయి. కావున, మీరు షేరు ఎన్నుకొనే ముందు ఈ విషయం కూడా చూడాలి

## బడ్జెట్ లో అనుకూల ప్రకటనలు

బడ్జెట్‌లో ఏదైనా రంగానికి అనుకూలంగా ప్రకటన వెలువడితే ఆ రంగానికి చెందిన షేర్లు ఎన్నుకోవాలి. అనగా ఏదైనా రంగానికి పన్ను రాయతీలు ఇవ్వడం మొదలగునవి.

## డివిడెండు

గతంలో డివిడెండ్లు, మంచి పని తీరు కనబరిచి, పెట్టుబడి దారులకు మంచి రాబడిని అందించి భవిష్యత్తులో కూడా మంచి డివిడెండ్ అందిస్తాయనే కంపెనీలను ఎంచుకొని వాటిలో పెట్టుబడి పెట్టాలి.

---

ఎప్పుడు నిరాశ వాడి నుండి అప్పు తీసుకోండి ఎందుకంటే మీకు ఇచ్చిన అప్పు తిరిగి వస్తుందని వాడికే నమ్మకం ఉండదు.

## లిక్విడిటీ

మీరు ఎన్నుకున్న కంపెనీ షేరు నందు కనీసం ఒక లక్ష షేర్లు అమ్మకం మరియు కొనటం జరగాలి. ఎందుకంటే మీ షేర్లు ఎప్పుడు అమ్మాలి అనుకుంటే అప్పుడు అమ్ముకోనేలా ఉండాలి

## స్థిరమైన ఆదాయం

ప్రతి సంవత్సరం తర్వాత సంవత్సరం లేదా ప్రతి క్వార్టర్ తర్వాత క్వార్టర్, స్థిరమైన ఆదాయం ప్రకటించగలగాలి.

## నిజా నిజాల నిర్ధారణ

ఒక షేరు కొనతగినది అని చెప్పడానికి రెండు కారణాలు ఉండవచ్చు మొదటి సంస్థ సాధించిన అద్భుత ఫలితాలను మార్కెట్ గుర్తించకపోవడంతో తక్కువ ధరకు లభిస్తుండడం. కొన్ని సానుకూలంకాల వల్ల సమీప భవిష్యత్తు ఎంతో ఉజ్వలంగా ఉంటుంది అని నమ్మడం రెండో కారణం. ఈ కారణాలు నిజమో కాదే నిజ నిర్ధారణ చేసుకోవటం ఎంతో అవసరం.

## ధర కీలకం :

సరైన షేరు ఎంపిక చేసుకోవటం ఎంత ముఖ్యమో, సరైన ధర కు కొనటమూ ముఖ్యమే. దీన్ని బట్టి మీకు వచ్చే లాభం ఆధారపడి ఉంటుంది. సరైన ధర ఏదో తెలుసుకోవాలి అంటే మీరు ఎంపిక చేసుకున్న పేరు కదలికల గురించి తెలుసుకోవాలి. రేట్ల తీరు తెన్నులను గ్రాఫ్‌ల రూపంలో చూస్తే మంచిది. ఇన్వెస్ట్‌మెంట్ పత్రికలూ, అనేక వెబ్ సైటులు అన్ని షేర్ల ధరల గ్రాఫ్‌లను పొందుపరుస్తున్నాయి. కనిష్ట, గరిష్ట ధరల మధ్య అంతరం మరీ ఎక్కువగా ఉండి అధికంగా హెచ్చు తగ్గులు ఉన్నట్టు ఐతే ఆ షేరు కొనకపోవడం మంచిది.

కొంత మంది ఎక్కువ ధర గల షేర్స్ కొనాలా లేక తక్కువ ధర గల షేర్స్ కానాలా అని ఆలోచిస్తుంటారు. ఒక కంపెనీ షేర్ ధర రూ.500 మరొక కంపెనీ షేర్ 50 పైసలు ఉన్నచో ఇపుడు తక్కువ ధరల గలకంపెనీ షేర్ కొనాలా లేక ఎక్కువ ధర గల షేర్ కానాలా అని చూస్తుంటారు. ఇక్కడ చూడవలసినది షేర్ ధర ఎక్కువా, తక్కువా అని కాదు ఆ షేర్ ధర ఇక్కడి నుండి ఎంత శాతం పెరగగలదో చూడాలి.

మీరు మీ దగ్గర ఉన్న రూ.500 పెట్టి షేరు ధర రూ.500 గల కంపెనీ షేరు ఒక్కటి కొంటే అది రూ.540 వరకు పెరగడంతో మీకు రూ.40 లాభం వచ్చినది. ఒక వేళ మీరు మీదగ్గర ఉన్న రూ.500 పెట్టి షేరు ధర 50 పైసా గల కంపెనీ షేర్స్ 1000 కొంటే ఆ షేర్ రూ.1 పెరిగినచో మీకు రూ.500 లాభం వచ్చినది మొదటి కంపెనీలో మీకు 8% లాభం రెండవ కంపెనీలో 50% లాభం వచ్చినది. కావున మీరు చూడవలసినది షేరు ధరతోపాటు, ఎంత శాతం పెరగగలదో కూడా చూడాలి.

## వృద్ధి అవకాశాలు

ప్రస్తుత పనితీరు బాగుండి రానున్న ఒకటి రెండు సంవత్సరాలలో మంచి పనితీరు కనబరిచే కంపెనీల షేర్లు మంచి ధరలో దొరుకుతుంటే ఆ అవకాశం ఉపయోగించుకోవాలి.

## ఆర్థిక పరిస్థితి

ప్రస్తుత క్లిష్ట ఆర్థిక పరిస్థితులలో, వడ్డీ రేట్లు అధికంగా ఉన్న సమయంలో తక్కువ అప్పులు చేతిలో అధిక నగదు నిల్వలు ఉన్న కంపెనీలు మంచి లాభాలు పొందడానికి అవకాశం ఉంది. ఎక్కువ అప్పులు ఉన్న కంపెనీలలో కొంత కాలం వరకు లాభాలు తగ్గే అవకాశం ఉంటుంది కాబట్టి అలాంటి వాటికి దూరం ఉండటం మంచిది.

## కంపెనీల పని తీరు పరిశీలన

దీర్ఘకాలంగా మంచి లాభదాయకంగా పనిచేస్తూ, వాటా దార్లకు క్రమం తప్పకుండా డివిడెండ్లు, బోనస్‌లు అందించిన కంపెనీలను ఎంచుకోవడం మంచిది. పరిశ్రమలలో ఆయా సంస్థల పని తీరు, లాభదాయకత ఎలా ఉంది బేరీజు చేసుకోవాలి. ఇదే రంగంలోని ప్రత్యర్థి కంపెనీల షేరు ధరతో పోల్చి చూసుకోవాలి. ప్రస్తుత స్థాయి నుండి ధర అభివృద్ధి చెందే అవకాశం ఉందా లేదా అని చూడాలి. పెద్ద సంస్థగా షేరు, ప్రతికూల పరిస్థితులను అధిగమించగలిగే నేర్పు, ఆర్థిక ఒత్తిళ్లు అధికమైనప్పుడు బ్యాంకులు. ఆర్థిక సంస్థల నుండి రుణాలు పొందగలిగి పరపతి కొత్తగా పరిశోధనలు చేపట్టగల నేర్పు. కొత్త టెక్నాటలజీని సులభంగా ఆకలింపు చేసుకొని దానిని అవలంభించడం, ఉత్పత్తుల అమ్మకానికి మార్కెట్ పై పట్టు ఉండటం. వంటి లక్షణాలు ఉంటే ఆ కంపెనీకి మరియు ఆ షేరుకు ఎలాంటి డోకా ఉండదని చెప్పాలి ఇందుకు భిన్నంగా చిన్న సంస్థల షేరు తక్కువ ధరకు లభించవచ్చు. కాని, తరచూ హెచ్చు తగ్గులకు లోను అవుతుంది. మార్కెట్ లోకి ప్రవేశించిన సమయంలో ఇలాంటి సంస్థలను అర్థం చేసుకోవడం కష్టం కాబట్టి వాటికి దూరంగా ఉండటం మంచిది.

మార్కెట్ లో ఎప్పుడు మంచి కంపెనీల మీదనే మన దృష్టి ఉండాలి. ఉన్నతమైన యాజమాన్య నిర్వహణలో ఉన్న కంపెనీలు మంచి పనితీరు కనబరుస్తాయి. యజమాన్య పరమైన ఇబ్బందులు ఉన్న కంపెనీల జోలికి అసలు పోవద్దు. మార్కెట్ విలువ కనిష్ఠ స్థాయిలో ఉన్నప్పుడు విదేశీ కంపెనీలు నాణ్యమైన కంపెనీలను కొనుగోలు చేసే అవకాశం ఉంది. అటువటి కంపెనీలను గుర్తించగలిగి వాటిలో పెట్టుబడి పెడితే మంచిది.

అలాగే మార్కెట్ పతనాన్ని కూడా తట్టుకొని నిలబడే కొన్ని రంగాలు ఉంటాయి ఎప్పటికప్పుడు అలాంటి కంపెనీలను విశ్లేషించి వాటిలో పెట్టుబడి పెట్టాలి ఉదా:- ఫార్మా రంగం.

# 49. ఫండమెంటల్ అనాలసిస్ మరియు రేషియో అనాలసిస్

ఫండమెంటల్ అనాలసిస్ అనునది డే ట్రేడింగ్ లేదా షార్ట్ టర్మ్ ఇన్వెస్ట్ మెంట్ కొరకు కాకుండా దీర్ఘకాలిక పెట్టుబడుల గురించి ఉద్దేశించబడింది కనుక ఎవరైనా మార్కెట్లో దీర్ఘకాలము కోసం పెట్టుబడి పెట్టడానికి ప్రణాళికలు రూపొందించుకొంటే అప్పుడు వారు ఫండమెంటల్ అనాలసిస్ తప్పకుండా చేయాలి ఎల్లప్పుడూ మంచి ఫండమెంటల్ అనాలసిస్ గల కంపెనీల యందు దీర్ఘకాలం కోసం పెట్టుబడి పెట్టిన వాటాదారులకు మంచి రాబడిని అందిస్తాయి.

అద్భుతమైన పెరుగుదల గల స్టాక్స్ కనుగొనేందుకు కింది సాధనాలను ఉపయోగిచండి.

ఇవి మీకు అర్థం కావాడానికి చాలా సులభమైన పదాలలో వివరించడం జరిగినది మీరు ఫార్ములాలు గుర్తుంచుకొనే అవసరం లేదు అలాగే వీటిని లెక్కించడానికి కష్టపడనవసరం లేదు ఇవి అన్ని ప్రతి బాలన్స్ షీటు నందు లభ్యం అవుతాయి.

1) Earning per share - EPS
2) Price to Earning Ratio - PE
3) Projected Earning Growth - PEG
4) Price to Sales Ratio - PS
5) Price to Book Ratio - PB
6) Dividend Yield
7) Return on Equity
8) Debit ratio
9) Compan's announcements
10) Profit after Tax - PAT

**గమనిక :** మీరు ఏదైనా ఒకే సాధనంతో మీ పెట్టుబడి పెట్టడానికి నిర్ణయం తీసుకోవద్దు. అన్ని సాధనాలతో పరిశీలించి మంచి అద్భుతమైన స్టాక్‌ను ఎన్నుకోండి.


## Earning Per Share - EPS

ఈ నిష్పత్తి సంస్థలో గల ప్రతి వాటాకు ఎంత ఆదాయం వస్తుందో అనగా ఒక్క షేరుకు ఎంత రాబడి వస్తున్నదో తెలియ చేస్తుంది. EPSను లెక్కించే విధానంలో వచ్చిన నికర లాభం ను మొత్తం వాటాలతో విభజించడం ద్వారా పొందవచ్చు.

EPS = నికర లాభం / సంస్థలో గల మొత్తం వాటాల సంఖ్య

**A,** B అనే కంపెని 2 కోట్ల వాటాలను కలిగి ఉండి గత 12 నెలల్లో 4 కోట్ల రూపాయాల లాభం పొంది ఉంటే అప్పుడు ఆ కంపెని యొక్క EPS 2 రూపాయలు అని అర్థం.

కంపెనీ X 15 వాటాలను కలిగి, కంపెనీ Y 25 వాటాలను కలిగి ఉండి రెండు కంపెనీ ల ఆదాయం 150 రూపాయలు అనుకొంటే X కంపెనీ EPS 15, Y కంపెనీ EPS 27 ఐతే మనం తప్పకుండా కంపెని X నందు పెట్టుబడి పెడతాం. కాని, పెట్టుబడి పెట్టడానికి EPS ఒక్క దాని ద్వారా నే నిర్ణయం తీసుకోకూడదు.



"Nope, our financial report doesn't look any better in 3D"

## P/E Ratio

ఒక్క షేరు అధిక విలువ కలిగి ఉన్నదో లేక తక్కువ విలువ కలిగి ఉన్నదా అని తెలుసుకొనుటకు P/E Ratio ఉపయోగిస్తాము.

**P/E Ratio** =మార్కెట్ నందు షేర్ ధర/ ఒక్కో షేరు మీద వచ్చే రాబడి (EPS).

AB కంపెనీ ప్రస్తుతం 20 రూపాయల వద్ద ట్రేడింగ్ అవుతూ ఉంటే దాని EPS 4 ఐతే దాని P/E 5గా ఉంటుంది. P/E రేషియో అనునది ఆ కంపెనీలో మీరు పెట్టిన పెట్టుబడి ఎన్ని సంవత్సరాలలో రాగలదో తెలియచేస్తున్నది. మంచి పెద్ద కంపెనిల P/E రేషియో అధికంగానే ఉంటుంది. మీరు చేయవలసినదల్ల తక్కువ P/E రేషియో కలిగి ఉండి మంచి అభివృద్ధి గల కంపెనిని ఎన్నుకోవటం.

## బుక్ వాల్యూ

సాధరణ పదంలో చెప్పాలంటే బుక్ వాల్యూ అనగా ఒక కంపెనీని ఈ మూసివేస్తే దాని వాట దారులకు ఒక్కో షేరుకు వచ్చే విలువ, ఒక కంపెనీ షేరు బుక్ వాల్యూ కంటే మార్కెట్ లో తక్కువగా కాని, అధికంగా కాని ట్రేడ్ అవడం జరుగుతుంది. ఇది ఆ షేరుకు మార్కెట్‌లో ఉన్న డిమాండ్‌ను బట్టి ఆధారపడి ఉంటుంది.

## Prie to Book Ratio - PB Ratio

PB Ratio - Share price / Book value per share

## Projected earnings growth - (PEG)

PEG అనునది స్టాక్ యొక్క P/E నిష్పత్తి తీసుకొని మరియు తదుపరి సంవత్సరం కోసం దాని ఆదాయంలో అంచనా వేసినా శాతం వృద్ధి శాతంతో విభజించడం ద్వారా పొందవచ్చు. మీరు ఒక స్టాక్ యొక్క ఆదాయం మరుసటి సంవత్సరము 20% పెరుగుతుందని భావిస్తున్నారు ఆ స్టాక్ యొక్క P/E నిష్పత్తి 40 ఐతే స్టాక్ 2 యొక్క PEG 2గా ఉంటుంది సాధారణంగా తక్కువ PEG కలిగిన స్టాక్ మంచి విలువ ఉంటుంది.

**PSR** (ప్రైస్ **to** సేల్స్ నిష్పత్తి)

ఇది ఒక్క షేరు ధరకు మరియు దాని అమ్మకాలకు గల నిష్పత్తిని తెలియ చేస్తుంది. ఈ సంఖ్య 3 కంటే తక్కువగా ఉండాలి. 3 కంటే అధికంగా ఉన్నట్టు ఐతే నిపుణుల అనుభవాల ప్రకారం ఆ కంపెని తప్పక లాస్ అవుతుంది. ఈ సంఖ్య 1 కంటే క్రింద ఉంటే మంచి విజయం సాధిస్తుంది.

## Returns on Enquiry (ROE)

ఇది కంపెనీ యొక్క సామర్థ్యం నకు సూచనగా ఉపయోగిస్తారు ఇచ్చిన వనరులతో ఎంత లాభాన్ని కలుగచేస్తుంది అని చూస్తారు 20% లేదా దాని కంటే అధికంగా ఉంటే మంచిది.

## Debt-to-Equity Ratio

ఈక్విటి మూలధనంతో కంపెనీ మొత్తం రుణాన్ని విభజించడం ద్వారా వస్తుంది ఇది సున్నా ఉండకపోయిన 1 కంటే అధికంగా ఉండక పోతే మంచిది. అధికంగా ఉంటే కంపెనీ పై అధిక రుణ భారం ఉండటంతో లాభాలలో చాల వరకు వడ్డీ లకే వెళ్ళుతుంది

## ROI - పెట్టుబడి పై రాబడి

మీరు యంత్రాలు, భూమి మొదలగు వాటి మీద 1 కోటి పెట్టుబడి పెట్టి ఉంటే మీకు నికర లాభం 25 లక్షల లాభం వస్తే ROI 25% ఉంది అంటారు. ఈ ROI పరిశ్రమ, పరిశ్రమకు తేడా ఉంటుంది. కొన్ని పరిశ్రమలలో అది కేవలం 10-15% కావచ్చు. కొన్ని పరిశ్రమలలో అది 35-40% కావచ్చు.

**బీటా**

బీటా అనేది ఇండెక్స్ తో పోల్చితో స్టాక్ ఎలా ప్రవర్తిస్తున్నాదో లెక్కిస్తుంది. అదిక బీటా ఉంటే ఆ స్టాక్‌లో అధిక ఊగిసలాట ఉన్నట్లు. ఒక వేళ నెగెటీవ్

బీటా ఉండే ఇండెక్స్ కు వ్యతిరేకంగా ఉన్నట్టు. అనగా ఇండెక్స్ పెరిగితే స్టాక్ పడిపోవడం, ఇండెక్స్ పడిపోతే స్టాక్ పెరగడం జరుగుగుంది.

## వాల్యూమ్

వాల్యూమ్ అనేది స్టాక్ లిక్విడిటి కి ఒక సూచిక. లిక్విడిటి లేని స్టాక్ పెరగడం లేదా పడటం అనునది అత్యంత నాటకీయంగా జరుగుతుంది. అంతే కాకుండా వాటి కొనుగోలు ధర మరియు అమ్మకం ధర మధ్య తేడా కూడా భారీగా ఉంటుంది. వాల్యూమ్ అనేది సప్లయ్ మరియు డిమాండ్ లెక్కించడానికి ఒక కీ మార్గం. వాల్యూమ్ పెరగడం అనేది మారుతున్న దోరణి కి సూచన. ఒక స్టాక్ అసాధారణంగా అధిక వాల్యూమ్ తో ఎరిగితే దానిలో అధిక కొనుగోళ్లు జరిగినట్టు. ఒక స్టాక్ అసాధరణంగా భారీ వాల్యూమ్ లో పడిపోతే అధిక అమ్మకాలు జరిగినట్టు.

## మార్కెట్ కాపిటలైజేషన్

మార్కెట్ కాపిటలైజేషన్ అనగా ఒక కంపెనీకి మార్కెట్ లోగల షేరు ధర ని దాని మొత్తం వాటాలతో గుణించడం వలన వస్తుంది అధిక మార్కెట్ కాపిటలైజేషన్ గల పేరు మంచిది.

మార్కెట్ కాపిటలైషేన్ = మార్కెట్ లో పేరు ధర × మొత్తం పేర్ల సంఖ్య.

## కంపెనీ నిర్వహణ

కంపెనీ యొక్క టాప్ మేనేజ్‌మెంట్ ఎవరు అనేది కూడా చాలా ముఖ్యమే. ఎందుకంటే కంపెనీ భవిష్యత్తు వారి నిర్ణయాల మీదనే ఆధారపడి ఉంటుంది. కంపెనీ ఫలితాలు, కంపెనీ నిర్వహణ సామర్థ్యం నిజాయితీ మొదలగు వాటి మీద ఆధారపడి ఉంటుంది. డైరెక్టర్ అందరిలో కీ కూడా దర్శకులు యం.డి. (మేనేజింగ్ డైరెక్టర్) చాలా ముఖ్యమైన వ్యక్తి ఈ యం.డి. అనే వ్యక్తి సమర్థుడై ఉండాలి.

## ఆదాయాలు / సేల్స్ పెరుగుదల

ఆదాయాలు సంస్థ గడిచిన కాలంలో ఎంత రాబడి పొందినది తెలుపుతుంది. సేల్స్ అనేవి కంపెనీ యొక్క ప్రత్యక్ష పనితీరును తెలుపుతాయి. మునుపటి సంవత్సరం కంటే అమ్మకాల పెరుగుదల రేటు స్టాక్ యొక్క వాల్యుయేషన్ పైన సానుకూల ప్రభావంఉంటుంది. ఆదాయాలు / సేల్స్ పెరుగుదల అనునది కంపెని యొక్క అభివృద్ధి ని తెలుపుతుంది.

## డివిడెండ్ యీల్డ్ :

ఇది కంపెని డివిడెండ్ మార్కెట్ ధరలో ఎంత శాతమో తెలుపుతుంది. ఉదాహరణకు 100 రూపాయల మార్కెటు ధర గల కంపెనీ 5 రూపాయల డివిడెండ్ ప్రకటిస్తే అధి 5% ( 5 / 100) డివిడెండ్ యీల్డ్ అవుతుంది.

ఫండమెంటల్ అనాలసిస్ చేస్తున్నప్పుడు మీరు ఈ మూడు లక్షణాలను కలిపి చూడాలి. ఎకానమీ, ఇండస్ట్రీ, కంపెనీ.

**ఎకానమీ విశ్లేషణ**

**GNP** Growth - Favorable
Decline - Unfavorable

**Inflation -** Stable / Decrease - Favourable
Rise - Unfavourable

**Economy -** Boom- Favourable
Recession - Unflavourable

**Housing Construction Activity;**
Increase in activity - favourable
Decrease in Activity - Unfavourable

**Employmet -** Inncrease - favourable
Decrease - unfavourable

**Interest Rates -** low - favourable
High - unfavourable

**Strength of the Rupee in Forex market**
Strong - Favourable
Weak - Unflavourable

## ఇండస్ట్రీ విశ్లేషణ

ప్రతి పరిశ్రమ నాలుగు విభిన్న దశలతో ఒక జీవిత చక్రం లాగా ఉంటుంది.

1) Pioneering stage
2) Expansion (growth) stage
3) Stagnation ( mature) stage
4) Decline stage

ఒక పరిశ్రమ యొక్క నిర్దిష్ట దశ ను అమ్మకాలు, లాభాలు మరియు వృద్ధి రేటు మొదలగు అంశాల ప్రతిపాదికన నిర్ణయిస్తారు. మీరు పెట్టుబడి అనునది మొదటి దశలో, కాని రెండవ దశలో కాని పెట్టి మూడవ దశలో బయటకు వచ్చేయాలి.




"It's a restaurant that a lot of Stock Exchange people use."

**కంపెనీ విశ్లేషణ**

కొన్ని సమయాలలో ఏదైనా సెక్టర్ చాలా ఆకర్షణీయంగా కనిపించవచ్చు. కానీ, ఆ సెక్టర్‌లో గల అన్ని కంపెనీలు బాగా పనిచేయడం సాధ్యం కాకపోవచ్చు. అలాగే కొన్ని కంపెనీలు బాగా పనిచేస్తున్న ఆ సెక్టర్ ఆకర్షణీయంగా ఉండకపోవచ్చు. అందువలన ఒక కంపెనీలో పెట్టుబడుల సమయంలో మీరు సంస్థ గురించిన ఆర్థిక మరియు నాన్ ఆర్థిక అంశాలను పరిగణలోకి తీసుకోవాల్సి ఉంటుంది అవి.

కంపెనీ యొక్క చరిత్ర మరియు చేస్తున్న వ్యాపారం.

మార్కెట్ వాటా.

టాప్ మేనేజ్‌మెంట్.

పేటేంట్లు మరియు వ్యాపార చిహ్నాలు.

విదేశీ కొలాబరేషన్ భవిష్యత్తు లో అవసరమైతే దాని లభ్యత.

మార్కెట్ లో పోటీ, నాణ్యత ప్రస్తుతం మరియు భవిష్యత్తులో.

భవిష్యత్తులో వ్యాపార ప్రణాళికలు మరియు ప్రాజెక్టులు.

EPS దాని పెరుగుదల మరియు రేటింగ్.

P /E నిష్పత్తి.

అమ్మకాలు, డివిడెండ్‌లలో పెరగుదల

# 50. షేర్లు అమ్మడంలో మెళుకువలు

షేర్లను కొనటం కన్నా అమ్మటం మరింత క్లిష్టమైన వ్యవహారం. మీరు ఏ షేరు కొన్న దాని విలువ, వ్యవధుల విషయంలో మీకు నిర్దిష్ట లక్ష్యం దానికి కట్టుబడే క్రమశిక్షణ ఉండాలి. ఉదాహరణకు మీరు ఒక షేరును రూ.100కి కొన్నారు. ఏడాది లోపు ఇందులో పెట్టుబడులు కొనసాగించాలి అన్నది మీ లక్ష్యం. వృద్ధి అవకాశాలను పరిగణలోకి తీసుకొని ఆరు నెలల్లో మీ షేరు ధర రూ.150/- పెరుగుతుంది అని అంచనా వేసారు. స్వల్ప కాలంలోనే ఈ షేరు ధర అంచనా వేసిన స్థాయికి పెరిగినది అనుకోండి. తక్షణం అమ్ముకోవటమే ఉత్తమం. మీరు మార్కెట్ లో ఎక్కువ కాలం కొనసాగే లక్ష్యంతో పెట్టుబడులు పెట్టడం నిస్సందేహంగా మంచిది. అయినా తక్కువ కాలంలోనే ఒక సీదా సాదా షేరు లోనే ఆసాధారణ వృద్ధి కనిపించినప్పుడు మరిన్ని లాభాల కోసం వేచి ఉండటం కంటే అమ్ముకోవడం అన్ని విధాల మంచిది. ఉదాహరణకు రూ.50కి కొంటె రూ.100 పెరిగింది, ఇప్పుడు అమ్ముకుంటే రేపు రూ.150/- అవుతుందేమో? అన్న అనుమానం చాలా మందిని వేధిస్తుంది. షేరు ధర పెరుగుతూ మరింత వృద్ధి సాధించే అవకాశం కనిపిస్తుంటే "ట్రైలింగ్ స్టాప్ లాస్" పద్ధతిని అనుసరించాలి. ఉదాహరణకు షేరు ధర రూ.100 కి పెరిగింది. అనుకోండి రూ. 100 కి తగ్గగానే అమ్మేయాలి అని బ్రోకర్ కి చెప్పాలి. ఒక వేళ షేరు ధర మరింత పెరిగి రూ.120 చేరితే అపుడు రూ.115 కంటే తగ్గితే అమ్మాలి. ఇలా ధరలో మార్పులకు అనుగుణంగా లక్ష్యాన్ని సవరించుకోవాలి లాభాలు చేజారిపోకుండా కాపాడుకోవటం ఈ పద్ధతిలో ముఖ్యాంశం. ఒక వేళ మీరే స్వయంగా ఆన్ లైన్ ట్రేడింగ్ చేసుకున్న ఈ పద్ధతిని పాటించాలి. షేరు మార్కెట్‌లో నష్టాల పాలుగాకుండా ఉండాలి అంటే సంతృప్తి ముఖ్యం. రూ. 50 కొన్ని షేరు రూ.250 పెరగగానే అమ్ముకోకుండా రూ.1000 వరకు పెరుగుతుంది అని ఆశిస్తే ఎదురు దెబ్బ తీనాల్సి రావచ్చు. మీరు కొన్న షేర్ల ధరలు గణనీయంగా పెరిగినప్పుడు క్రమ పద్ధతిలో అమ్మకాలు ప్రారంభించి

లాభాలు పొందడం మంచిది. ఉదాహరణకు మీరు రూ.25 ధరకు 1000 షేర్లు కొంటే రూ.70కి పెరిగితే 25 శాతం, రూ.150కి పెరిగితే మరో 25శాతం అమ్ముకోండి. ఈ విధంగా వచ్చిన లాభాన్ని మరో షేరులో కాని లేదా మ్యూచువల్ ఫండ్‌లో కాని పెట్టుబడిగా పెట్టండి. లేదా, మరో అవకాశం కొరకు ఎదురు చూడండి.

**షేర్స్ అమ్మడంలో ఎంత జాగ్రత్తగా ఉండాలో ఈ క్రింది కథ చదవండి.**

ఒకానొక గ్రామంలో ఒక వ్యక్తి వచ్చి తానూ కోతులను రూ.10 లకే ఒక్కటి చొప్పున కొంటాను అంటాడు. దానితో ఆ గ్రామ ప్రజలు అందరు తమ చుట్టూ ప్రక్కల, అడవిలో గల కోతులను చూసి వాటిని పట్టుకోవటానికి అడవికి వెళ్ళి వాటిని తీసుకువచ్చి ఆ వ్యక్తికి ఇస్తారు. ఆ వ్యక్తి వెయ్యి కోతులను రూ.10ల చొప్పున కొంటాడు. ఈ సారి సరఫరా తగ్గడంతో మళ్ళీ వచ్చిన ఆ వ్యక్తి ఈ సారి రూ.20 కు చొప్పున కోతులను కొంటాను అంటాడు. అప్పుడా ఆ గ్రామస్తులు తమ శక్తిని అంత ఉపయోగించి కోతులను పట్టుకువచ్చి ఆ వ్యక్తి అమ్ముతారు. ఈ సారి ఆ వ్యక్తి ధరను రూ.25 లకు పెంచుతాడు కాని గ్రామ ప్రజలు ఎంత ప్రయత్నించిన కోతులను మునుపటిలా పట్టుకు రాలేకపోతారు. ఎందుకంటే అప్పటికి వారు చాలా కోతులను ఆ వ్యక్తికి అమ్మివేశారు. మరల ఆ వ్యక్తి ఈవిధంగా ప్రకటించేను, నేను ఇప్పుడు కోతులను రూ. 50/-ల చొప్పున కొంటాను కాని నా వ్యాపార నిమిత్తం నేను దగ్గరలోని పట్నం వెళ్తున్నాను. నా బదులు నా అసిస్టెంట్ వచ్చి మీ దగ్గర కోతులను కొంటాడు అని చెప్పి పట్నం వెళ్ళిపోతాడు. ఆ వ్యక్తి వెళ్ళగానే అతని అసిస్టెంట్ బోనులో కోతులను పట్టుకొని వస్తాడు. అని అన్ని కూడా ఇంతకుముందు ఆ గ్రామ ప్రజలు అమ్మినవే గ్రామ ప్రజలు ఈ సారి కోతులను పట్టుకురాలేక పోతారు. ఎందుకంటే అదివరకే వాళ్ళు అన్ని కోతులను పట్టుక వచ్చి ఆ వ్యక్తికి అమ్మేశారు కాబట్టి. దీనిని గమనించిన ఆ అసిస్టెంట్ నా దగ్గర బోనులో ఉన్న అన్ని కోతులు మీకు. రూ.35 చొప్పున అమ్ముతాను మీరు వాటిని మా యజమాని తిరిగి వచ్చిన తరువాత

రూ.50 చొప్పున అమ్మవచ్చు అని చెప్తాడు. దానితో గ్రామ ప్రజలు తమ వద్ద ఉన్న డబ్బుతో మొత్తం కోతులను కొంటారు. కాని తర్వాత ఆ గ్రామ ప్రజలు మరల ఆ వ్యక్తిని కాని లేక అతని అసిస్టెంట్‌ను కాని చూడలేదు. ఈ కథలోని నీతిని గ్రహించండి. మన మార్కెట్లో ఇప్పుడు FIIలు కూడా ఈ విధంగా నే ప్రవర్తిస్తున్నారు.

## 51. షేరు మార్కెట్ గురించి అపోహలు

**అపోహ :** లాభనష్టాల గురించి ఖచ్చితంగా చెప్పలేం కాబట్టి షేర్ మార్కెట్ అంటే జూదం కింద లెక్కని చాల మంది అపోహపడుతుంటారు. అందుకనే ఎక్కువ శాతం మంది షేర్ల జోలికి పోరు.

**వాస్తవం:** జూదం అంటే గాలివాటం వ్యవహారం. మీ అదృష్టాన్ని బట్టి ఫలితం ఆధారపడి ఉంటుంది. ఒడిన వ్యక్తి నుండి గెలిచినా వ్యక్తి జేబులోకి డబ్బు చేరుతుంది. అంతే స్టాక్ మార్కెట్ దీనికి భిన్నం. కొందరి తీరు జూదాన్ని తలపించినా, అది వారి లోపమే తప్ప మార్కెట్‌ది కాదు. మార్కెట్‌లో పెట్టుబడి వల్ల సంపద పోగు అవుతుంది. ఒక కంపెని వాటాలు కొనడం అంటే ఆ కంపెనీ యాజామాన్యంలో వాటా తీసుకున్నట్లే లెక్క, కంపెని పరిస్థితి గురించే కాదు, దేశకాలమాన పరిస్థితులపట్ల కూడా అవగాహన ఉండాలి. అన్ని తెలుసుకొని చూసుకొని పటిష్టమైన కంపెనీల షేర్లు కొంటె నష్టాలకు అవకాశాలు తక్కువ.

**అపోహ :** ఇతర పెట్టుబడి సాధానాలతో పోలిస్తే షేర్లతో రిస్కు ఎక్కువ.

**వాస్తవం :** రిస్కు అన్నదాన్ని అర్థం చేసుకోవటం లోనే చాలా మంది పప్పులో కాలేస్తుంటారు. భారీగా నష్టాల పాలై నిర్వహణలో అవకతవకలు పాల్పడి “జెడ్” గ్రూప్‌లోకి చేరిన కంపెనీ షేరులో పెట్టుబడి పెట్టడం అంటే చాలా రిస్కు తీసుకున్నట్లే. కాబట్టి వీటి ద్వారా ఎక్కువ రాబడి వస్తుంది. అని భ్రమపడే వారిని

దేముడు కూడా రక్షించలేదు.  జాగ్రత్తగా షేర్లు కొంటె గణనీయంగా లాభాలు పొందటానికి అవకాశాలు ఎక్కువే.

**అపోహ :** క్షీణిస్తున్న ప్రతి షేరును కొనాలి అని, పెరుగుతున్న ప్రతి షేరును విక్రయించాలి అని ఎందరో భావిస్తుంటారు.

**వాస్తవం :** తక్కువ ధరలో కొని ఎక్కువ ధరలో అమ్మాలి షేర్లలో లాభార్జనకు ఇదే మార్గం. పెరుగుదలకు, పతనానికి కారణాలు ఏమిటో తెలుసుకొని ముందడుగు వేయాలి. పటిష్టమైన కంపెని షేరు ధరలో క్షీణత, బలహీన కంపెనీ పేరు ధర పెరుగుదల తాత్కాలికము.

**అపోహ :** షేరే ఏదైనా కానీయండి క్షీణిస్తే చాలు కొనేయ్యాలి అని పెరిగితే చాలా అమ్మేయ్యాలి అని ఎక్కువ మంది అనుకుంటారు.

**వాస్తవం :** షేరు మార్కెట్‌లో హెచ్చుతగ్గులు సహజం ధర క్షీణిస్తే భయపడాల్సిన పనిలేదు. అలాగే ఇపుడు అధిక స్థాయిలో ఉన్న షేరు ధర ఎపుడు దిగిరాదు. అని అనుకోవద్దు ఒకప్పుడు రేషియో చేరిన షేరు ధర ప్రస్తుతం రూ.15 వద్ద ఉంది కొన్నాళ్ళ క్రిందట రూ.5 వద్ద ఉన్న మరో షేరు ఇపుడు రూ.10 వద్ద ఉంది. ఈ రెండింటిలో మీరు ఏ షేరు కొంటారు ముందటికదా చాలా మంది చేసే పొరపాటు ఇది  ఇదివరకటిలా రేషియో కు చేరకపోతుందా? అన్న ఆశతో పెట్టుబడులు పెట్టే చేతులు కాల్చుకొని వారెందరో మంచి పనితీరు కనబరుస్తున్న కంపెని పేరును తగిన ధరకు కొనడమే మీ లక్ష్యం కావాలి.

**అపోహ :** ద్రవ్యోల్బణం అధికంగా ఉన్నప్పుడే షేర్లు కొనాలి.

**వాస్తవం :** ఎక్కువ రాబడి ఉంటేనే ద్రవ్యోల్బణ రేటును మించి వాస్తవ ఆదాయం పొందగలరు. స్థిర ఆదాయ పెట్టుబడి సాధనాలతో ఇది సాధ్యం కాదు ఎక్కువ రాబడి ఉన్న షేర్లే ఎందుకు దారి చూపుతాయి.

# 52. మన దగ్గర ఉన్న షేర్లు బాగా పడపోయినచో వాటిని ఎప్పుడు ఆవరేజ్ చేయాలి?

అవరేజ్ అనునది ఎప్పుడు ఫండమెంటల్‌గా చాలా స్ట్రాంగ్‌గా ఉన్న స్టాక్‌లలో మాత్రమే చేయాలి. అంతే కాని ప్రతి స్టాక్ నందు చేయకూడదు.

ఆవరేజ్ ఎపుడు ఒక్కసారి చేయకూడదు స్టెప్ బై స్టెప్ చేయాలి.

బేర్ మార్కెట్లలో కూడా పంథమెండటల్‌గా బలమైన స్టాక్స్‌ను అవరేజ్ చేయుటకు వెనుకాడవద్దు.

మీరు ఆవరేజ్ చేసిన స్టాక్ మరింత పతనం ఐతే తట్టుకోలేక పోతే ఆవరేజ్ చేయవద్దు.

ఆవరేజ్ చేయడం తప్పేమి కాదు మీకు తక్కువ ధర వద్ద మంచి స్టాక్ మరింత కొనడానికి కలిగిన అవకాశంగా భావించాలి.

పడిపోతున్న అన్ని స్టాక్‌లను ఆవరేజ్ చేయవద్దు పడిపోతున్న అన్ని స్టాక్‌లు అవరేజ్ చేయడానికి సరిపోవు.

ఫండమెంటల్ గా చాలా స్ట్రాంగ్ గా ఉన్న స్టాక్‌లను, మీ వద్ద గల ఫండమెంటల్‌గా వీక్‌గా గల స్టాక్‌లను అమ్మడం ద్వారా చేయండి.

ఆవరేజ్ అనేది ఎన్నడూ కూడా షార్ట్ టర్మ్ కొరకు చేయవద్దు. ఆవరేజ్ నుండి ఫలితాలు త్వరగా ఆశించవద్దు.

# 53. వాటాదారుల హక్కులు

మీరు ఒక్క కంపెనీ షేర్లు కొన్నారు అంటే మీరు ఆ కంపెనీలో వాటాదురునిగా చేరినట్లు లెక్క, దానితో మీకు కొన్ని హక్కులు సంభవిస్తాయి.

**వాటాదారుగా వ్యక్తిగతంగా :**

బాలన్స్ షీటు, లాభ నష్టాలతో కూడిన వార్షిక నివేదిక, ఆడిటర్ నివేదిక కాపీలు అందుకోవడం.

స్వయంగా కాని, ప్రాక్సీ ద్వారా కాని సర్వసభ్య సమావేశాలలో పాల్గొని వోటు వేయడానికి.

వార్షిక సర్వసభ్య సమావేశం (ఎ.జి.యం.) ఆమోదించిన తర్వాత సకాలంలో డివిడెండ్ అందుకోవటం.

ఏ.జి.యం.లో ఆమోదించిన తరువాత బోనస్, రైట్స్ లు అందుకోవటం.

వాటాదారుల సమావేశం ఏర్పాటు చేయాలి అని ఆదేశించాలంటూ సీఎల్‌బినీ కోరడం.

ఏజియం కి సంభవించిన మినిట్ పుస్తకాలను పరిశీలించడం.

కంపెనీకి వ్యతిరేకంగా సివిల్ క్రిమినల్ కేసులు దాఖలు చేయడానికి.

కంపెనీ మూసివేయాలంటూ పిటీషన్ దాఖలు చేయడానికి.

కంపెనీ ఆస్తులు అమ్మగా మిగిలిన దానిలో వాటా కోరడానికి హక్కు ఉంది.

ఒక వాటాదారుగా, వ్యక్తిగతంగా హక్కులతో పాటు కొన్ని సమిష్టి హక్కులు కూడా ఉన్నాయి.

అసాధరణ సర్వసభ్య సమావేశం (ఈ జిమ్) ఏర్పాటు చేయాలని

ఏదైనా తీర్మానంపై ఓటింగ్ కోరటానికి, కంపెనీ వ్యవహారాలపై దర్యాప్తు చేయాలంటూ సిఎల్‌బి కి దరఖాస్తు చేసుకోవడానికి.

వాటాదారుల హక్కులను అనగాదొక్కినా, నిర్వహణ లోపాలు తలెత్తినా, తగిన పరిహారం కోసం దరఖాస్తు చేసుకోవచ్చు.

# 54. వారెన్ బఫెట్, జాన్ టెంపుల్టన్ చెప్పిన ఇన్వెస్టర్ గుర్తుంచుకోవలసిన విషయాలు

ఇన్వెస్ట్మెంట్ నిపుణులు వారెన్ బఫెట్, జాన్ టెంపుల్టన్ చెప్పిన అమూల్యమైన విషయాలు :

దైవాన్ని ప్రార్థించి పెట్టుబడులకు శ్రీకారం చుట్టండి. మనసు ప్రశాంతంగా ఉంటే సరైన నిర్ణయం తీసుకోవడానికి అవకాశం ఉంటుంది.

మార్కెట్‌ను మించి లాభాలు సాధించడటం ఎంతో కష్టమైన పని. సాధారణ ఇన్వెస్టర్ కంటే తెలివైన నిర్ణయాలు తీసుకోవటం అసాధ్యం కాదు. పెద్ద పెద్ద సంస్థలను నడిపే వారికంటే తెలివైన నిర్ణయాలు తీసుకోవటమే అసలైన సవాల్.

పెట్టుబడులు పెట్టండి అతే కాని ఊరికే కొనటం, స్పెక్యులేషన్ చేయడం చేయవద్దు స్టాకు మార్కెట్ జూదశాల కాదు.

మీరు చూడాల్సినది పెట్టుబడి పెట్టే షేరును కాని, మార్కెట్‌ను కాదు. కొన్ని షేర్లు మార్కెట్ క్షీణతలో ఉన్న పెరుగుతాయి.

మార్కెట్ వృద్ధిలో ఉన్నా కొన్నిషేర్లు తగ్గుతాయని గుర్తించండి. మార్కెట్ తీరుతెన్నులను బట్టి కాక మంచి చెడ్డలను ఎంచి ఒక్కొ షేర్ ను ఎంచుకోవాలి.

మంచి షేర్లలో లాభసాటి ధరకు దొరికి వాటిపై దృష్టి పెట్టండి నూటికి నూరుపాళ్ళు మంచిది అని చెప్పదగ్గ షేరు ఏది ఉండదని తెలుసుకోవాలి.

తక్కువ ధరకు షేర్లు కొనాలి అని చెప్పటం సులభం. ఆదరించటం కష్టం. షేర్ల ధరలు ఎక్కువగా ఉన్నప్పుడు అనేకమంది ఇన్వెస్టర్లు కొంటుంటారు. గిరాకి తక్కువగా ఉంటే ధరలూ అదే స్థాయిలో ఉంటాయి. అందరూ కొనే

వాటిని మీరు కొంటే మిగిలిన వారికి అందిన ఫలితాలే మీకు లభిస్తాయి. ఈ విధానంలో మార్కెట్‌ను అధిగమించి వృద్ధి సాధించటం అసాధ్యం. సెంటిమెంట్‌ను బట్టి ఏ షేరు ను కొనవద్దు ఒక్క టిప్స్ ఆధారంగానే షేర్లను ఎంచుకోవద్దు. ఎందుకంటే మీలానే చేసేవారు అనేక మంది ఉంటారు.

పెట్టుబడులకు ముందు పరిశీలన తప్పనిసరి విజయవంతమైన కంపెనీలు ఎందుకు లాభాలు ఆర్జిస్తున్నాయో తెలుసుకోండి.

విభిన్న కంపెనీలు, పరిశ్రమలకు చెందిన షేర్లలో పెట్టుబడలు పెట్టండి. ఒక్క షేర్ల కు పరిమితం కాకుండా బాండ్ల పైనా దృష్టి పెట్టండి.

టాక్సులు, ద్రవ్యోల్బణ ప్రభవాన్ని మినహాయించగా ఎక్కువ నికర లాభం వచ్చేలా చూసుకోండి. దీర్ఘకాలిక ఇన్వెస్టర్ ల ప్రధాన లక్ష్యం ఇదే కావాలి.

పొరపాట్ల నుంచి గుణపాఠాలు నేర్చుకోండి. ఒక తప్పు వల్ల వాటిల్లిన నష్టాన్ని పూడ్చుకోవడానికి మరో పెద్ద తప్పు చేయవద్దు. మీరు కొన్న షేరు కదలికలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తుండాలి. ఒకసారి కొనేసి మరచిపోదగ్గ షేరు అంటూ ఏది ఉండదు. ఎప్పటికప్పుడు పుట్టుకొచ్చే కొత్త ప్రశ్నలకు సమాధానాలు వెతకగలిగే వాడే విజయవంతమైన ఇన్వెస్టర్ అవుతాడు.

పెట్టుబడులపై పిడివాదం పనికిరాదు. కాలాన్ని అవసరాన్ని బట్టి పెట్టుబడులను మార్చుకుంటూ ఉండాలి.

మార్కెట్లో ధరలు పతనమైతే బెంబెలెత్తిపోవద్దు. మీ వద్ద ఉన్న వాటికంటే మంచి షేరు కనిపించకపోతే పాత వాటినే కొనసాగించండి.

పతనమైన మార్కెట్ పెరగక తప్పదు. ఈ విషయాన్ని గుర్తించి ఆశాభావంతో ముందడుగు వేయండి.

అందరూ నిరాశతో ఉన్నప్పుడు మీరు కొనుగోళ్ళకు రంగంలోకి దూకండి. మార్కెట్ లో ఉత్సాహం శిఖరాగ్రానికి చేరిందంటే అమ్మకాలకు మంచి తరుణం అనే లెక్క.

కంపెనీ నిలకడగా మంచి పనితీరు కనబరుస్తుందా? లేదా? అని చూడండి ఐదు నుండి పదేళ్ళ వరకు వెనక్కి వెళ్ళి పెట్టుడబడులపై కంపెనీ ఇస్తున్న ప్రతి ఫలాన్ని పరిశీలించండి.

కంపెనీ అప్పులు ఏ స్థాయిలో ఉన్నాయి? అని చూడండి మూలధనంతో సమానంగా అప్పులు ఉంటే ప్రమాద సూచిక క్రింద లెక్క ఇలాంటి వాటికి జోలికి పోవద్దు.

లాభదాయకం అధికంగా ఉందా? క్రమంగా వృద్ధి చెందుతుందా లేదా? అని తెలుసుకోవటానికి గత ఐదేళ్ళ చరిత్ర పరిశీలించండి. లాభదాయకత పెరుగుతుంటే కంపెనీ పనితీరు బాగా ఉన్నట్లే.

కనీసం పది ఏళ్ళుగా పబ్లిక్ లిమిటెడ్ కంపెనీగా ఉన్న వాటిని ఎంచుకొండి.

కంపెనీ ఉత్పత్తులు ఒకే వస్తువుపై ఆధారపడి ఉంటే ప్రమాదం, ప్రత్యర్థులకంటే భిన్నమైన ఉత్పత్తులను తయారు చేయని సంస్థల జోలికి పోవద్దు.

వాస్తవ విలువకంటే 25% తక్కువ ధరకు అమ్ముడు అవుతుందా? వాస్తవ విలువ ఎంత అని నిర్ధారించటానికి వాణిజ్య పరమైన ప్రాథమిక అంశలే ప్రాతిపాదిక. కంపెనీ ఇవాళ అమ్మితే ఎంత విలువ వస్తుండో మదింపు చేయటం ఒక విధానం.

# 55. ప్రపంచంలో స్టాక్ ట్రేడింగ్ ఎందుకు అత్యుత్తమ బిజినెస్?

- సౌకర్యవంతమైన సమయం : No 9 am to 6 pm job or 6 am to 10 pm other business tentions
- ఎక్కడి నుండి ఐనా చేసుకోవచ్చు – ఎవరెస్ట్ శిఖరం కావచ్చు, అంటార్టికా సముద్రం కావచ్చు.
- తక్కువ పెట్టుబడి కావలసినది కంప్యూటర్ దానికి ఇంటర్నెట్ డీమ్యాట్ ఖాతా, కొంచం తెలివి
- ప్రారంభించడానికి కనీస మొత్తం సరిపోతుంది – ఒక్క షేర్ ఐనా కొనవచ్చు చివరకు చిన్న హోటల్ పెట్టుకున్న పెట్టుబడి ఎక్కువ అవుతుంది.
- ఆఫీసు, ఫర్నీచర్ లాంటివి ఏవి అవసరం లేదు.
- ఎలాంటి ఉద్యోగులు అవసరం లేదు చివరకు స్వీపర్ కూడా అవసరం లేదు. జీతాలు, లేబర్ రూల్స్ లాంటివి ఏమీ ఉండవు.
- స్టాక్ లు నిల్వ చేయడానికి ఎలాంటి గోడౌన్స్ అవసరం లేదు.
- సేల్స్ టాక్స్, ఎక్సేంజ్ టాక్స్ లాంటి టాక్స్ల ఇబ్బంది ఉండదు.
- ఎలాంటి రికార్డులు నిర్వహిచ వలసిన అవసరం లేదు.
- మీకు మీరే బాస్.
- ఆర్థిక మాధ్యం లో ఉద్యోగం ఊడుతుంది అనే బెంగ లేదు.
- మీ పై నలుగురు దృష్టి ఉండనే ఉండదు.
- పెట్టుబడిపై మంచి రాబడి.
- ఎప్పుడు కావాలి అంటే అప్పుడు రిటైర్ కావచ్చు.
- ఎలాంటి కస్టమర్స్ అవసరం లేదు.

# 56. ఫండమెంటల్ అనాలసిస్ లేక టెక్నికల్ అనాలసిస్

- మార్కెట్‌ని అంచనా వేయుటకు చాలా మంది మార్కెట్‌ను అనాలసిస్ చేస్తుంటారు. అది ఫండమెంటల్ అనాలసిస్ లేదా టెక్నికల్ అనాలసిస్ కావచ్చు. ఎవ్వరి ఆలోచనలు తగ్గట్టుగా వారు వారికి ఇష్టమైన అనాలసిస్‌ను అనుసరించవచ్చు
- టెన్నికల్ అనాలసిస్ ద్వారా ట్రేడిగ్ చేయడంలో చాలా వరకు ఖచ్చితమైన లాభాలు అందుకోవచ్చు. మార్కెట్ను అంచనా వేయవచ్చు.
- స్వల్పకాలానికి లేదా మధ్య కాలానికి ఫండమెంటల్ అనాలసిస్ పనిచేయక పోవచ్చు. కాని చివరకు మార్కెట్ ఫండమెంటల్ అనాలసిస్ ప్రకారమే పనిచేస్తుంది.
- మీరు టెక్నికల్ అనాలసిస్ ను అనుసరించాలి అనుకొంటే ఫండమెంటల్ అనాలసిస్ చేయకండి. లేదు ఫండ మెంటల్ అనాలసిస్ అనుసరించాలి అనుకొంటే టెక్నికల్ అనాలసిస్ చేయకండి రెండింటిని అనుసరించడం వల్ల మంచి కంటే చెడే ఎక్కువగా జరిగే అవకాశం ఉంది.
- టెక్నికల్ అనాలసిస్ ద్వారా ఫండ మెంటల్ లో జరగబోయే మార్పులను అంచనా వేయలేము. కాని, ఫండమెంటల్ లో మార్పులు టెక్నికల్ అనాలసిస్ అంచనాను మార్చవచ్చు. అందువలన టెక్నికల్ అనాలసిస్ పార్ట్‌టర్మ్ కి బాగా పనిచేస్తుంది.
- ఫండమెంటల్ అనాలసిస్ ద్వారా పెట్టుబడి పెట్టుటకు చాలా సహనం కావాలి. కాని ఆ సహనానికి తగ్గట్టుగా ప్రతిఫలం ఉంటుంది. టెక్నికల్ అనాలసిస్ ద్వారా పెట్టుబడి పెట్టుటకు చాలా వేగంగా స్పందించే గుణం కావాలి.
- చెట్టుపై నుండి పడుతున్న పండు నేలపై పడుతుంది అని ఇంకా చెప్పాలి అంటే ఎక్కడ పడుతుందో అంచనా వేయవచ్చు. దానినే, టెక్నికల్ అనాలసిస్ అంటారు. ఫండమెంటల్ లో మార్పులు జరగనంత వరకు అంటే ఇక్కడ క్రింద పడుతున్న పండును మధ్యలో కోతి వచ్చి అందుకోవడం అన్నమాట.

# 57. స్టాక్ మార్కెట్‌లో సంభవించే భూకంపాలు

జపాన్‌లో భూకంపాలు దాదాపుగా ప్రతి రోజు సంభవిస్తాయి. ఈ భూకంపాలు ప్రతి రోజు సంభవించడం వల్ల ఇవి జపానీస్ వారి నిత్య జీవితం లో భాగం కాబడి, వారు వీటికి అలవాటు పడి తగు జాగ్రత్తలు తీసుకున్నారు. అదే విధంగా స్టాక్ మార్కెట్ లో కూడా భూకంపాలు తరచుగా వస్తుంటాయి. కొన్ని భూకంపాలు అసాధరణంగా, ఎదురుచూడకుండా వస్తుంటాయి. వీటి గురించి మనం ఎక్కువగా ఏమి చేయలేము. కానీ చాలా భూకంపాలు తరచుగా తేలికపాటి తీవ్రతతో వస్తుంటాయి. వాటిలో కొన్ని ఇక్కడ ఇవ్వబడ్డాయి అవి రాగలిగే సమయాన్ని అంచనా వేసే వాటి నుండి జాగ్రత్త పడటమే కాకుండా వాటి నుండి లాభాన్ని కూడా పొందాలి.

1) Profit taking - మార్కెట్ లో ర్యాలీలు కొనసాగుతున్న సమయంలో లాభాల స్వీకరణ

2) Expiry - ఈ సమయంలో మార్కెట్ అధిక ఊగిసలాటలో కొనసాగును

3) 3'o clock mild earthquake - ఈ సమయంలో మార్కెట్‌లో తేలికపాటి భూకంపం సంభవించును. డే ట్రేడర్స్ అందరూ ఈ సమయం నుండి వారి పోజిషన్స్ క్లోజ్ చేయడం ప్రారంభిస్తారు. అంతే కాకుండా, పోజిషన్స్ ఆటోమేటిక్ క్లోజ్ చేసే సమయం సాధారణంగా 3 పి.యం.కి నిర్ణయించబడతాయి.

4) Short buildup in open interest - ఈ భూకంపాన్ని గనుక గుర్తుపట్టగలిగితే మీరు మంచి లాభాలు పొందవచ్చు కనీసం నష్టాల పాలు కాకుండా ఐనా ఉంటారు.

5) Longs buildup in open interest - ఇది కూడా పై దాని వలెనే.

6) Short covering - మార్కెట్ పతనం జరిగి తిరిగి కోలుకొనే సమయంలో మార్కెట్ వేగంగా ర్యాలీ జరుగును.

7) Long unwinding - మార్కెట్ ర్యాలీలో కొనసాగినప్పుడు మార్కెట్ నుండి బయటకు వచ్చే సమయంలో జరుగును.

8) Quarterly Results - మార్కెట్ లో ప్రతి మూడు నెలలకు ఒక్కసారి వచ్చే ఈ భూకంపాన్ని అంచనా వేయడం కష్టం.

9) RBI Policy announcement - ఇది కూడా మూడు నెలలకు ఒక్కసారి, కొన్ని అత్యవసర పరిస్థితుల్లో సంభవించును

10) US data release - ఇది కూడా ఎక్కువగా వస్తుంది కాని ఇది మనం నిద్రించే రాత్రి సమయంలో వస్తుంది. కాబట్టి, మనం ఏమి చేయలేము ఇందులో ముఖ్యంగా హౌసింగ్ డేటా జాబ్ లెస్ డేటా.

11) US Federal Bank policy announcement- ఈ భూకంపం సమయంలో కూడా జాగ్రత్తగా ఉండాలి.

12) Important events - ఈ సమయంలో మార్కెట్‌కి దూరంగా ఉండటం మంచిది.

13) Europian markets opening - ఇది మధ్యాహ్న సమయంలో సంభవిస్తుంది.

# 58. సమర్థవంతమైన ట్రేడింగ్ కొరకు అమూల్యమైన సూత్రాలు

Law 1 : Trde less

80% నష్టాలు అతిగా ట్రేడ్ చేయడం వల్లనే వస్తాయి.

Law 2 : use method

మీరు చేసే 80% తప్పుల నుండి కాపాడుతుంది.

Law 3 : Wait now to avoid waiting later.

ఇది మీరు చేసే 80% రాంగ్ ట్రేడ్ ల నుండి కాపాడుతుంది.

Law 4 : Learn more.

మార్కెట్ పై సరియగు పరిజ్ఞానం లేకపోవడం తో మీ అజ్ఞానం వల్లనే 80% తప్పులు జరుగుతాయి.

Law 5 : Trade is complex but trading is simple.

క్లిష్టమైన ట్రేడింగ్ ఉచ్చులో పడకుండా కాపాడుతుంది.

Law 6 : Feel the trade to sense the results.

ట్రాప్ లో ఇరుక్కోకుండా కాపాడుతుంది.

Law 7 : Emotions which claim you are good, emotions which excite you are dangerous.

ఈ ఒక్క విధానమే మిమ్ముల్ని చాలా వరకు కాపాడుతుంది.

Law 8 : Accept today Trust tommorow.

మీలోని నిరాశను పారద్రోలుతుంది.

Law 9 : Respect the difficult situation.

ఇది మీరు రాంగ్ ట్రేడింగ్ చేయడం నుండి కాపాడుతుంది.

# 59. ఏనుగు నుండి నేర్చుకోవలసిన ట్రేడింగ్ పాఠాలు

భారీ ఆకారం కలిగిన ఏనుగు నుండి మనం ఎన్నో ట్రేడింగ్ పాఠాలు నేర్చుకోవచ్చు. వాటిటో కొన్ని:

1. Stability

ఏనుగు భారీ శరీరాన్ని కలిగి ఉన్నప్పటికి నిలకడగా నిలబడి ఉంటుంది.

Trading Lesson : మార్కెట్ లో మీకు ఎంత భారీ వాటాలు కలిగి ఉన్నప్పటికి నిలకడగా ప్రశాంతతో ఉండాలి.

2. Moves in Herds

ఏనుగుల గుంపులో కనీసం 5 నుండి 100 వరకు ఏనుగులు ఉంటాయి. ఆ గుంపు ఒక ఆడా ఏనుగు నేతృత్వంలో వెళ్తాయి.

Trading Lesson: మార్కెట్‌లో బిగ్ ప్లేయర్స్ ప్రారంభించిన నేతృత్వంలో (ట్రెండ్) వెళ్ళండి

3. Throwing mud on self after bathing - స్నానం చేసిన తర్వాత స్వయంగా తన మీదకు మట్టి విసురుకోవడం ఏనుగు స్నానం చేసిన తర్వాత స్వయంగా తన పైకి మట్టి విసురుకుంటుంది.

Trading Lesson : లాభాలు వచ్చినప్పుడు ఎక్కువ ఆనందపడకుండా చాలా సులభంగా తీసుకోని ముందుకు వెళ్ళు.

4 Crows on the body.

ఏనుగుపై కాకులు వాలి దాని శరీరాన్ని సూదులతో గుచ్చుతున్నట్లు చేస్తున్న ఏనుగు పట్టించుకోనట్టుగానే ఉంటుంది.

Trading Lesson : వెనుక నుండి చెప్తున్న వారి గురించి ఎక్కువగా పట్టించుకోకండి.

5. Make moves silently and quickly.

ఏనుగు భారీ శరీరాన్ని కలిగి ఉన్నప్పటికి కూడా చాలా వేగంగా మానవ

అథ్లెట్లు కంటే వేగంగా (40కె.యం.పి.హెచ్.) తో పరుగు తీయును.

Trading Lesson: నిశబ్ధంగా వేగంగా ట్రేడ్ చేయుము

6. Mammoth Size.

ఏనుగు భూమి పై భారీ పరిమాణం కలిగి నటువంటి జంతువు.

Trading Lesson: భారీ ఆలోచన చేయు.

7. Tusks and Teeth.

ఏనుగులో బయటకు కనబడటానికి రెండు పెద్ద దంతాలు మాత్రమే ఉన్న నమలటానికి లోపల పళ్ళుకలవు.

Trading Lesson: నైపుణ్యం కలిగిన ట్రేడర్స్ కూడా మంచి ప్రణాళికలు వేసుకొని అవసరం ఐనప్పుడు వాటిని బయటకు తీస్తారు.

8. Elephants can swim

భారీ శరీర పరిమాణం కలిగిన ఏనుగు కూడా ఈద గలదు. ఇది చూడటానికి అద్భుతంగా ఉంటుంది.

Trading Lesson: మీకు భారీ పొజీషన్స్ ఉన్నప్పటికీ కూడా అవసరమైనపుడు చరుకుగా ఉండి వేగంగా స్పందించండి.

9. No fear of the lions.

అన్ని జంతువులు సింహాలకు బయటపడతాయి ఒక్క ఏనుగులు తప్ప.

Trading Lesson: మీరు కూడా మార్కెట్‌లో ఉండే పంటర్స్ కీ భయపడవద్దు దానిని అవకాశంగా తీసుకోండి.

10. Food

ఒక ఏనుగు రోజుకి 150–300 కిలోల ఆహారం 80లీటర్ల నీటిని తీసుకొనును.

Trading Lesson: మీరు కూడా నిరంతరం నేర్చుకుంటూ ఉండండి (ఫుడ్ ఫర్ మైండ్)

11. Fears the ants.

ఏనుగు కి తెలుసు తన ట్రంక్ లోకి దూరిన చిన్న చీమ వల్ల కూడా తనూ చనిపోవచ్చును అని.

Trading Lesson: ట్రేడింగ్ లో ఎదురయ్యే చిన్న ప్రమాదానికి కూడా జాగ్రత్తగా ఉండాలి.

12. Tiny tail.

ఏనుగు తోక చాలా చిన్నగా ఉండును.

Trading Lesson: ట్రేడింగ్ ఖర్చులు చాలా తక్కువగా ఉండేలా చూసుకోండి.

13. Big Ears.


ఏనుగులకు చేట అంత చెవులు ఉండును.

Trading Lesson: ప్రతి అభిప్రాయాన్ని వినండి.

14. Loves bathing in rivers and lakes.

ఏనుగులు నదులు సరస్సులలో గంట కొలది స్నానం చేస్తు ఆనందంగా గడుపును.

Trading Lesson: మీరు కూడా ట్రేడింగ్ బయట కూడా ఆనందంగా ప్రశాంతంగా గడపండి.



# 60. ఇన్వెస్టర్లు చేసే పొరపాటు చార్ట్ రూపంలో

మార్కెట్ లో సరియగు పరిజ్ఞానం లేని ఇన్వెస్టర్లు ఏ విధంగా ప్రవర్తిస్తారో ఇక్కడ ఇవ్వబడిన చార్ట్ ద్వారా గమనించండి. మీరు ఎట్టి పరిస్థితుల్లో కూడా ఆ విధంగా ప్రవర్తించవద్దు.



# 61. సిస్టమేటిక్ ఇన్వెస్ట్‌మెంట్ (SIP)

స్టాక్ మార్కెట్ లో ఒడిదుడుకులు సహజం. ఒక్కసారి శిఖరాగ్రానికి చేరిన ధరలు అంతలోనే నేలకు దిగివస్తాయి. హెచ్చు తగ్గులు లేని సమయంలో పెట్టుబడి పెడదాం అని చూసేవారు అలలు తగ్గినా తర్వాత సముద్రంలో స్నానం చేయాలనుకొనే వారి కింద లెక్క. ఒక్క షేర్ల ధరలే కాదు, షేర్లు, బాండ్లలో పెట్టుబడులు పెట్టె మ్యూచవల్ ఫండ్ లకు ఆటుపోట్లు తప్పవు. ఆ అనిచ్చిత పరిస్థితుల నుంచి లాభాల పొందండం తెలివైన ఇన్వెస్టర్ చేసే పని ఇందుకు చేయాల్సిందల్లా సాధ్యమైనంద తక్కువ రేటుకు కొనడం, ఎక్కువ రేటులో అమ్ముకోవడమే. ఇందుకు వీలుకల్పించే సాధనం సిస్టమేటిక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్ (SIP)

సాధారణంగా ఇన్వెస్టర్లు , మార్కెట్ కదలికలను బట్టి లావాదేవీలను జరుపుతుంటారు. పెరుగుతున్నపుడు కొని తగ్గుతున్నపుడు హడావిడిగా అమ్ముతుంటారు. రెండు తగని పనులే. ఇలాంటి విధానాల వల్ల నష్టాలు తప్పవు. ఈ పరిస్థితి నుంచి బయడపడాలి అంటే చక్కని సాధనం SIP. అనేక మ్యూచువల్ ఫండ్ లు ఈ SIP పథకాలను అందిస్తున్నాయి. మీరు చేయాల్సినదల్లా, పెట్టుబడి మొత్తాన్ని, వ్యవధిని నిర్థారించుకొని మ్యూచువల్ ఫండ్ లకు పోస్ట్ డేటేడ్ చెక్కులను జారిచేయడమే.

సాధారణ మ్యూచువల్ ఫడ్ యూనిట్లు కొనేటప్పుడు మీరేంచేస్తారు? కొనే సమయానికి అమల్లో ఉన్న నెట్ అసెట్ వాల్యు ని బట్టి ఒకే సారి డబ్బు చెల్లిస్తారు. అమ్మేటప్పుడు ఇదే విధానం అనుసిస్తారు SIPలలో దీనికి భిన్నంగా వాయిదాలలో పెట్టుబడి పెట్టుకోవడానికి అవకాశం ఉంటుంది. ఉదాహరణకు మీరు ప్రతి నెల రూ.1000 తో మ్యూచువల్ ఫండ్ యూనిట్లు కొనాలి అని నిర్ణయించుకొంటారు. మీరు కొనదల్చుకున్న ఫండ్ స్కీము నెట్ అసెట్ వాల్యు మొదటి నెల తొలిరోజు రూ.10 ఉంటే మీ ఖాతాలో 100 యూనిట్లు జమ

అవుతాయి. మరుసటి నెల మొదటి రోజు నెట్ అసెట్ వాల్యు రూ. 20 కి పెరిగితే మరో 50 జమ అవుతాయి. మూడో నెల ప్రారంభ దినాన నెట్ అసెట్ వాల్యు రూ. 5 కి పడిపోతే 200 యూనిట్లు ఖాతాలో జమ అవుతాయి.

అంటే మీరు నెట్ అసెట్ వాల్యు తక్కువగా ఉన్నప్పుడు ఎక్కువ యూనిట్లు, ఎక్కువగా ఉన్నప్పుడు తక్కువ యూనిట్లు కొన్నట్లు లెక్క. తద్వారా యూనిట్ సగటు కొనుగోలు ధర గణనీయంగా తగ్గుతుంది. ఈ విధానంలో మీరు మూడు నెలలకు రూ. 3000 పెట్టుబడి పెట్టి 350 చేజిక్కించుకున్నారు సాధారణ పద్ధతిలో కొని ఉంటే మీకు 300 యూనిట్లు వచ్చేవి. రెండో నెలలో కొని ఉంటే 150 యూనిట్లు మాత్రమే వచ్చేవి. మార్కెట్‌ను దీర్ఘకాలం పాటు నీరసం ఆవరించడటం లాంటి అరుదైన సందర్భాలలో తప్ప SIP ద్వారా లాభాలు మూటగట్టు కోవచ్చు.

## లాభాలేంటి ?

**ఎవరేజింగ్ :** SIP వల్ల ఏవరేజి పద్ధతిలో ఉండే లాభాలు పొందవచ్చు. ఏవరేజింగ్ పద్ధతిని షేరు మార్కెట్ లో ఎక్కువగా అనుసరిస్తుంటారు. ఉదాహరణకు సురేష్ రూ. 30 ధరకు 100 షేర్లు కొన్నాడు. మరుసటి వారానికల్లా ధర రూ. 20కి పడిపోయింది. ఈ రేటుకు అమ్ముకుంటే రూ. 1000 నష్టం తప్పదు రూ. 20 ధరకు మరో 100 షేర్లు కొన్నాడు. యధావిధిగా కొన్ని రోజులకే రేటు రూ. 10 కి పడిపోయింది. ఈ రేటుకు 300 షేరుల కొన్నాడు. అంటే మొత్తం రూ. 8000 పెట్టి 500 షేర్లు కొన్నట్టు లెక్క. సగటున ఒక్కో షేరు ధర రూ. 16కి వచ్చినది. షేరు ధర రూ. 17 కి పెరిగినప్పటికి లాభాలతో బయటపడవచ్చు. SIP కూడా ఇలాంటిదే.

ఏ విషయం ఐనా సరే కొంచెం అలవాటు పడే వరకు ఇబ్బందులు సహజం. క్రమం తప్పకుండా పెట్టుబడులు పెట్టే విషయంలోనూ అంతే. నెలసరి

రుణ వాయిదాలు చెల్లించినట్లుగానే పెట్టుబడులకూ కొంత మొత్తం కేటాయించాలి. ఒకేసారి పెట్టుబడి పెట్టడం వల్ల నష్ట భయం ఎక్కుగా ఉంటుంది. కానీ, సిప్ ద్వారా పొదుపు వల్ల దీర్ఘకాలంలో ఎలాంటి ఇబ్బంది లేకుండా ఉంటుంది. ముఖ్యంగా మార్కెట్ పడిపోవు సమయంలో టెన్షన్ పడకుండా ఈ పద్ధతి అడ్డుకుంటుంది.

నష్టభయాన్ని తట్టుకోవడానికి చాలా మంది సిద్ధంగా ఉండరు. కొందరు ఖరీదైన లక్ష్యాల సాధనకు కూడా సంప్రదాయ పెట్టుబడి మార్గాలనే ఎంచుకొంటారు. దీనివల్ల పెద్దగా ఫలితం ఉండకపోవచ్చు పైగా మరింత ఎక్కువ కాలం పాటు పెట్టుబడులను కొనసాగించాల్సిన అవసరం రావచ్చు. కానీ, మార్కెట్లో క్రమ శిక్షణ గా పెట్టుబడి పెట్టడానికి అవకాశం కల్పించే ఈ విధానం ఆర్థిక లక్ష్యాలను సులభంగా అందుకోవడానికి వీలు కలుగుతుంది.

మ్యూచువల్ ఫండ్లు అన్ని రకాల షేర్లలో పెట్టుబడి పెట్టడానికి అవకాశం కల్పిస్తున్నాయి. మ్యూచువల్ ఫండ్‌లలో సిప్ ద్వారా అన్ని సమయాలలో పెట్టుబడులు పెట్టడానికి అవకాశ లభిస్తుంది. దీని ద్వారా రిస్క్ చాలా వరకు తగ్గుతుంది. మార్కెట్ పెరుగుతున్న, తగ్గుతున్నా, క్రమ శిక్షణతో పెట్టుబడి పెట్టే వారిపై పెద్దగా ప్రభావం ఉండదు. జాన్ టెంపుల్టన్ చెప్పినట్లు మార్కెట్లో అమ్మకాల వత్తిడి అధికంగా ఉన్నప్పుడు కొనుగోలు చేయాలి అందరూ కొంటున్నపుడు మనం అమ్మాలి. దీనిని మనం కాస్త ధైర్యంగా చేసే నేర్పు నేర్చుకున్నపుడు లాభాలు తప్పనిసరిగా మనవెంటనే ఉంటాయి.

మార్కెట్ ఎప్పుడు ఎలా ప్రవర్తిస్తుంటుందో ఖచ్చితంగా అంచనా వేయడం ఎవరి వల్లకాదు. మార్కెట్ పైకి వెళ్ళడం క్రిందకు రావడం సర్వ సాధారణం మార్కెట్ తగ్గినప్పుడు అందులోకి ప్రవేశించడం మంచి పద్ధతి. వైవిధ్యమైన పెట్టుబడి పథకాలను ఎన్ను కొంటూ నష్టభయాన్ని పరిమితం చేసుకుంటూ లార్జ్‌క్యాప్, మిడ్ క్యాప్ లలో పద్ధతిగా పెట్టుబడి పెట్టాలి.

## క్రమ శిక్షణతో కూడిన పెట్టుబడి

SIPలలో పెట్టుబడులు ప్రారంభించిన తరువాత ఖచ్చితమైన సమయంలో డబ్బు చెల్లించాల్సి ఉండటం వల్ల డబ్బును మరో వైపునకు మళ్ళించడానికి అవకాశం ఉండదు. మంచి స్కీమును ఎంచుకొని పెట్టుబడి పెట్టడం ప్రారంభిస్తే ప్రతి రోజు షేర్ల ధరల చూసి, హెచ్చు తగ్గులపై ఆందోళన చెందాల్సిన అవసరం ఉండదు.

## SIPవిధానంలో కొన్ని ప్రతికూలాంశాలు లేకపోలేదు.

మార్కెట్లో షేర్ల ధరలు అదే పనిగా పడిపోతూ ఉంటే నష్టాలు ఎదురుకోవాల్సి వస్తుంది.

ఈ విధానంలో ఆచితూచి మంచి స్కీము ఎంచుకోవాలి. ఎంచుకున్న స్కీము నిర్వాహకులు మంచి షేర్లలో పెట్టుబడులు పెట్టకపోతే యూనిట్ ధర ఏవరేజి కి అవకాశం ఉండదు.

ధరల్లో హెచ్చు తగ్గులను పట్టించుకోవద్దు కొద్ది పాటి క్షీణతకు భయపడవద్దు. ధరలు పడిపోతున్నప్పుడు పెట్టుబడులను స్కీములో ఉంచాల వెనక్కి తీసుకోవలా అన్న సందేహం అందరిని పీడిస్తుంది. దీర్ఘకాలం లో పెట్టుబడిపై నష్టం వస్తుంది అనిపిస్తే తప్ప ఉపసంహరణ గురించి ఆలోచించవద్దు. ధరలు పతనం అవుతున్నపుడే యూనిట్ సగటు ధరు తగ్గించుకోవచ్చున్న విషయాన్ని మరవవద్దు. పెట్టుబడుల పోర్టుపోలియో తీరుతెన్నులపైననే SIP ఆధారపడి ఉంటుంది. మారుతున్న పరిస్థితులకు అనుకూలంగా స్కీము పోర్టుపోలియో మారుతున్నదో లేదో పరిశీలించండి. షేర్ల ఎంపికలో ఫండ్ మేనేజర్ జాగ్రత్తగా ఉండాలి. షేర్ల ఎంపికలో పొరపాట్లు జరిగితే నస్టాలు వస్తాయి. ఈ పరిస్థితిని గమనించి పెట్టుబడులు ఉంచాలా లేక ఉపసహాంరించాలా అన్నది నిర్ణయించుకోవాలి.

## పెట్టుబడి కాల పరిమితి

ప్రస్తుతం SIPలో నెలకు ఒక్కసారి లేదా మూడు నెలలకు ఒక్కసారి పెట్టుబడులు పెట్టే అవకాశం ఉంది. ఆదాయాన్ని బట్టి తగిన గడువును నిర్ణయించుకోవాలి. నెలవారీ పెట్టుబడులే మంచివి. తగిన పథకాన్ని గుర్తించడం, అనువైన పెట్టుబడి సమయాన్ని ఎంపిక చేసుకోవటం, ఎంత ముఖ్యమో దానికి కట్టుబడి ఉండటం అంతే ముఖ్యం. తగిన ధర వచ్చినప్పుడు అమ్ముకోవడం ప్రారంభిస్తే లాభాలను చూడగలుగుతారు ఇంకా పెరుగుతంది కదా అని అలాగే ఉంటే ఒక్కసారిగా మార్కెట్ పడిపోతున్నపుడు నష్టాల పాలు కావచ్చు కొద్ది మొత్తంలో యూనిట్లను కాలానుగుణంగా అమ్ముకొంటే లాభాలు సంపాదించు కోవచ్చు.

పెట్టుబడి ఎంత కాలం కొనసాగించాలన్న దానికి నిర్దిష్టమైన కాల పరిమితి అంటూ ఏమి ఉండదు. ఖచ్చితంగా చెప్పాలి అంటే  కనీసం ఐదేళ్ళ పైననే ఉంటే మంచిది. ఆ తర్వాత పెట్టుబడి లక్ష్యాలను బట్టి ఎంతకాలమైన కొనసాగించాలి. ఒక వ్యక్తి  15 సంవత్సరాల తర్వాత తన కొడుకు ఉన్నత విద్య కొరకు అవసరం ఉంది అంటే అన్ని సంవత్సరాల వరకు పొదుపు చేయాల్సిందే. పిల్లల పెళ్ళిళ్ళు. రిటైర్మెంట్ తర్వాత అవసరాలు  ఇలా ప్రతి పెట్టుబడికి ఒక లక్ష్యం నిర్ణయించుకొని అంత కాలం పాటు దానిని క్రమ పద్ధతిలో, క్రమ శిక్షణగా, కొనసాగిస్తే మంచి ఫలితాలు వస్తాయి.  ఐతే పెట్టుబడులు పెట్టి వాటిని అలాగే వదలి వేయకుండా పెట్టుబడులను ఎప్పటికి అప్పుడు సమీక్షించు కోవడం మాత్రం మర్చిపోవద్దు.  ఒక వేళ మంచి ప్రతిఫలం తొందరగా వచ్చిన దానిని మరో పథకంలో పెట్టుబడిగా పెట్టాలి. మీకు మార్కెట్ పై సరియైన పరిజ్ఞానం వచ్చినట్లు ఐతే మీరు సొంతంగా కూడా సిప్ ద్వారా పెట్టుబడి పెట్టవచ్చు.

చాలామందికి వచ్చే అనుమానం సిప్‌ను ఎప్పుడు ప్రారంభించాలి అంటే దానికి సమాధానం ఇప్పుడే.

# 62. ఫ్యూచర్ అండ్ ఆప్షన్స్

మీ దగ్గర ఉన్న డబ్బు రూ. 80,000 మీరు ఎంచుకున్న షేరు ధర రూ. 800 ఐతే ఎన్ని షేర్లు వస్తాయి? 100 షేర్లు అని కదా మీ సమాధానం. నిజమే కాని ఇదే డబ్బుతో మీరు 250 షేర్లు కొనవచ్చు. ఎలాగని అనుకుంటున్నారా? ఫ్యూచర్ అండ్ ఆప్షన్స్ ద్వారా

ఆలుగడ్డ పండించే రైతు కు కిలోకి కనీసం రూ. 10 వస్తేనే గిట్టుబాటు అవుతుంది అనుకుందాం. ఆలుగడ్డ చిప్స్ తయారు చేసే ఫ్యాక్టరీ యజమానికి వాటి ధర రూ 15 మించకుండా ఉంటే లాభం. ఇద్దరు తమ ప్రయోజనాలు కాపాడుకోవడం కోసం ఒక్క ఒప్పందం కుదుర్చుకొంటారు. పంట చేతికి వచ్చాక రూ. 15 ధరకు ఆలుగడ్డ లు సరఫరా చేయటం ఒప్పందం సారాంశం. అంటే ఒక ఉత్పత్తిని భవిష్యత్తులో నిర్ణయించిన ధరకు సరఫరా చేయటానికి రైతు, కొనడానికి ఫ్యాక్టరీ యజమాని ఒప్పందం కుదుర్చుకున్నారు అన్న మాట రేటు పడిపోయినా రైతుకు కిలోకి కనీసం రూ. 10 వస్తాయి. రేటు ఎంత పెరిగిన ఫ్యాక్టరీ యాజమాని ధర రూ. 15 కంటే ఎక్కువ పెట్టనవసరం లేదు. ఫ్యూచర్ లావాదేవీ అంటే ఇదే. ఫ్యూచర్ లావాదేవీలో నిర్ధారిత వ్యవధిలోగా ఒప్పందాన్ని అమలు చేసే బాధ్యత, చేయించుకొనే హక్కు రెండు పక్షాలకు ఉంటుంది.

ఇలాంటి బాదరబందీ ఏమీ లేని ఒప్పందం కుదుర్చుకోవాలి అని భావించారు అనుకోండి. ఫ్యూచర్ కు బదులుగా ఆప్షన్స్ పద్ధతి ఎంచుకోవాలి. ఉదాహరణకు ఆలుగడ్డ రైతు ఆప్షన్స్ ఒప్పందం కుదుర్చుకున్నాడు అనుకోండి, ఆలుగడ్డ ధర రూ. 10 లోపు ఉన్నప్పుడే అమ్ముకోవచ్చు. దీనిని బాధ్యత లేని హక్కు అంటారు. ఈ హక్కు ఉచితం కాదు. ఇందు కోసం ఆప్షన్స్ ను అమ్ముతున్న వ్యక్తికి కొంత రుసుము చెల్లించాలి దీన్నే ఆప్షన్స్ ప్రీమియం అంటారు. కొనుగోలు చేసే అధికారాన్ని కాల్ ఆప్షన్స్ అని, అమ్మే అధికారాన్ని పుట్ ఆప్షన్స్ గాను పిలుస్తారు.

ఫ్యూచర్ అండ్ ఆప్షన్స్ లావాదేవీల పరిధి ఎంతో విస్తృతమైనది. షేర్లు ఇండెక్స్‌లే కాకుండా బంగారం, వెండి మొదలగు వాటితో పాటు అనేక రకాల వ్యవసాయ ఉత్పత్తులు, నిత్యావసర వస్తువులకు కూడా ఫ్యూచర్ అండ్ ఆప్షన్స్ లావాదేవీలు విస్తరించాయి.

కొద్ది మొత్తాలలో ఎక్కువ రాబడి అందుకోడానికి ఫ్యూచర్ అండ్ ఆప్షన్స్ సాధనంగా ఉపయోగపడతాయి. రిలయన్స్ షేరు ధర రూ.800 మీరు 250 షేర్లు కొనాలి అంటే రెండు లక్షలు కావాలి, అదే ఫ్యూచర్ అండ్ ఆప్షన్స్ లో నలభై వేలు మార్జిన్ మనీ చెల్లిస్తే 250 రిలయన్స్ ఫ్యూచర్ కొనవచ్చు. రిలయన్స్ షేరు ధర 10 శాతం పెరిగితే సాధారణ పద్ధతిలో లాభం 10 శాతం మాత్రమే పరిమితం అవుతుంది. అదే ఫ్యూచర్ అండ్ ఆప్షన్స్ లో ఐతే దాదాపు 25 శాతం లాభం వస్తుంది. ఆప్షన్స్ విధానం లో ఐతే మొదట మార్జిన్ మనీ మాత్రమే చెల్లిస్తాం కాబట్టి ముందుగా పెట్టాల్సిన పెట్టుబడి చాలా తక్కువగా ఉంటుంది.

ఎస్ బి ఐ షేరు ధర భవిష్యత్తులో పెరుగుతుంది అని భావిస్తే మీరు నగదు పెట్టి ఈ కంపెనీ షేర్లు కొంటారు. మరి క్షీణిస్తుంది అని అంచనా వేస్తే ? మాహా అయితే చేతిలో షేర్లు లేకపోయినా “షార్ట్ సెల్” చేయగలరు ప్రస్తుత నిబంధనల ప్రకారం మీరు తీసుకున్న షార్ట్ పోజిషన్ మర్నాటికి క్యారీ ఫార్వర్డ్ చేసుకోవటం కుదరదు. ఫ్యూచర్‌లో మాత్రం షార్ట్ పొజిషన్‌ను కూడా, ఒప్పందం గడువు ముగిసే సమయం వరకు పొడిగించుకోవచ్చు. తద్వారా క్షీణించే మార్కెట్‌లోను లాభాలు అందుకోవచ్చు.

ఫలానా షేరు ధర పెరుగుతుందో తగ్గుతుందో ఖచ్చితంగా అంచనా వేయటం కష్టం. దీనితో పోలిస్తే మొత్తం మార్కెట్ గమనాన్ని అంచనా వేయటం కొంత వరకు సులభం. అదే తెలివైన పని కూడా షేర్లనే కాకుండా మార్కెట్ ఇండెక్స్‌లో కూడా లావాదేవీలు నిర్వహించవచ్చు దీనినే ఇండెక్స్ ఫ్యూచర్ ఆండ్ ఆప్షన్స్ పనికి వస్తాయి.

## నష్టాల నుండి రక్షణ

ఈ విధానంలోని లాభాల్లో ముఖ్యమైనది ఇది స్వల్పకాలంలో ఒడిదుడుకులు ఉన్న, దీర్ఘ కాలాన్ని పరిగణంలోకి తీసుకుంటే షేరు మార్కెట్ మంచి లాభాలు ఇస్తుంది అని ఎక్కువ మంది విశ్వసించే విషయం. ఈ విషయాన్ని ఒక్క ఉదాహరణతో పరిశీలించండి మీరు రిలయన్స్ షేరును రూ. 800 ధర వద్ద కొన్నారు. షేరు ధర రూ. 800-820 ల మధ్య కదలాడుతుంది అని భావిస్తున్నారు అనుకొందాం. కాబట్టి, మీరు రూ. 820 ధకు రిలయన్స్ ఫ్యూచర్ అమ్మి లాభాలు ఖాయం చేసుకోవచ్చు ప్రతికూల పరిస్తితులు ఎదురై రిలయన్స్ షేరు ధర క్షీణించే అవకాశం కూడా ఉంది. ఈ షేరు ధర రూ. 790 దిగువకు పడిపోతే నష్టమని మీరు తీర్మానించుకున్నారు అనుకుందాం కాబట్టి మీరు రూ. 800 ధరకు అమ్మే అధికారం అంటే, పుట్ ఆప్షన్ సుమారు రూ. 10 ప్రీమియం కు కొనాలి రిలయన్స్ షేరు ధర రూ. 790 దిగువకు పడిపోయినా పుట్ ఆప్షన్ ద్వారా లాభాలతో గట్టు ఎక్కవచ్చు.

## జాగ్రత్తలు

ఫ్యూచర్ అండ్ ఆప్షన్స్ లావాదేవీలో ఇన్ని లాభాలు అందుకోవాలి అంటే కొన్ని జాగ్రత్తలు అవసరం.

చిన్న చిన్న లావాదేవీలతో మొదలు పెట్టండి. ప్రారంభం లోనే క్లిష్టమైన వ్యూహాలకు దిగకండి. ఇండెక్స్ ఫ్యూచర్స్‌తో మొదలు పెట్టండి. అవగాహన ఏర్పడిన తర్వాతనే భారీగా చేతులు మారుతుండే షేర్లపై దృష్టి పెట్టండి. ఆ తర్వాతనే కాల్ ఆప్షన్స్, పుట్ ఆప్షన్స్ జోలికి వెళ్ళండి. వీటన్నింటిలో అనుభవం వచ్చిన తర్వాతనే ఆప్షన్, అమ్మకాలకు దిగండి. నష్టాన్ని ఎంతకు పరిమితం చేసుకోవాలో దానిని ముందుగానే నిర్ణయించుకోండి. పరిస్థితులు తారుమారు ఐతే నష్టాలు భారీగా ఉండవచ్చు. దిమ్మ తిరిగే నష్టాలకంటే కొద్దిపాటే నష్టంతో బయటపడటం ఎప్పుడు మంచిది.

నగదు కొనుగోళ్ళుతో పోలిస్తే ఫ్యూచర్ అండ్ ఆప్షన్స్ కష్టమైనవి. మీకు పరిస్థితులకు తగ్గట్టుగా సలహా ఇచ్చే అనుభవం ఉన్న బ్రోకర్ నే ఆశ్రయించడం మంచిది. అంతేకాని కమీషన్ తక్కువ గా ఉంటుంది అని ప్రలోభాలకు లోను కావద్దు. కమీషన్ ఎక్కువైనా, అనుభవం ఉన్న బ్రోకర్ నే ఆశ్రయించటం మంచిది.

నగదు మార్కెట్ తీరు తెన్నులు బట్టి ఫ్యూర్ అండ్ ఆప్షన్స్ లాభనష్టాలు ఆధారపడి ఉంటాయి నగదు లావాదేవీలతో పోలిస్తే నష్టాలు పరిమితం చేసుకునేందుకు ఈ విధానంలో తగిన అవకాశాలుంటాయి. ఫ్యూచర్ అండ్ ఆప్షన్స్ లో అన్ని షేర్లకు మీరు కంటే మార్జిన్ మనీ ఒకే రకంగా ఉండదు. ఒక కంపెనీ షేరులో గల ఒడిదుడుకులను బట్టి మార్జిన్ మనీ నిర్ణయించబడుతుంది. కావున తగిన మార్జిన్ మనీ ఉన్నపుడే ఫ్యూచర్ అండ్ ఆప్షన్స్ లోకి దిగాలి.


# 63. కరెన్సీ డెరివేటివ్స్ ట్రేడింగ్ గురించి తెలుసుకుందాం.

ఈ మధ్య కాలంలో చాలా మంది కరెన్సీ ట్రేడింగ్ పై కూడా ఆసక్తి చూపుతున్నారు. రూపాయి మారకం విలువ డాలర్‌తో భారీగా క్షీణించడతో కరెన్సీ ట్రేడింగ్ పై ఆసక్తి చూపే వారి సంఖ్యా రాను రాను పెరుగుతుంది. కరెన్సీ ట్రేడిగ్ చేయడం చాలా సులభం. ఈ రోజులలో అన్ని బ్రోకింగ్ సంస్థలు కరెన్సీ డెరివేటివ్స్ ట్రేడింగ్ సేవలను అందిస్తున్నాయి. మీకు ట్రేడింగ్ ఖాతా ఉన్న బ్రోకర్ వద్దనే కరెన్సీ ట్రేడింగ్ కు అవకాశం కల్పిస్తున్నాయి. ఈ కరెన్సీ ట్రేడింగ్‌లో మార్జిన్ కూడా చాలా తక్కువ ఇపుడు ప్రస్తుతం 5% గా మాత్రమే ఉంది. ఈ కరెన్సీ ట్రేడింగ్‌లో పౌండ్‌లు, జపనీస్ యెన్‌లు  కూడా కొనుగోలు చేయవచ్చు. కాని, ఎవరైనా సరే అవగాహన లేకుండా ఈ మార్కెట్ నే కాదు ఏ మార్కెట్ లోకి ప్రవేశించకూడదు.  ఈక్విటి మార్కెట్ లో డిరెవేటివ్స్ కాంట్రాక్టు ప్రతి నెల చివరి గురువారం తో ముగిస్తే దీనిలో మాత్రం ప్రతి నెల కాంట్రాక్ట్ ఆ నెలలో చివరి పని దినానికి రెండు పని దినాల ముందే ముగుస్తుంది.

# 64. మ్యూచువల్ ఫండ్ అంటే ఏమిటి ?

మ్యూచవల్ ఫండ్ ఒకే ఆర్థిక లక్ష్యం కలిగి ఉన్న అనేక పెట్టుబడిదారులు పొదుపులను కూడకట్టడం కోసం ఏర్పడిన ట్రస్టు. పెట్టుబడి పెట్టడానికి అదనపు డబ్బు ఉన్న వాళ్ళెవరైన, కొంచెం డబ్బు అంటే కొన్ని వందల రూపాయలను మ్యూచవల్ ఫండ్‌లలో పెట్టుబడి పెట్టవచ్చు. ఈ పెట్టుబడి దారులు పెట్టుబడికి సంబంధించిన, నిర్వచించిబడిన లక్ష్యాలు మరియు వ్యూహాలు ఉన్న మ్యూచవల్ ఫండ్ పథకాల యూనిట్లను కొంటారు, ప్రపంచంలో కొన్ని భాగాలలో మ్యూచవల్ ఫండ్ లేదా యూనిట్ ట్రస్టు అని అంటారు.

ఎవరికీ ఐతే స్టాకు మార్కెట్ నందు అనుభవం లేదో, వాటి ధరలను క్రమం తప్పకుండా పరిశీలించడానికి సమయం కేటాయించలేరో వారు మ్యూచవల్ ఫండ్‌లో పెట్టుబడి పెడితే మార్కెట్ నిపుణుల వాటిని వివిధ షేర్ల యందు పెట్టుబడి పెడతారు. ఆవిధంగా సేకరించిన డబ్బును, ఫండ్ మేనేజర్ ద్వారా వివిధ రకాల సెక్యూరిటీలలో పెట్టుబడి పెట్టబడతాయి. అవి స్టాక్ మార్కెట్ నుండి డిబెంచర్లు దాకా ఉండవచ్చు. ఈ పెట్టుబడుల ద్వారా వచ్చిన ఆదాయంను మరియు ఈ పథకాల వలన కలిగిన మూలధనం (కాపిటల్) లోని పెరుగుదలను వాటాదారులు వాళ్ళ వద్ద ఉన్న యూనిట్ ల ఆధారంగా పంచుకుంటారు. ఈ విధంగా మ్యూచవల్ ఫండ్ సామాన్య మానవునికి బాగా అనుకూలమై పెట్టుబడి. ఎందుకంటే, ఇది వివిధ రకాల వృత్తి పర నిపుణుల ద్వారా నిర్వహించబడుతూ సెక్యూరిటీలలో తక్కువ ఖర్చుతో పెట్టుబడి చేయడానికి అవకాశం కలిగిస్తుంది.


THE MUTUAL FUND OPERATION FLOW CHART
INVESTORS
Pool their money with
FUNDS MANAGERS
Invest in
SECURITIES
Generate
RETURNS
Passed back to

# 65. మ్యూచువల్ ఫండ్ పథకం లో రకాలు

మీ అవసరాలను తీర్చడం కోసం చాలా రకాల మ్యూచువల్ ఫండ్ లున్నాయి. అవి మీ వయస్సు, ఆర్థిక స్థితి, రిస్కును భరించ గలిగి శక్తి మరియు ఆశించిన రాబడి వగైరా వాటిమీద ఆధారపడతాయి. మీ పెట్టుబడి పథకం కోసం పునాదులుగా లేదా అనుబంధంగా మీ ఆర్థిక అవసరాలను తీర్చుకోవడానికి మ్యూచువల్ ఫండ్ పథకాలు సహాయపడతాయి.

**(ఎ) నిర్మాణవం వలన** - By Structure

**ఓపెన్ ఎండెడ్ పథకాలు**

వీటికి నిర్ణీత మెచ్యూరిటీ అంటూ ఉండదు. మీ రెప్పుడైనా మీ యూనిట్లను ఆస్తుల నికర విలువలకు (ఎన్ ఎ వి) సంబంధించిన ధరకు కొనవచ్చు లేదా అమ్మవచ్చు

**క్లోజు ఎండెడ్ పథకాలు**

నిర్ణీత మెచ్యురిటీ కాలము (2 నుండి 15 సంవత్సరాల వరకు) ఉన్న పథకాలను క్లోజు ఎండెడ్ పథకాలు అంటారు.

మొదటిసారి జారీ చేసినపుడు మీరు ఈ పథకంలో పెట్టుబడి పెట్టవచ్చు. తర్వాత స్టాక్ ఎక్సేంజ్‌లో ఆ పథకం యొక్క యూనిట్‌లను కొనవచ్చు లేదా అమ్మవచ్చు. స్టాక్ ఎక్సేంజ్‌లో మార్కెట్ ధర పథకం యొక్క ఎన్ ఎ వి కన్నా వేరుగా వుండవచ్చు. ఇది డిమాడండ్ మరియు సప్లయ్ పరిస్థితిపై ఆధారపడి ఉంటుంది. క్లోజు ఎండెడ్ పథకం యొక్క ఒక లక్షణము ఏమిటంటే, వాటిని సాధారణంగా ఎన్ ఎ వి కి డిస్కౌంట్ తో వ్యాపారం చేయబడుతాయి మెచ్యురిటి కు దగ్గరగా వచ్చినపుడు డిస్కౌంట్ తగ్గుతుంది.

## ఇంటర్వెల్ పథకాలు

ఇవి ఓపెన్ ఎండెడ్ పథకాల మరియు క్లోజు ఎండెడ్ పథకాల రూపురేఖలను కలగలిపి ఉంటాయి వీటిని స్టాక్ ఎక్స్ఛేంజ్‌లో ట్రేడ్ చేయవచ్చు. లేదా ముందుగా నిర్ణయించిన కాలవ్యవధులలో ఎన్ ఎ వి సంబంధించిన ధరలో బహిరంగ మార్కెట్‌లలో అమ్మకానికి పెట్టవచ్చు

**(బి) పెట్టుబడి లక్ష్యం ద్వారా** – (By Investment Objective)

## అభివృద్ధి పథకాలు

మీడియం టర్మ్ నుండి లాంగ్ టర్మ్ నందు మూలధనం (కాపిటల్)లో పెరుగుదలను కలగచేయడమే ధ్యేయం. ఈ పథకాలలో నిధులను ఈక్వీటీల యందు పెద్ద మొత్తంలో పెట్టుబడి పెట్టుతాయి మరియు భవిష్యత్తులో పెరుగుదల కోసం విలువలను కొద్దిగా తగ్గించడానికి సిద్ధంగా ఉంటాయి. ఈ పథకాలు రెగ్యులర్ ఆదాయం కోరుతూ లేదా స్వల్పకాలంలో తిరిగి వారి డబ్బు అవసరమైన పెట్టుబడి దారులకు అవకాశం లేదు.

**ఎవరికొరకు**

వీళ్ళకి తగినవి.

సంపాదన ప్రారంభంలో ఉన్న పెట్టుబడిదారులు.

దీర్ఘకాలిక పెరుగుదల కోసం ఆలోచిస్తున్న పెట్టుబడిదారులు.

పెట్టుబడిదారులకు క్రమబద్ధంగా మరియు నిరంతరంగా ఆదాయం రావాలనే లక్ష్యం గలది. ఈ పథకాలు సాధారణంగా బాండ్‌లు మరియు కార్పోరేట్ డిబెంచర్‌ల వంటి స్థిర ఆదాయం రాగల సెక్యూరీటిలలో పెట్టుబడి పెట్టతాయి. అటువంటి పథకాలలో మూలధనం లో పెరుగుదల పరిమితమై ఉండవచ్చు.

**ఎవరి కొరకు**

పదవీ విరమణ చేసిన వ్యక్తులకు మరియు మూలధన పెరుగుదలలో స్థిరత్వం మరియు క్రమబద్ధంగా రాబడి అవసరమున్న వారు.

వాళ్ళ సంపాదనకు సహాయంగా ఉండటానికి ఆదాయం అవసరం ఉన్న పెట్టుబడిదారులు

**సంతులిత పథకాకాలు** (Balanced Schemes)

సంపాదించిన ఆదాయంలో మరియు మూలధన లాభాలలో కొంత భాగాన్ని నియమబద్ధంగా వితరణ చేయడం ద్వారా, మూలధన పెరుగుదల మరియు ఆదాయాన్ని సమకూర్చాలనే ధ్యేయం కలది. వారు ఆఫర్ పత్రంలో సూచించిన విధంగా, స్టాక్‌లలోను మరియు స్థిర ఆదాయపు పథకాలలోను, రెండింటి లోను వాళ్ళు పెట్టుబడి పెడతారు.

**ఎవరి కొరకు**

ఆదాయం మరియ ఒక మోస్తరు అభవృద్ధి మిశ్రమం కోసం చూస్తున్న పెట్టుబడిదారులు

**మనీమార్కెట్ / లిక్విడ్ పథకాలు**

లిక్విడిటీ, మూలధనం రక్షణ మరియు మోస్తారు ఆదాయం అందించడం ఆ పథకం యొక్క లక్ష్యం. ఈ పథకాలు సాధారణంగా, సురక్షితమైన స్వల్పకాలిక సాధనాలలో, అంటే ట్రేజరీ బిల్లులు, డిపాజిట్లు, ఇంటర్ బ్యాంకు కాల్ మనీ వంటే వాటిలో పెట్టుబడి పెడతాయి.

ఈ పథకాలంలోని రాబడులు మార్కెట్‌లో అప్పుడున్న వడ్డీరేటుల ఆధారంగా మారుతూ ఉండవచ్చు.

**ఎవరి కొరకు**

కార్పోరేటులు మరియు వ్యక్తిగత పెట్టుబడిదారుల వాళ్ళ అదనపు నిదులను స్వల్ప కాలంకొరకు దాచుకోవడం కోసం, లేదా ఇంకా అనుకలూమైన పెట్టుబడి కోసం ఎదురుచూస్తున్న వారికి.

**టాక్స్ సేవింగ్ పథకాలు (ఈక్వీటీ లింక్డ్ పథకము ఇఎల్ఎస్ఎస్)**

ఈ పథకాలు మ్యూచువల్ ఫండ్స్ ద్వారా ఈక్విటీలలో దీర్ఘకాల పెట్టుబడులు ప్రోత్సహించడానికి పన్ను చట్టాల పరిధిలో పెట్టుబడిదారులకు పన్ను ప్రోత్సాహకాలను అందిస్తాయి. కాని, ఈ తరహా ఫండ్సలలో చిన్న ఇబ్బంది ఉంది. పన్ను లాభం రావాలి అంటే కనీసం మూడేళ్ళ పాటు కదపకూడదు ఈలోగా మంచి ధర వచ్చిన అమ్ముకునే అవకాశం ఉండదు.

**ఎవరి కొరకు**

పన్నుమీద ప్రోత్సాహాకాలు కావాలనుకున్న పెట్టుబడిదారుల కొరకు.

**ప్రత్యేక పథకాలు**

వీటిలో ఇండెక్స్ పథకాలుంటాయి ఇవి బిఎస్ఇ సెన్సెక్స్ ఎన్ ఎస్ ఇ 50 (నిఫ్టీ) లేదా సాంకేతిక, మౌలిక సదుపాయాలు , బ్యాంకింగ్ , ఫార్మ, వగైరా వంటి ప్రత్యేక విభాగాలలో ప్రత్యేక ఇండక్స్ (సెక్టర్ ఫండ్ పథకాలు) పథకాల ద్వారా పెట్టుబడి పెట్టడం.

అంతేకాకుండా, లార్జ్ క్యాప్ లు మిడ్ క్యాప్‌లు స్మాల్ క్యాప్‌లు, మైక్రో క్యాప్‌లు 'ఏ' గ్రూప స్టాకులు, ఐపిఒ ద్వారా స్టాక్‌లను జారీ చేయడం వంటి విభాగలలో ప్రత్యేకంగా పెట్టుబడి పెట్టే పథకాలు కూడా ఉన్నాయి.

ఇండెక్స్ ఫండ్ స్కీమ్ లు దాదాపు సూచీతో సమానమైన రాబడులతో సంతృప్తిబడే పెట్టుబడి దారులకు సరిపోతాయి. సెక్టర్ ఫండ్ పథకాలు, ఒక ప్రత్యేక రంగం లేదా విభాగంలో పెట్టుబడి పెట్టడానికి ముందే నిర్ణయిచుకున్న పెట్టుబడి దారులకు సరిగ్గా ఉంటాయి.

**ఫిక్స్‌డ్ మెచ్యూరిటి పథకాలు** (FMPs)

(FMPs) మ్యూచవల్ ఫండ్ ద్వారా ఆరంభంపబడిన ఫిక్స్‌డ మెచ్యూరిటీ పథకాలు, ఇందులో మెచ్యూరిటీ కాలం ఒక నెల నుండి మూడు / ఐదు సంవత్సరాల వరకు ఉంటుంది

**ఎక్స్ఛేంజ్ ట్రేడేడ్ ఫండ్‌లు (ఇటిఎఫ్)లు**

ఎక్స్ఛేంజ్ ట్రేడేడ్ ఫండ్‌లు (ఇటిఎఫ్‌లు) అనునవి ఇండెక్స్‌లు, ఇవి ప్రపంచం వ్యాప్తంగా ఎక్స్ఛేంజ్‌ల్లో లిస్టు కాబడి ట్రేడ్ అవుతుంటాయి.

**గోల్డ్ ఎక్స్ఛేంజ్ ట్రేడేడ్ ఫండ్‌లు (జిఇఎటిఎప్‌లు )**

భౌతికంగా బంగారం డెలివరీ తీసుకోకుండా, ఇ టి ఎఫ్‌లు స్టాక్ ఎక్స్ఛేంజ్‌లో యూనిట్లను కొనడం మరియు అమ్మడము ద్వారా గోల్డు బులియన్ మార్కెట్ లో పెట్టుబడిదారులు పాల్గొనడానికి ఒక మార్గం. ఈ మధ్యకాలంలో ఈ పథకం చాలా ప్రాముఖ్యత పొందుతుంది. ఇప్పుడు అనేక సంస్థలు ఈ గోల్డ్ ఇటిఎఫ్ లను నిర్వహిస్తున్నాయి వీటిని ఎన్ఎస్ఇ ఎక్స్ఛేంజ్‌లో కొనుగోలు, అమ్మకం చేయడానికి వీలుకలదు.

నగల కోసం బంగారం కొనుగోలు చేయడం మంచిది ఐనప్పటికి పెట్టుబడి కోసం ఎక్స్ఛేంజ్‌లో గోల్డ్ ఈటిఫ్ లను కొనుగోలు చేయడం మంచిది. బంగారాన్ని నేరుగా కాకుండా ఎక్స్ఛేంజ్ ల ద్వారా కొనుగోలు చేసే అవకాశం కల్పించే పథకమే ఈ గోల్డ్ ఇటిఫ్‌లు. బంగారంలో పెట్టుబడి పెట్టడానికి ఇవి చక్కని మార్గాలు.

షేర్లు కొని అమ్మినట్లే ఎప్పుడు కావాలంటే అప్పుడు కొనుగోలు చేసి రేటు పెరిగినప్పుడు అమ్మే అవకాశం ఈ గోల్డ్ ఈటిఫ్ పథకాల్లో ఉంటుంది.

భద్రత, మంచి ధర ఇతర ప్రయోజనాలు

రుసుం తక్కువగా ఉండటమే కాదు, ఎపుడు కావాలంటే అప్పుడు అమ్మి సొమ్ము చేసుకునే అవకాశం కలదు.


ఒక గోల్డ్ ఈటిఫ్ యూనిట్ ఒక గ్రాము బంగారం ధరతో దాదాపు సమానంగా ఉంటుంది.

పెట్టుబడి పెట్టడానికి కనీసం ఒక యూనిట్‌ను కూడా ఎంచుకొనే అవకాశం ఉంది.

అంతా ఎలక్ట్రానిక్ రూపంలోనే ఉంటుంది కాబట్టి దొంగతనానికి ఆస్కారం ఉండదు. నాణ్యత, తరుగు గురించి బెంగా లేదు.

డీమ్యాట్, ట్రేడింగ్ ఖాతా ఉండాల్సిందే.

గోల్డ్ ఈటిఫ్ ల పై అవసరం ఐనా సందర్భంలో బ్యాంకుల ద్వారా ఋణం కూడా పొందవచ్చు.



# 66. మ్యూచవల్ ఫండ్‌లలో పెట్టుబడి ఎందుకు పెట్టాలి?

మ్యూచవల్ ఫండ్‌లలో పెట్టుబడి పెట్టడం వలన కలిగే ప్రయజనాలు

వృత్తిపర నిపుణుల ద్వారా నిర్వహణ : అనుభవజ్ఞులు మరియు వృత్తిపర నిపుణుల సేవలు మీకు లభిస్తాయి. వీరికి పెట్టుబడి పరిశోధన జట్టు అండగా నిలుస్తుంది. వీళ్ళు వివిధ కంపెనీల పెట్టుబడి అవకాశాలను పరిశీలిస్తారు. పథకము యొక్క లక్ష్యాలను సాధించటం కోసం తగిన పెట్టుబడులను ఎంచుకుంటారు.

<u>డైవరిఫికేషన్</u>

మ్యూచువల్ ఫండ్లు వివిధ రకాలైన కంపెనీలలో మరియు వివిధ రకాలైన సెక్టార్లలో పెట్టుబడి పెడుతాయి. ఈ విధముగా చేయడం వలన రిస్కు తగ్గుతుంది. ఎందుకంటే చాలా అరుదుగా అన్ని రంగాల స్టాక్‌లు ఒకేసారి పడిపోతాయి.

ఈ డైవరిఫికేసన్ మీ అంతట మీరే చేసే దాని కన్నా మ్యూచవల్ ఫండ్ ద్వారా చేస్తే చాలా తక్కువ డబ్బుతో మీరు డైవరిపికేషన్ చేయవచ్చు.

**పాలన సౌలభ్యం :** మ్యూచవల్ ఫండ్‌లలో పెట్టుబడి పెడితే, పేపర్ పని తగ్గుతుంది. మ్యూచవల్ ఫండ్‌లు మీ సమయాన్ని పొదుపు చేస్తాయి మరియు పెట్టుబడులను పెట్టడము సులభతరముగా మరియు సౌకర్యవంతముగా చేస్తాయి.

**రాబడి :** మీడియం టర్మ్ నుండి లాంగ్ టర్మ్ నందు పెట్టుబడి పెట్టినట్టు ఐతే మ్యూచవల్ ఫండ్‌లో ఎక్కువ రాబడి అవకాశం ఉంది. ఎందుకటే వాళ్ళు, ఎంపిక చేసిన సెక్యూరిటీలలో ఎంపిక చేసిన సెక్టార్ లో పెట్టుబడి పెడతారు.

**తక్కువ ఖర్చులు :** స్టాక్ మార్కెట్లో డైరెక్ట్‌గా పెట్టిన పెట్టుబడి ఖర్చుతో పోలిస్తే మ్యూచవల్ ఫండ్‌ల యందు తక్కువ ఖర్చు ఉంటుంది.

**లిక్విడిటి** : ఓపెన్ ఎండెడ్ పథకాలలో, ఆస్తుల నికర విలువకు (ఎస్ ఎ వి) సంబంధించిన ధరకు మ్యూచవల్ ఫండ్‌ల నుండి సత్వరంగా మీ డబ్బు మీకు లభిస్తుంది. క్లోజ్ ఎండెడ్ పథకాలలో స్టాక్ ఎక్స్ఛేంజ్‌లో అప్పుడున్న మార్కెట్ ధరకు మీ యూనిట్‌లను అమ్మడంతో మీ డబ్బు మీకు లభిస్తుంది.

**పారదర్శకత** : మీకు నిర్ణీత కాలంలో మీ పెట్టుబడి యొక్క విలువ గురించి క్రమం తప్పకుండా సమాచారము లభిస్తుంది అంతేకాకుండా మీ పథకం ద్వారా చేసిన ప్రత్యేక పెట్టుబడుల గురించి తెలియచేయ బడుతుంది.

**సర్దుబాటుకు వీలుండటం** : క్రమబద్ద పెట్టుబడుల ప్రణాళికలు (ఎస్ ఐ పి) క్రమబద్ధ ఉపసంహరణ ప్రణాలికలు ( ఎస్ డబ్ల్యూ పి ) మరియు డివిడెండ్ ను తిరిగి పెట్టుబడి పెట్టడానికి ప్రణాళికల వంటి అవకాశాల ద్వారా మీ అవసరాలు మరియు సౌలభ్యానికి అనుకూలంగా క్రమబద్ధంగా పెట్టుబడి పెట్టవచ్చు లేదా నిధులను తీసుకోవచ్చు.

**పథకాల ఎంపికలు** : మీ జీవిత కాలంలో మారుతూ ఉండే అవసరాలకు తగిన వివిధ రక రకాల ప్రణాళికలను మ్యూచవల్ ఫండ్‌లు అందిస్తున్నాయి.

**నియంత్రణ** : అన్ని మ్యూచవల్ ఫండ్‌లు సెబితో రిజిష్టర్ చేయబడినాయి. మరియు పెట్టుబడి దారుల ప్రయోజాలను సంరక్షించడం కోసం, ఖచ్చితమై నిబంధనల ప్రకారం అని నిర్వహణ చేస్తాయి. మ్యూచవల్ ఫండ్ల నిర్వహణను క్రమబద్ధంగా సెబి పరిశీలిస్తుంది.

## రిస్కును అర్థం చేసుకోవడం మరియు నిర్వహించడం

అన్ని పెట్టుబడులలో, అవి స్టాక్‌లైనా, డిబెంచర్‌లయినా లేదా డిపాజిట్‌లో అయినా కొంత రిస్కు ఉంటుంది. కంపెనీ యొక్క నిర్వహణపైన, పరిశ్రమ, కాపిటల్ మార్కెట్ మరియు ఆర్థిక వ్యవస్థ యొక్క స్తితి మీద ఆధారపడి స్టాక్‌ల విలువ పడిపోవచ్చు. సాధారణంగా కాలపరిమితి అధికంగా ఉంటే రిస్కు తక్కువగా ఉంటుంది.

రిస్కు పూర్తిగా తీసివేయలేక పోయినప్పటికి, నైపుణ్యంగా నిర్వహిస్తే రిస్కు తగ్గించవచ్చు. డైవరిఫికేషన్ మరియు వృత్తి నిపుణుల ద్వారా నిర్వహణ వలన మ్యూచవల్ ఫండ్‌లు రిస్కు తగ్గించటంలో సహాయపడుతాయి. మంచి సెక్యూరిటీలను ఎంచుకోవడానికి, వాటిని కొనడానికి మరియు అమ్మడానికి తగిన సమయంను గురించి అనుభవము మరియు నైపుణ్యము ఉన్న మ్యూచవల్ ఫండ్ మేనేజెర్‌లు మీకు సహాయ పడతారు. రిస్కు తగ్గించి రాబడులను పెంచడంలో సహాయ పడుతారు.

**మ్యూచ్‌వల్ ఫండ్‌లలో ఏ విధంగా పెట్టుబడి పెట్టాలి.**

మీ పెట్టుబడి అవసరాలను గుర్తించండి.

మీ వయస్సు, మీ జీవన సరళి, ఆర్థిక స్వాతంత్ర్యం , కుటుంబ నిబద్ధత, ఆదాయ స్థాయి మరియు ఖర్చుల ఆధారంగా, మీ ఆర్థిక లక్ష్యాలు మారుతాయి అందువలన మొదటగా మీ అవసరాలను అంచనా వేయండి.

**నాపెట్టుబడి లక్ష్యాలు మరియు అవసరాలేంటి ?**

నాకు నియమబద్ధ రాబడి అవసరం, ఇల్లు కొనాలి లేదా వివాహానికి ఆర్థిక సహాయం చేయాలి లేదా మా పిల్లలను చదివించాలి.

**నేను ఎంత రిస్కును ఎదుర్కొనడానికి తయారుగా ఉన్నాను ?**

నేను చాలా కొద్ది రిస్కు తీసుకోవడానికి మాత్రమే తయారుగా ఉన్నాను. నా పెట్టుబడి విలువ లో హెచ్చు తగ్గులు రావచ్చునని మరియు దీర్ఘకాలిక లాభాలు సాధించడాని కోసం స్వల్పకాలిక నష్టాలుంటాయనే వాస్తవాన్ని నేను ఒప్పుకుంటున్నాను.

**నా నగదు అవసరాలు ఏంటి ?**

నాకు క్రమం నగదు కావాలి లేదా కొంత సమయం తర్వాత ప్రత్యేక అవసరాలను తీర్చడానికి ఒకే పెద్ద మొత్తం కావాలి లేదా నాకు ప్రస్తుతం నగదు అక్కరలేదు కాని భవిష్యత్తు అవసరాల కోసం ఆస్తులను పెంచాలనుకుంటున్నాను.

ఈవిధమైన అధ్యయనం చేయడం వలన మీ పెట్టుబడి వలన మీకేమి కావాలో మీరు తెలుసుకోగలుగుతారు మరియు మంచి మ్యూచవల్ ఫండ్ పెట్టుబడి వ్యూహం కోసం పునాది వేయగలుగుతారు.

**సరైన మ్యూచవల్ ఫండ్‌ను ఎంచుకొండి?**

మీ మనస్సులో ఒక్కసారి స్పష్టమైన వ్యూహం  ఏర్పడిన తరువాత, మీరు ఇప్పుడు ఏ మ్యూచవల్ ఫండ్‌లో మరియు  ఏ పథకంలో పెట్టుబడి పెట్టాలో నిర్ణయ తీసుకోండి. పథకం యొక్క దరఖాస్తు, దాని లక్ష్యాలు తెలియజేస్తుంది మరియు అదే ఫండ్ మేనేజర్ ద్వారా నిర్వహించబడుతున్న ఇతర పథకాల గురించి వివరాలను తెలియ చేస్తుంది. గత కొన్ని సంవత్సరాల నిర్వహణ యొక్క ట్రాక్ రికార్డును పరిశీలించాలి. సమర్ధవంతమైన, సత్వర మరియు వ్యక్తిగత సేవలను అందించడానికి మ్యూచవల్ ఫండ్‌లు ఏవిధంగా సహాయ పడుతున్నాయో చూడాలి.

**సరైన పథకాలను ఎంచుకోండి**

కేవలం ఒక మ్యూచవల్ ఫండ్ లోనే పెట్టుబడి పెట్టడం వలన, మీ పెట్టుబడి అవసరాలన్నీ తీరక పోవచ్చు. మీ ప్రత్యేక లక్ష్యాలను సాధించడానికి, కొన్ని వివిధ రకాల పథకాలలో పెట్టుబడి పెట్టడానికి గల అవకాశాలను పరిశీలించాలి.

**త్వరగా మొదలుపెట్టండి.**

మీ సంపాదన మొదలైన తొలి నాటి నుండే త్వరగా పెట్టుబడి పెట్టడం అరంభించి, ఒక క్రమబద్ధ పెట్టుబడి ప్రణాళికతో ఉండటం మంచిది. మీరు ఇప్పుడు పెట్టుబడి ఆరంభిస్తే, కొంత కాలం తర్వాత, ప్రారంభించే పెట్టుబడి కంటే ఎక్కువ రాబడి పొందవచ్చు.

## 67. NAV (నెట్ అసెట్ వాల్యు)

ఇన్వెస్టర్ ల నుండి సమీకరించిన సొమ్ముతో మ్యూచవల్ ఫండ్ యాజమాన్యం షేర్ల కొనుగోలు చేస్తుంది. ప్రతి రోజు అయ్యా షేర్ల హెచ్చు తగ్గులను బట్టి మీరు కొన్ని ఫండ్ విలువ ఆధారపడి ఉంటుంది. మొత్తం ఫండ్ పెట్టుబడుల విలువలను యూనిట్ల సంఖ్యతో భాగించగా వచ్చిన దాన్ని నెట్ అసెట్ వాల్యూ NAV అంటారు NAVని బట్టి మీ ఫండ్ పెట్టుబడుల విలువను తెలుసుకోవచ్చు NAV అధికంగా ఉన్న ఫండ్ మంచిదని, తక్కువగా ఉన్నది నాసిరకం అని అనుకోకూడదు ఎందుకంటే ఫండ్ ఏ ధరకు షేర్లు కొన్నదన్న విషయం NAV ప్రతిఫలించదు.



"He had a million shares alright, but they were penny ones!"

# 68. టెక్నికల్ అనాలసిస్

ఏ స్టాక్‌ను ఎప్పుడు కొనాలి? ఎప్పుడు అమ్మాలి? ఎందుకు కొనాలి? మనం కొన్న స్టాక్‌ను ఎంత కాలం తరువాత అమ్మాలి? మొదలగు ప్రశ్నలకు సమాధానం తెలిపేది టెక్నికల్ అనాలసిస్. ఏ స్టాక్‌ను అనాలోచితంగా కొని, నష్టాల పాలు కాకుండా కాపాడే సాధనం టెక్నికల్ అనాలసిస్ అనిశ్చితమైన రహదారిలో మనం నిర్దిష్టమైన గమ్యానికి చేరడానికి కారులో ప్రయాణిస్తుంటే, కారుకి హెడ్‌లైట్స్ ఎంతో అవసరం. ఈ హెడ్ లైట్స్ లేకుంటే మన కారు దారి తప్పడం కాని, ఏదైనా వాహనాన్ని డీ కొనడం కాని జరుగుతుంది. అదే విధంగా టెక్నికల్ అనాలసిస్ కూడా మార్కెట్‌లో మనకు ఎంతో సహాయపడుతుంది. ఇంకా వివరంగా చెప్పాలి అంటే ఒక స్టాక్ యొక్క ప్రైస్ ఇప్పుడు ఏ విధంగా ఉంది. గతంలో ఏలా ఉంది, భవిష్యత్తులో ఎలా ఉండగల అవకాశం ఉన్నదో మొదలగు ప్రశ్నలకు సమాధానం చెప్పగలిగేదే టెక్నికల్ అనాలసిస్ ఈ టెక్నికల్ అనాలసిస్ అనేది చాలా విస్తృతమైన సబ్జెక్ట్. టెక్నికల్ అనాలసిస్‌లో ముఖ్యమైనవి ట్రెండ్ లైన్స్, సపోర్ట్ మరియు రెసిస్టెన్స్, ఛార్ట్ పాటర్న్, క్యాండిల్ స్టిక్ ఛార్ట్ పాటర్న్, మూవింగ్ అవరేజస్, ఫిబోనస్సి రేషియో మరియు టెక్నికల్ ఇండికేటర్స్, వీటిలో ఒక్కొక్కరు ఒక విధమైన పద్దతిని ఎన్నుకొని దాని ద్వారా మార్కెట్‌లో మంచి లాభాలు పొందుతుంటారు. మీరు ఏ పద్దతిని ఎన్నుకున్నా దానిలో నిష్ణాతులు ఐనచో మంచి లాభాలు పొందదానికి వీలు ఉంటుంది. ఈ టెక్నికల్ అనాలసిస్ గురించి మీరు మరింత వివరంగా తెలుసుకోవాలి. అంటే నేను వ్రాసిన, టెక్నికల్ అనాలసిస్ ఛార్ట్ పాటర్న్, టెక్నికల్ అనాలసిస్ క్యాండిల్ స్టిక్ ఛార్ట్ పాటర్న్ 1, 2 పుస్తకాలను చదవండి.

# 69. ట్రైలింగ్ స్టాప్‌లాస్ ఏ విధంగా ఉపయోగించాలి?

ట్రైలింగ్ స్టాప్ లాస్ అనేది మనం తీసుకున్న స్టాక్ ప్రైస్ పెరుగుతూ లాభం పొందుతున్నప్పుడు మనకు వచ్చిన లాభాన్ని నిలుపుకుంటూ, మరికొంత లాభం స్టాక్ ప్రైస్ పెరుగుదల వల్ల పొందడానికి ఉపయోగపడేది. మనం ఈ ట్రైలింగ్ స్టాప్ లాస్ ఉపయోగించనిచో కొన్ని సార్లు మనకు వచ్చిన లాభం మొత్తం పోయి నష్టం కూడా వచ్చే అవకాశం కలదు. కావున లాభం వస్తునప్పుడు అతి తక్కువ లాభాలతో మనం బయటపడకుండా ఇంకా లాభం పొందడానికి అవకాశం ఉన్నప్పుడు తప్పనిసరిగా ఉపయోగించాలి. మార్కెట్ లో చాలామంది అతి తక్కువ లాభాలతో బయటపడుతూ, నష్టం వస్తే మాత్రం ఎంత కాలమైన ఆ స్టాక్‌లను అలాగే అట్టిపెట్టుకొని ఎదురుచూస్తుంటారు. కాని, మీరు ఎప్పుడు కూడా నష్టం వస్తున్న స్టాక్‌ను త్వరగా వదిలించకొని, లాభం వస్తున్న స్టాక్ ను ట్రైలింగ్ స్టాప్ లాస్ ఉపయోగించి మీ వద్దనే ఉంచుకోవాలి. ఇక్కడ మీకు ట్రైలింగ్ స్టాప్ లాస్‌ను ఏవిధంగా ఉపయోగించుకోవాలో వివరంగా తెలుపుతాను. ఈ పద్ధతిలో మీరు స్టాక్ కొన్న తరువాత మీ స్టాప్ లాస్ ప్రైస్ ను సాధారణంగా “ఆ రోజు స్టాక్ యొక్క లో ప్రైస్ లేదా అంతకు ముందు రోజు లో ప్రైస్ (Previous days low) లలో రెండింటిలో ఏది తక్కువ ఐతే దానిని వాడవలెను” దీనిని మీరు ప్రతి రోజు మార్కెట్ ముగింపు తర్వాత గమనించవచ్చు.

**Trailing Stop Loss Order: Day one :**



ఇమేజ్‌లో మార్క్ చేసిన Day1లో మీరు స్టాక్ కొన్న రోజు అనగా ప్రస్తుత రోజు అనుకోండి.

## Trailing Stop Loss Order: Day 2



ఇమేజ్‌లో మార్క్ చేసిన Day 2 . ఈ రోజు మీ స్టాప్ లాస్ ఒక్కసారి గుర్తు చేసుకోండి. ఆ రోజు స్టాక్ యొక్క లో ప్రైస్ లేదా ముందు రోజు లో ప్రైస్ లలో ఏది తక్కువ ఐతే అది మన స్టాప్ లాస్, ఇమేజ్ లో స్టాప్ లాస్ ను మార్క్ చేయడం గమనించండి.

## Trailing Stop Loss Order: Day Three



ఇమేజ్ లోమార్క్ చేసిన Day 3. ఈ రోజు మీ స్టాప్ లాస్ ను ఒక్కసారి గుర్తుచేసుకోండి. మీ స్టాప్ లాస్‌ను ఇమేజ్ లో మార్క్ చేయడం జరిగినది. ఒక్క విషయం గుర్తుంచుకోండి మీ స్టాప్ లాస్ ఆర్డర్ లాంగ్ పొజిషన్స్‌కి ఎప్పుడు పైకి పెరుగుతుండాలి.

Trailing Stop Loss Order: Day Four



నాలుగవ రోజు వరకు మీరు మంచి లాభాలలో ఉన్నారు. ఇప్పటికి కూడా మీ స్టాప్ లాస్ బాగా పనిచేస్తుంది.

## Trailing Stop Loss Order: Day Five



ఐదవ రోజు కల్లా మీరు మంచి లాభాలలో ఉన్నారు. కాని స్టాక్ ప్రైస్ ఇంతకు ముందు గల హైప్రైస్ వద్దకు చేరుకుంటుంది. ఇప్పుడు మీకు అప్పుడు మీ స్టాక్ ప్రైస్ కు రెసిస్టెన్స్ రాగలదు. అక్కడి నుండి ప్రైస్ క్రిందికి పడిపోగలదు. అని అనుకుంటున్నారు కాని ఆ విషయం నిర్ధారణ కాలేదు కావున, మీ ట్రైలింగ్ స్టాప్ లాస్‌ను పాటించండి.

Trailing Stop Loss Order: Day Six



ఈ రోజు కూడా మీ ట్రైలింగ్ స్టాప్ లాస్ బాగా పనిచేసినది.

## Trailing Stop Loss Order : Days Seven



ఈ రోజు మన ట్రైలింగ్ లాస్ పద్ధతి ప్రకారం స్టాప్ లాస్ హిట్ కావడం జరిగినది. ఒక్కసారి ఇమేజ్‌ను చూడండి. ఈ స్టాక్ లో మీరు మంచి లాభాన్ని అందుకోవడం జరిగినది. ఒక్కసారి మన ట్రైలింగ్ స్టాప్ లాస్ నియమం గుర్తుతెచ్చుకోండి. “ఆ రోజు స్టాక్ యొక్క లోప్రైస్ లేదా అంతకు ముందు రోజు లోప్రైస్


**(Previous days low)** లలో రెండింటిలో ఏది తక్కువ ఐతే దానిని ట్రైలింగ్ స్టాప్ లాస్”గా వాడవలెను. ఈ నియమం ప్రకారం మన స్టాప్ లాస్ హిట్ కావడం జరిగినది.

మీరు ట్రైలింగ్ స్టాప్ లాస్ పద్ధతి ఉపయోగిస్తున్నప్పుడు రెసిస్టెన్స్ వద్దకు ప్రైస్ వచ్చినప్పుడు మీ వద్ద గల స్టాక్స్ లను మొత్తం అమ్మకుండా సగం మాత్రమే అమ్మి మిగిలిన సగానికి ట్రైలింగ్ స్టాప్ లాస్ వాడవలెను.

ఒక వేళ మీరు కొన్న స్టాక్ అండ్ ట్రెండ్ ప్రారంభ దశలో ఉన్నట్టు ఐతే కొంత దూరం లో స్టాప్ లాస్ పోగొట్టుకోవడం వల్ల మీరు ట్రెండ్ ను మిస్ కాకుండా ఉంటారు. మీరు ట్రెండు ను గుర్తించగలిగే నేర్పు రావాలి. అంటే టెక్నికల్ నేర్చుకొండి.

## 70. స్టాక్ మార్కెట్ స్టేజెస్

సాధారణంగా స్టాక్ మార్కెట్ లేదా ఏదేని స్టాక్ కాని నాలుగు స్టేజెస్ లలో కదలిక జరుపుతుంది. ముందుగా మీరు మార్కెట్‌ను లేదా స్టాక్ ను ఏ స్టేజ్‌లో ఉంది అనేది కాని గుర్తుపట్టగలిగితే మీరు లాంగ్ పొజిషన్ తీసుకోవాలా. షార్ట్ పొజిషన్ తీసుకోవాలా లేదా చేతిలో క్యాష్ పెట్టుకొని అవకాశం కోసం వేచి ఉండాలో నిర్ణయించుకోవచ్చు.



## Stage One

స్టేజ్ వన్ డౌన్ ట్రెండ్ ముగింపు సమయంలో ఏర్పాటు కావడం జరుగుతుంది. డౌన్ ట్రెండ్ చివరలో మార్కెట్ పతనం తగ్గిపోవడంతో, సెల్లర్స్ కూడా తగ్గిపోయి మెల్లగా బయ్యర్స్ ప్రవేశించడంతో మార్కెట్ సైడ్ వేస్‌లో కదలడం జరుగుతుంది. అనగా ఈ సమయంలో మార్కెట్ ఏవిధమైన ట్రెండ్ లేకుండా ఉంటుంది. అనగా ఈ సమయంలో కొత్త ట్రెండ్‌కు పునాది ఏర్పాటు జరుగుతుంది.

## Stage two

స్టేజ్ వన్‌లో సైడ్ వేస్‌లో కదలాడిన మార్కెట్ చివరకు స్టేజ్ టూలో అప్ ట్రెండ్ లో ప్రవేశిస్తుంది. కాని, మార్కెట్ అప్ ట్రెండ్‌లోకి ప్రవేశించడాన్ని అందరూ సందేహపడుతుంటారు. ఎందుకంటే ఇంతవరకు మార్కెట్ డౌన్‌ట్రెండ్‌లో కొనసాగడం తో మార్కెట్ లోకి ప్రవేశించడానికి భయపడుతుంటారు. కాని మార్కెట్‌ను అంచనా వేయగలిగిన ప్రొఫెషనల్స్ అప్పటికే మార్కెట్ లోకి ప్రవేశించి స్టేజ్ త్రీలో వారి వద్ద గల స్టాక్స్ అమ్ముకోవడం కొరకు స్టేజ్ త్రీ గురించి ఎదురుచూస్తుంటారు.

## Stage three

స్టేజ్ టూలో మార్కెట్ మంచి అప్ ట్రెండ్‌లో కొనసాగడం తో ఇక సాధారణ ఇన్వెస్టర్స్ అందరూ కూడా మార్కెట్‌లోకి ప్రవేశిస్తుంటారు. ఈ సమయంలో మార్కెట్ మరల సైడ్ వేస్ లో కదలడం జరుగుతుంది. ప్రొఫెషనల్స్ మెల్లగా వారి లాంగ్ పొజిషన్స్ నుండి బయటకు వచ్చి షార్ట్ పొజిషన్స్ తీసుకోవడం మొదలుపెడతారు.


## Stage four

స్టేజ్ ఫోర్‌లో మరల డౌన్ ట్రెండ్ ప్రారంభం అవుతుంది. మార్కెట్ పతనం కావడం ప్రారంభించబడంతో సాధారణ ఇన్వెస్టర్ మార్కెట్‌లో కి ఎంటర్ కావడానికి దొరికిన అవకాశంగా భావిస్తాడే తప్ప డౌన్ ట్రెండ్ ప్రారంభం కాబడినది అని మాత్రం నమ్మడు. అంతే కాకుండా స్టేజ్ టూ. స్టేజ్ త్రీ లో కొన్న స్టాక్స్

కూడా మార్కెట్ ఎంత క్రిందికి దిగజారుతున్న అలాగే అట్టిపెంట్టుకోవడంతో చివరకు నష్టాలపాలు అవుతాడు.




పైన ఇవ్వబడిన చార్ట్‌లో ఒక్కసారి మీరు స్టేజ్‌లను గమనించవచ్చు. కావున మీరు మార్కెట్ లేదా స్టాక్స్ యొక్క స్టేజ్‌లను గుర్తుపట్టడం నేర్చుకోవడానికి ముందుగా టెక్నికల్ అనాలసిస్ నేర్చుకోవడం ప్రారంభించబడి.



# 71. ముఖ్యమైన వెబ్ సైట్లు

www.nsdl.co.in
www.cdslindia.com
www.valuenotes.com
http://www.sebi.gov.in
www.moneycontrol.com
http://www.bseindia.com
http://www.nseindia.com
http://www.capitalmarket.com
http://www.business-standad.com
http://economicties.indiatimes.com




# SWATHI BOOK HOUSE

Rahiman Street, Arundalpet, Vijayawada -2